ఆంధ్రజ్యోతి

ANDHRAJYOTHY



విజయనగరం

16

శనివారం 6 జనవరి 2018

శుక్రవారం గరిష్ఠ ఉష్ణోగ్రత 29.0 । కనిష్ఠం 16.0



ప్రతిజ్ఞ చేయిస్తున్న ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు

ఉత్సాహం... దిశా నిర్దేశం



ప్రసంగిస్తున్న సీఎం చంద్రబాబు

- నీతి నిజాయితీ గల జిల్లా విజయనగరం
- జిల్లా అభివృద్ధికి కట్టుబడి ఉంటానని హామీ
- బొబ్బిలి జన్మభూమి సభలో సీఎం చంద్రబాబు ఏకధాటి ప్రసంగం

విద్యలనగరంపై మమకారం...మాటల్లో సంక్షేమం... అడుగడుగనా ఉత్సాహం... జనంలో చైతన్యం పెంచే ప్రయత్నం... అధికారులకు కర్తవ్య బోధ చేసే మంత్రం... ఇదీ బొబ్బిలి జన్మభూమి సభలో శుక్రవారం సీఎం చంద్రబాబు నాయుడి ప్రసంగం.

(విజయనగరం-ఆంధ్రజ్యోతి)

ప్రజలను ఉత్సాహపరుస్తూ.. మరో వైపు దిశానిర్దేశం చేస్తూ చంద్రబాబు స్ఫూర్తిదాయక ప్రసంగం చేశారు. బొబ్బిలి రాజా కళాశాల మైదానంలో శుక్రవారం నిర్వహించిన జన్మభూమి-మాఊరు కార్యక్రమంలో సీఎం పాల్గొన్నారు. నీతికి నిజాయితీకి మారుపేరైన జిల్లాను అన్ని రంగాల్లో అభివృద్ధి పరుస్తానని హామీ ఇచ్చారు. జన్మభూమి-మాఊరు కార్యక్రమంలో శుక్రవారం విద్యకు ప్రాధాన్యం ఇవ్వడంతో విద్య ఆవశ్యకతను ప్రజలకు సీఎం

- మిగతా 14లో



బుక్‌లెట్ చూపుతున్న సాధికార మిత్ర



సభకు హాజరైన ప్రజలు

రేపు ఆంధ్రజ్యోతి - ఏబీఎన్
ముత్యాల ముగ్గుల పోటీలు



ముగ్గుల పోటీలకు సంబంధించిన బ్యానర్

- వేదికలు : విజయనగరం, పార్వతీపురం



విజయనగరం టౌన్, జనవరి 5 : విజయనగరానికి పండగ శోభ వచ్చేసింది. ఎప్పటిలాగే సంక్రాంతి సందర్భంగా ఆంధ్రజ్యోతి ఏబీఎన్ ఆధ్వర్యంలో (టేస్ట్ పార్టనర్ గోల్డ్ డ్రాప్, ఫ్యాషన్ పార్టనర్ డిగ్‌సెల్, హెల్త్ పార్టనర్ అమృతబిందు సహకారంతో) ముత్యాల ముగ్గుల పోటీలు ఈనెల 7న ఆదివారం ఉదయం 10గంటల నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు నిర్వహించనున్నారు. విజయనగరంలో రింగురోడ్డు పరిధిలోని మున్సిపల్ ఎడ్యుకేషనల్ సొసైటీ స్థలం, పార్వతీపురంలో ప్రభుత్వ జూనియర్ కళాశాల క్రీడా ప్రాంగణంలో ఈ పోటీలు జరగనున్నాయి. ప్రతి కేంద్రంలో మొదటి బహుమతి రూ.5వేలు, రెండో బహుమతి రూ.3వేలు, మూడో బహుమతి రూ.2వేలు అందజేయనున్నారు. అలాగే జిల్లాల వారీగా ప్రథమ స్థానంలో నిలిచిన వారిని రాష్ట్ర స్థాయిలో - మిగతా 14లో

7లో

నర్సింగ్ కళాశాల ఏర్పాటయ్యేనా..?



విపత్తుల్లో కీలక పాత్ర

2లో

- రక్షణలో సాంకేతిక శిక్షణ
- మరింత పరిజ్ఞానాన్ని పెంపొందించుకుంటున్న అగ్నిమాపక సిబ్బంది

సంక్షిప్తం..



విద్యా ప్రగతికి సీఎం పెద్దపీట

» మంత్రి గంటా శ్రీనివాసరావు

బొబ్బిలి, జనవరి 5: ఇల్లలి చదువు ఇంటికి వెలుగు అన్న సత్యాన్ని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు బలంగా నమ్ముతున్నారని, అందుకు విద్యా రంగానికి పెద్దపీట వేస్తున్నారని రాష్ట్ర మానవ వనరుల శాఖ మంత్రి గంటా శ్రీనివాసరావు పేర్కొన్నారు. బొబ్బిలిలో శుక్రవారం జరిగిన ఐదో విడత జన్మభూమి కార్యక్రమానికి హాజరైన ఆయన సమావేశాన్ని ఉద్దేశించి ప్రసంగించారు. రాష్ట్రాన్ని నాలెడ్జ్ హబ్‌గా తీర్చిదిద్దేందుకు ముఖ్యమంత్రి కృషి చేస్తున్నారని తెలిపారు. గతంలో ఎన్నడూ లేని విధంగా ప్రభుత్వ పాఠశాల అభివృద్ధికి కోట్లది రూపాయల నిధులు విడుదల చేయడం శుభ పరిణామని చెప్పారు. ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు నాణ్యమైన విద్యనందించేందుకు వీలుగా ఉపాధ్యాయ పోస్టులను విద్యార్థులు ఉపాధ్యాయ నిష్పత్తి ప్రకారం భర్తీ చేస్తున్నామన్నారు. ఇందులో భాగంగా 30 వేల ఉపాధ్యాయ పోస్టులకు రంగం సిద్ధం చేశామని తెలిపారు. ఏదైన ఒక కొత్త విషయం బయటపడితే దానిని నేర్చుకునేందుకు అనుభవమున్న ముఖ్యమంత్రి నేర్చుకునేందుకు ప్రయత్నిస్తారన్నారు. అలాంటిది రాష్ట్రంలో విద్యార్థులు కూడా కొత్త పద్ధతులు నేర్చుకుని ముఖ్యమంత్రిని రోల్ మోడల్‌గా తీసుకోవాలని కోరారు.



జిల్లా అభివృద్ధికి ప్రాధాన్యం

» మంత్రి సుజయకృష్ణ రంగారావు

బొబ్బిలి, జనవరి 5: దేశంలో వెనుకబడిన జిల్లాల్లో అత్యంత వెనుకబడిన జిల్లాగా గుర్తించిన విజయనగరం జిల్లా అభివృద్ధికి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ప్రాధాన్యం ఇస్తున్నారని రాష్ట్ర గనుల శాఖ మంత్రి సుజయ కృష్ణరంగారావు పేర్కొన్నారు. బొబ్బిలిలో జరిగిన జన్మభూమి కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. జిల్లాలో వివిధ విద్యాసంస్థల ఏర్పాటుకు ముఖ్యమంత్రి కృషి చేస్తున్నారన్నారు. ఇందులో భాగంగా వెటర్నరీ కళాశాల, గిరిజన విశ్వవిద్యాలయం ఏర్పాటు, భోగాపురం వద్ద అంతర్జాతీయ విమానాశ్రయ నిర్మాణానికి ఆయన ప్రాధాన్యం ఇస్తున్నారని తెలిపారు. బొబ్బిలి ప్రాంతంలో ఉన్న ఎత్తైన ప్రాంతాలకు వెంగళరాయసాగర్ ద్వారా నీరు అందించేందుకు అదనపు ఆయకట్టుకు నిధులు మంజూరు చేయాలని ఈ సందర్భంగా మంత్రి సీఎంను కోరారు. అందుకు మండలంలోని రాముడువలస వద్ద తెర్లాం మండలం లోచర్ల వద్ద ఎత్తిపోతల పథకాలను మంజూరు చేయాలని విన్నవించారు. బొబ్బిలి పట్టణానికి కలుపుతూ చుట్టూ ఉన్న 32 కిలోమీటర్ల పరిధి మేర ఉన్న తొమ్మిది రోడ్లకు రూ. 10.75 కోట్లు మంజూరు చేయాలని కోరారు. జలసిరి ద్వారా రూ.25 వేలు విద్యుత్ కనెక్షన్లు అందజేయాలని కోరడంతో వెనువెంటనే ముఖ్యమంత్రి వాటిని మంజూరు చేస్తున్నట్లు ప్రకటించారు.



అగ్నిమాపక శకటం

విపత్తుల్లో.. కీలక పాత్ర..

» రక్షణలో సాంకేతిక శిక్షణ
» మరింత పరిజ్ఞానాన్ని పెంపొందించుకుంటున్న అగ్నిమాపక సిబ్బంది
» జిల్లా వ్యాప్తంగా 11 ఫైర్ ఇంజన్లు, రెండు బుల్లెట్లు, రెండు జీప్లు

ఎటువంటి విపత్కర పరిస్థితులు ఎదురైనా.. ఎంతో సాహసోపేతంగా వారు చూపే తెగువ ప్రశంసనీయం. తమను తాము రక్షించుకుంటూ ఇతరుల ఆస్తులు, ప్రాణాలను కాపాడటంలో వారు చూపే ధైర్య సాహసాలు అభినందనీయం. విధి నిర్వహణలో అగ్నిమాపక సిబ్బంది అందిపుచ్చుకుంటున్న అధునాతన సంకేతిక పరిజ్ఞానం ఎటువంటిదో తెలుసుకుందాం..

(విజయనగరం క్రైం)

జిల్లాలో పది అగ్నిమాపక కేంద్రాలు ఉన్నాయి. వీటిలో పది మంది స్టేషన్ ఫైర్ ఆఫీసర్లు, 21 మంది లీడింగ్ ఫైర్‌మెన్లు, 27 మంది డ్రైవర్/ఆపరేటర్లు, 57 మంది ఫైర్‌మెన్లు ఉన్నారు. హోంగార్డులు 26 మంది విధులు నిర్వర్తిస్తున్నారు. ఇక జిల్లా కేంద్రంలో రెండు ఫైరింజన్లు ఉండగా, జిల్లా వ్యాప్తంగా 11 పెద్ద ఫైరింజన్లు ఉన్నాయి. ప్రమాదం జరిగిన ప్రాంతం చిన్న చిన్న కూడళ్లతో ఉంటే అక్కడికి వెళ్లేందుకు చిన్న జీప్‌ని కూడా



మిస్ట్ జీప్

వినియోగిస్తున్నారు. ఇవి జిల్లాలో రెండు ఉన్నాయి. ఒకటి విజయనగరం డివిజన్‌లో ఉండగా, మరోకటి పార్వతీపురం డివిజన్‌లో ఉంచారు. ఇక అదే ప్రాంతంలో మంటలను అదుపు లోకి తీసుకువచ్చేందుకు ప్రత్యేక బుల్లెట్‌లను కూడా అందు బాటులో ఉంచారు. ఇవి ఇటీవలే విజయనగరం కార్యాలయానికి వచ్చాయి. తుపాను, వరదలు తదితర సమయంలో జలాశ యాల్లో చిక్కుకున్న వారిని సంరక్షించేందుకు వీలుగా నాలుగు రిస్క్‌బోట్లు ఉన్నాయి. వీటిని విజయనగరం, చీపురుపల్లి, ఎస్.కోట, పార్వతీపురం తదితర ప్రాంతాల్లో ఉంచారు. వీటిపై అధునాతన సాంకేతిక పరిజ్ఞానంతో కూడిన శిక్షణను అంది స్తున్నారు. ఎస్.కోట రోడ్డులో ఉన్న తాటిపూడి రిజర్వాయర్‌లో సిబ్బందికి శిక్షణ ఇచ్చారు. కృష్ణానదిలో బోటు బోల్తా పడి ఎక్కువ మంది మృతి చెందిన నేపథ్యంలో ఇటువంటి బోట్లు అందుబాటులో ఉంచేందుకు ఆయా ప్రాంతాల్లో అగ్నిమాపక సిబ్బందికి దీనికి సంబంధించిన శిక్షణ ఇస్తున్నారు. గతంలో తాటిపూడి



తాటిపూడి రిజర్వాయర్‌లో శిక్షణ పొందుతున్న సిబ్బంది

రిజర్వాయర్ గేటుకి మరమ్మతు జరిగిన సమయంలో తాటిపూడి నీటి ప్రవాహం ఒక్కసారిగా పెరిగింది. ఆ ప్రవాహంలో కొట్టుకు పోతున్న వ్యక్తిని కాపాడే సందర్భంలో అగ్నిమాపక ఉద్యోగి కూడా కొట్టుకుపోయాడు. ఈ సంఘటన ఇంకా తమ కళ్ల ముందు కదలాడుతోందని అగ్నిమాపక సిబ్బంది చెప్పారు. గత కొద్దిరోజులుగా తాటిపూడి రిజర్వాయర్ లో అగ్నిమాపక సిబ్బంది శిక్షణ పొందుతున్నారు. ఎటువంటి విపత్కర పరిస్థితి ఎదురైనా ఎదుర్కొనేందుకు వీలుగా ప్రభుత్వం ఈ శిక్షణ కార్యక్రమం చేపడుతోందని అగ్నిమాపక శాఖాధి కారులు చెబుతున్నారు..

అధునాతన పద్ధతుల్లో శిక్షణ..




రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు జిల్లాలోని అగ్నిమాపక సిబ్బందికి శిక్షణ ఇస్తున్నాం. వీరు ఎటువంటి విపత్కర పరిస్థితులనైనా ఎదుర్కొనేలా సిద్ధం చేస్తున్నాం. పరిశ్రమలు, సినిమా థియేటర్లు, విద్యా సంస్థలు, ఆసుపత్రులు ఇలా అన్నింటిపై సిబ్బంది తనిఖీలు నిర్వహిస్తున్నారు. అలాగే అగ్ని ప్రమాదాలు జరగ కుండా చేపట్టాల్సిన చర్యలపై అవగాహన కల్పిస్తున్నాం. ఎటువంటి విపత్కర పరిస్థితి ఎదురైనా అగ్ని మాపక సిబ్బంది అప్రమత్తంగా ఉండేలా చర్యలు చేపడుతున్నాం.

సి.మాధవనాయుడు
జిల్లా ఇన్‌చార్జి అగ్నిమాపక శాఖాధికారి

అగ్నిమాపక సిబ్బంది విస్తృత తనిఖీలు

అగ్నిమాపక సిబ్బంది జిల్లాలోని వివిధ పరిశ్రమలు, ఆసుపత్రులకు వెళ్లి ఆకస్మిక తనిఖీలు నిర్వహిస్తున్నారు. అలాగే ప్రమాదాలు జరగకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలపై పరిశ్రమలు, ఆసుపత్రుల నిర్వాహకులకు శిక్షణ ఇస్తున్నారు. ఈ క్రమంలో అధునాతన సాంకేతిక పరిజ్ఞానం, వివిధ పద్ధతులను కూడా సిబ్బంది వివరిస్తున్నారు.



ముఖ సౌందర్యానికి టమాటా ట్రిక్స్

(గరుగుబిల్లి)

చర్మ సౌందర్యానికి వినియోగించే పదార్థాల్లో టమాటా ఒకటి. దీనివల్ల అనేక ప్రయోజనాలున్నాయి. వీటన్నింటి కంటే ముఖ్యమైన విషయం టమాటా చర్మానికి పైపూతగా వాడటం వల్ల మంచి ఛాయనిస్తుంది. చర్మానికి ఇది బ్లీచింగ్ ఏజెంట్‌లా పని చేస్తుంది. నల్ల మచ్చలను పోగొట్టడంలో ముఖ్యపాత్ర పోషిస్తుంది. అలాగే మంచి పోషకాలతో కూడిన అత్యద్భుతమైన సౌందర్య పోషణ పదార్థం ఇందులో ఉంది. నుదుటి మీద ముడతలు, కంటి కింద నల్లదనాన్ని పోగొడుతుంది. రంగు మారిన చర్మానికి మంచి ఛాయనిస్తుంది. అందుకు టమాటాను పలు రకాలుగా ఉపయోగించవచ్చు. టమాటా ఫేషియల్స్‌తో ముఖ్యానికి వర్చస్సును, మేనుకు మెరుపును తీసుకురావచ్చు. ఈ ఫేషియల్స్ తయారీ ఇలా..

● టమాటా + పెరుగు

ఒక టీ స్పూన్ టమాటా గుజ్జు, ఒక టేబుల్ స్పూన్ తాజా పెరుగు తీసుకోవాలి. ఈ రెండింటిని బాగా కలిపి చర్మానికి పూతలా వేసి పది నిమిషాల తర్వాత నీటిలో శుభ్రంగా కడిగేయాలి. వారంలో రెండు, మూడు సార్లు ఇలా చేస్తే చర్మానికి ఛాయ వస్తుంది.

● టమాటా + ఓట్‌మీల్

బాగా పండిన టమాటాను ముక్కలుగా చేసి వాటిని గుజ్జులా చేయాలి. ఇందులో రెండు టీ స్పూన్లు ఓట్‌మీల్ వేసి కలపాలి. దీనిని ముఖానికి పట్టించి పది నిమిషాలు తర్వాత గోరు వెచ్చని నీటితో కడిగేయాలి. ఇలా వారానికి రెండు సార్లు ఈ చిట్కా పాటిస్తే ఊహించని ఫలితాలు సొంతమవుతాయి.

● టమాటా + బంగాళ దుంప

ఒక టేబుల్ స్పూన్ టమాటా గుజ్జులో అర టీస్పూన్ బంగాళా దుంప రసం కలపాలి. దీనిని చర్మానికి రాసి మసాజ్ చేయాలి. పావుగంట తర్వాత చల్లని నీటిలో కడగాలి. వారానికి ఒకసారైనా ఇలా చేస్తే ఫలితం కనిపిస్తుంది.

● టమాటా + గుడ్డు

రెండు టేబుల్ స్పూన్ల టమాటా గుజ్జు, ఒక కోడి గుడ్డు తీసుకోవాలి. గుడ్డులో తెల్ల సొనను వేరు చేసి దీనిని టమాటా గుజ్జులో కలిపి ముఖానికి మాస్క్‌గా వేసుకోవాలి. 20 నిమిషాలపాటు ఆరనిచ్చి, గోరు వెచ్చని నీటిలో శుభ్రంగా కడగాలి. ఇలా చేస్తే ముఖ వర్చస్సు పెరుగుతుంది.

● టమాటా + యాపిల్ సిడర్ వెనిగర్

రెండు టీ స్పూన్లు టమాటా గుజ్జు, నాలుగు చుక్కల యాపిల్ సిడర్ వెనిగర్, చిటికెడు పసుపు వేసి కలిపి ముఖానికి, మిగిలిన చర్మానికి పట్టించాలి. ఐదు లేదా పది నిమిషాల తర్వాత శుభ్రంగా కడిగేయాలి. నెలలో ఒకసారైనా ఈ పూత వేస్తే పిగ్మెంటేషన్ సమస్య తొలగిపోతుంది.



సంక్షిప్తం

రోడ్డు ప్రమాదంలో వృద్ధుడి మృతి



మృతి చెందిన సుబ్బారావు

భోగాపురం జనవరి 5: స్థానిక ఎస్‌బీఐ కూడలి జాతీయ రహదారిపై గురువారం రాత్రి గుర్తు తెలియని వాహనం ఢీకొని సంకటాల సుబ్బారావు (70) అక్కడక్కడే మృతి చెందాడు. స్థానిక పోలీసులు అందించిన వివరాలివి... సుబ్బారావు సమీపహోటల్‌లో పనిచేస్తున్నాడు. రాత్రి సమయంలో రహదారి దాటుతండగా వాహనం ఢీ కొనడంతో అక్కడక్కడే మృతి చెందాడు. హెచ్‌సీ గోవిందరావు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

కీచక పర్వం

ఓ కీచకుడు బరితెగించాడు. మూగ యువతిపై మద్యం మత్తులో అత్యాచారయత్నానికి ఒడిగట్టాడు. అడ్డుకున్న తండ్రిపై కత్తితో దాడి చేసి గాయపరిచాడు. ప్రస్తుతం ఆయన తీవ్ర గాయాలతో చావుబతుకుల మధ్య చికిత్సపొందుతున్నాడు. ఈఘోరం బొండపల్లి మండలం గొట్లాంలో చోటుచేసుకుంది.

- మూగ యువతిపై యువకుడు అత్యాచారయత్నం
- అడ్డుకున్న తండ్రిపై కత్తితో దాడి
- తీవ్ర గాయాలతో చికిత్స

బొండపల్లి:జనవరి 5: మండలంలోని గొట్లాంలో మూగ యువతిపై యువకుడు అత్యాచార యత్నం చేసి సంఘటన చోటుచేసుకుంది. స్థానిక పోలీసులు అందించిన వివరాలివి.. గొట్లాం ఎస్సీ కాలనీలో గురువారం రాత్రి మూగ యువతి (20) పూరి పాకలో నిద్రిస్తుండగా అదే కాలనీకి చెందిన కొలుసు పైడిరాజు మద్యం మత్తులో లోనికి చొరబడ్డాడు. యువతితోపాటు నిద్రిస్తున్న యువతి తండ్రి అప్రమత్తమై తీవ్రంగా మందలించారు. దీంతో వెనుదిరిగిన పైడిరాజు తిరిగి తన తమ్ముడు రామును వెంటబెట్టుకుని కత్తితో వచ్చి సుమారు రాత్రి 11.30 గంటల సమయంలో యువతిపై మళ్లీ అత్యాచారాయత్నానికి ప్రయత్నించాడు. అయితే నిద్ర నుంచి మేల్కొన్న యువతి తండ్రి ఇద్దరి అన్నాదమ్ములను అడ్డుకున్నాడు. ఈ సమయంలో ఘర్షణ చోటు చేసుకుంది. అప్పటికే తన వెంట తీసుకువచ్చిన కత్తితో పైడిరాజు యువతి తండ్రిపై విచక్షణ రహితంగా దాడి చేశాడు. బాధితుడు కేకలు వేయడంతో అన్నదమ్ములిద్దరూ అక్కడినుంచి పరారయ్యారు. తీవ్ర గాయాలైన బాధితుడైన యువతి తండ్రిని 108 లో కుటుంబసభ్యులు చికిత్స నిమిత్తం విజయనగరం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ఫిర్యాదు మేరకు స్థానిక ఎస్‌ఐ ఎస్ సుదర్శన్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

టిప్పర్ ఢీకొని ఇద్దరికి గాయాలు

రామభద్రపురం, జనవరి 5: మండల కేంద్రంలో నూతనంగా నిర్మిస్తున్న టీబీఆర్ సినిమాహాల్ ఎదుట జాతీయ రహదారిపై శుక్రవారం జరిగిన రోడ్డు ప్రమాదంలో ఇద్దరికి గాయాలయ్యాయి. విజయనగరం మండలం కొండకరకాంనకు చెందిన పెంకి దాసుకుమార్, కృపారావు బొబ్బిలి బైక్‌పై వస్తుండగా సినిమాహాల్ నుంచి వేగంగా బయటకు వస్తున్న టిప్పర్ వీరిని ఢీకొంది. దీంతో దాసుకుమార్‌కు కాలు విరిగింది.కృపారావుకు గాయా లయ్యాయి. పోలీసులు ఈ ఇద్దరినీ 108లో బాడంగి సీహెచ్‌సీకి తరలించారు. కేసు దర్యాప్తుచేస్తున్నట్లు స్థానిక పోలీస్‌స్టేషన్ హెచ్‌సీ శ్రీనివాస్ తెలిపారు.

నిరసనలతో దద్దరిల్లిన 'జన్మభూమి'

- కొవ్వాడలో టీడీపీ, వైసీపీ వర్గాల మధ్య తోపులాట
- అర్ధాంతరంగా ముగిసిన సభ ● వేపాడ మండలంలో నిరసనలు



కొవ్వాడలో ఇరువర్గాల మధ్య తోపులాట, అడ్డుకుంటున్న పోలీసులు, బందోబస్తు మధ్య అధికారులు నిర్వహిస్తున్న జన్మభూమి సభ

కొవ్వాడ అగ్రహారం (పూసపాటిరేగ) జనవరి 5: మండలంలోని కొవ్వాడలో శుక్రవారం నిర్వహించిన జన్మభూమి కార్యక్రమం రసాభాసగా మారింది. తొలుత గ్రామానికి చెందిన వైసీపీ నేత కొత్తకోట రఘు స్థానిక వీ ఆర్వోలంచాలు తీసుకుంటున్నారని, ఆయన పై విచారణ చేపట్టి చర్యలు తీసుకోవాలని డి మాండ్ చేశారు.దీనితో అధికార టీడీపీ, వైసీపీ నాయకుల మధ్య వాగ్వాదం చోటుచేసుకుంది. ఇరువర్గాలు బాహాబాహీకి దిగారు. పోలీసులు, అధికారులు సముదాయించినా ఫలితం కానరాలేదు. దీనితో పాటు కొందరు గ్రామస్థులు, మహిళలు స్థానిక ఎమ్మెల్యే లేనిదే సభను నిర్వహించవద్దని భీష్మించా రు. దీంతో అధికారులు సభను ముగించడానికి ప్రయత్నించారు.

ఈ సమయంలో గ్రామస్థు లు కొందరు సభను కొనసాగించాలనడంతో తిరిగి పోలీసుల సహకారంతో సభ ప్రారంభమైంది. మళ్లీ మరుగుదొడ్ల బిల్లులు తమకు ఇ వ్వలేదని స్థానిక సర్పంచ్ పరశునాయుడు ప్రశ్నించడంతో తిరిగి గందరగోళం చోటుచేసుకొంది. ఇరువర్గాలు తోపులాడుకున్నాయి. పోలీసులు జో క్యం చేసుకున్నా ఫలితంలేకపోయింది.అర్ధాంతరంగా సభను అధికారులు ముగించారు.

గనుల తవ్వకాలపై గరం..గరం

- నార్లవలసలో గంట పాటు నిలిచిన సభ



తహసీల్దార్‌ను ప్రశ్నిస్తున్న సీపీఎం నేత, గిరిజనులు

సాలూరు రూరల్ జనవరి 5: మండలంలోని తామరకొండ పరిసర ప్రాంతాల్లో గనుల తవ్వకానికి ఎలా అనుమంతించారంటూ అధికారులను సీపీఎం నేతలతోపాటు గిరిజనులు నిలదీశారు. శుక్రవారం నార్లవలసలో సర్పంచ్ కోమలమ్మ అధ్యక్షతన గ్రామంలో జన్మభూమిలో వారు నిరసన వ్యక్తంచేశరు. పంచాయతీ నిధులపై వ్యయంపై మజ్జి బుదరయ్య, చిన్నారావు, మజ్జిరాం, నగేష్ తదితర ధ్వజమెత్తారు. మాజీ కార్యదర్శి పారిశుధ్య పనులు చేపట్టకు బిల్లులు డ్రా చేయడంపై సీపీఎం మండల కార్యదర్శి మర్రి శ్రీనివాసరావు ప్రశ్నించారు. దీంతో సభలో గందరగోళం నెలకొంది. అనంతరం తహసీల్దార్ జనార్దనరావు సభ ప్రారంభమైంది. తామరకొండ తవ్వితే తమకు జీవనం పోతుందని గిరిజనులు ప్రశ్నించారు. అడ్డగోలుగా అనుమతించడంపై ధ్వజమెత్తారు. గనుల తవ్వకానికి అనుమతించలేదని, అలా త వ్వితే చట్టవిరుద్ధమని తహసీల్దార్ జనార్దనరావు సమాధానమివ్వడంతో వారు శాంతించారు.అనంతరం వితంతు పింఛన్లు, ఇ ళ్లు, మరుగుదొడ్ల నిర్మాణంలో నాణ్యతా లోపం, రోడ్లపై గిరిజనులు ప్రశ్నించారు. కొత్తవలసలో సభ గందరగోళం మధ్య అర్ధాంతరంగా సమావేశాన్ని ముగించాల్సి వచ్చింది. క్వారీలో పేలుళ్లపై కోట లక్ష్మణ ఆధ్వర్యంలో పలువురు ప్రశ్నించారు.

రేషన్ సరుకులు అందించండి

వేపాడ: మండలంలోని కొండగంగుబూడి, రామస్వామిపేట గ్రామాల్లో శుక్రవారం నిర్వహించిన జన్మభూమి గ్రామసభలు నిరసనలు, వాగ్వాదాలతో వాడీవేడీగా సాగాయి. కొండగంగుబూ డిలో ఎంపీడీవో పట్నాయిక్ ఆధ్వర్యంలో గ్రామ సభను ప్రారంభిస్తుండగా, సీపీఎం నాయకుడు చల్లా జగన్ నేతృత్వంలో గిరిజన సంఘం నాయకులు, రైతుల సంఘం నాయకులు, వైసీపి కార్యకర్తలు గతసారి సమస్యలపై ఇచ్చిన హామీలపై సమాధానం చెప్పాకే తిరిగి గ్రామ సభను నిర్వహించాంటూ అడ్డుకున్నారు. సెల్ టవర్ లేక కనీసం రేషన్‌సరుకులు అందక గ్రామస్థులు ఇబ్బం దులు పడుతున్నారన్నారు. గతసారి కలెక్టర్ వచ్చి స్వయంగా ఇచ్చిన హామీ అమలుకాలేదన్నారు. సిగ్నల్ సమస్యతో గ్రామంలో స్మార్ట్ పల్స్ సర్వేజరగలేదన్నారు. పల్స్ సర్వే జరగక గత జూలైలో ఓవ్యక్తి మృతి చెందినా ఆ కుటుంబానికి నేటి వ రకు చంద్రన్న బీమా పరిహారం అందలేదని జ గన్ అధికారుల దృష్టికి తీసుకువచ్చారు. కలెక్టర్ హామీ నెరవేర్చకుంటే ఇక మళ్లీ సభ ఎందుకం టూ అడ్డుకున్నారు. విషయాన్ని రామస్వామిపేటలో ఉన్న తహసీల్దార్ డి.పెంటయ్య, జి ల్లా అధికారులకు చేరవేశారు. తహసీల్దార్ శనివారం నుంచి మాన్యువల్‌గా రేషన్ అందిస్తామని హామీ ఇవ్వడంతో ఆందోళనను విరమించారు. మధ్యాహ్నం 12.30 తరువాత అధికారులు గ్రామ సభను నిర్వహించారు. రామస్వామిపేట గ్రామ సభలో పింఛన్లు, రేషన్‌కార్డులు అం దక నిరుపేదలు నష్టపోతున్నారని పత్రి బాలకృష్ణ నిరసన వ్యక్తం చేశారు. సర్పంచ్ చల్లా వెంకటరావు, అధికారులున్నారు.



కొండగంగుబూడిలో సభను అడ్డుకుంటున్న దృశ్యం

ఫ్లెక్సీ ఏర్పాటుపై వివాదం

డెంకాడ జనవరి 5 : మండలలోని మోదవలసలో అధికార టీడీపీ నాయకులు రెండు చోట్ల ఫ్లెక్సీలు ఏర్పాటుకు ప్రయత్నించడంతో అక్కడున్న ఒక వర్గం వ్యతిరేకించింది. దీంతో ఇరు వర్గాల మధ్య శుక్రవారం కొట్లాట చోటుచేసుకుంది. పోలీసులు సంఘటనాస్థలానికి వెళ్లి శాంతింప చేశారు. ఇరువర్గాలపై కేసులు నమోదు చేశారు.గాయపడిన వారు జిల్లా కేంద్రాసుపత్రిలో చికిత్స పొందుతున్నారు.


కళాకారులను సన్మానిస్తున్న వెంకటేష్

అంధుల ఆర్కెస్ట్రా కళాకారులకు చేయూత

పార్వతీపురం టౌన్, జనవరి 5 : రస రంజని అంధుల ఆర్కెస్ట్రా కళాకారులకు తెలుగుదేశం నాయకుడు మజ్జి వెంకటేష్ గురువారం రాత్రి రూ. 5 వేలు ఆర్థిక సహాయం అందించారు. ఒకే కుటుంబం నుంచి కళాకారులు ఆర్కెస్ట్రాను ఏర్పాటు చేసి మరికొంత మందికి చేయూతనివ్వడం స్ఫూర్తిదాయకమన్నారు.

సంక్షిప్తం


డ్రమ్ సీడర్‌తో విత్తనాలు నాటిస్తున్న వ్యవసాయ సిబ్బంది

డ్రమ్ సీడర్‌తో విత్తన ఆదా

పార్వతీపురం, జనవరి 5 : డ్రమ్ సీడర్ విధానంలో విత్తనాలు ఆదా చేసుకోవచ్చని మండల వ్యవసాయశాఖ ఎంపీఈవో వంశీకృష్ణ అన్నారు. రబీ సీజన్‌లో ఆత్మ కమిటీ చైర్మన్ వంగపండు త్రినాధ నాయుడు రెండెకరాల్లో ఈ విధానంతో వరి విత్తనాలను నాటి మిగిలిన రైతులకు ఆదర్శంగా నిలిచారన్నారు. డ్రమ్ సీడర్ విధానం వలన ఎకరాకు 12 నుంచి 15 కేజీల విత్తనాలు సరిపోతాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీఈవోలు సౌజన్య, వెలుగు సిబ్బంది కమల్, గణేష్‌తో పాటు రైతులు పాల్గొన్నారు.


చెక్కును అందజేస్తున్న కౌన్సిలర్

ప్రభుత్వ బీమాతో ధీమా

పార్వతీపురం టౌన్, జనవరి 5 : ప్రభుత్వం బీమాతో ధీమాగా జీవించవచ్చని 5వ వార్డు కౌన్సిలర్ చొక్కాపు వెంకటరావు అన్నారు. శుక్రవారం ఆ వార్డులో ఇటీవల మరణించిన మహిళా సంఘం సభ్యురాలు గుడ్ల ఈశ్వరి భర్త శ్రీనివాసరావుకు రూ. 2 లక్షలు చంద్రన్న బీమా చెక్కును అందజేశారు. ఈ చెక్కును గుడ్ల ఈశ్వరి కుమార్తె పేరుతో బ్యాంకులో డిపాజిట్ చేసినట్టు ఆయన తెలిపారు.


పింఛన్ల కోసం ఐటీడీఏకు చేరుకున్న గిరిజన వృద్ధులు

పింఛన్లు మంజూరు చేయండి

పార్వతీపురం, జనవరి 5 : పింఛన్లు మంజూరు చేయాలని 12 మంది గిరిజన వృద్ధులు ఐటీడీఏ అధికారులకు మొరపెట్టుకున్నారు. శుక్రవారం సాలూరు మండలం పనికివలస, గంజాయిభద్ర గ్రామాలకు చెందిన 12 మంది వృద్ధులు అధికారుల వద్ద మొరపెట్టుకున్నారు. ఈ విషయాన్ని ఐటీడీఏ పీవోకు తెలియజేస్తామని అధికారులు మహిళలకు హామీ ఇచ్చారు.

పేదవాని దగ్గరకే సంక్షేమ పథకాలు

▸▸ జన్మభూమి సభలో వక్తలు ▸▸ సభల్లో వాదనలు

పార్వతీపురం టౌన్, జనవరి 5: పేదవాని దగ్గరకే సంక్షేమ పథకాలను ప్రభుత్వం తీసుకువెళ్తుందని ఎమ్మెల్సీ ద్వారపురెడ్డి జగదీష్ అన్నారు. శుక్రవారం 20వ వార్డు ఎస్ఎన్‌పీ కాలనీ జన్మభూమికి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో ఆయన మాట్లాడుతూ పేదలకు కార్పొరేట్ వైద్యసేవలు అందిస్తున్నారన్నారు. అనంతరం సంక్రాంతి కానుకలను పంపిణీ చేశారు. తెలుగుదేశం ప్రభుత్వం చేతల ప్రభుత్వమని 20వ వార్డు కౌన్సిలర్ ద్వారపురెడ్డి శ్రీనివాసరావుతో చైర్‌పర్సన్ ద్వారపురెడ్డి శ్రీదేవి అన్నారు. వార్డులోని ప్రజలకు ఇళ్ల స్థలాలు, పింఛన్లు, రేషన్ కార్డులు పంపిణీ చేయలేదని కౌన్సిలర్ శ్రీనివాసరావు సభలో చైర్‌పర్సన్ దృష్టికి తీసుకువచ్చారు. దీనికి ఆమె బదులిస్తూ కొన్ని సమస్యలు విడతలు వారిగా పరిష్కరిస్తారన్నారు. అరచేతిలో పనులు జరిగిపోవాన్నారు. దీంతో కౌన్సిలర్, చైర్‌పర్సన్‌ల మధ్య వాగ్వాదం చోటుచేసుకుంది. ఇంతలో కోలా వెంకటరావు, బార్నాల సీతారాం ఆయనతో వానకు దిగడంతో ప్రజలు సమస్యలు చెప్పడానికి వస్తే అలా అని పిస్తుందా అంటూ శ్రీనివాసరావు సభ నుంచి వెళ్లిపోయారు. ఆ తరువాత సభను కొనసాగించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ ఎస్.శ్రీనివాసరావు, తాడ్డి శంకరరావు, కౌన్సిలర్ ఎం.సత్యనారాయణ, పాల్గొన్నారు.

21వ, 22వ వార్డుల్లో జన్మభూమి సభలకు ముఖ్య అతిథిగా చైర్‌పర్సన్ ద్వారపురెడ్డి శ్రీదేవి హాజరయ్యారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో ఆమె మాట్లాడుతూ దీపం పథకం కింద ఉచిత గ్యాస్ కనెక్షన్‌లు పంపిణీ చేసినట్టు చెప్పారు. జన్మభూమి సభల్లో ప్రజలిచ్చిన దరఖాస్తులను బుట్టదాఖలు పరిష్కరించే విధంగా ప్రణాళికలు సిద్ధం చేసుకోవాలన్నారు. 22వ వార్డు గాంధీ సత్రం వద్ద జన్మభూమి సభలో టీడీపీ పట్టణ అధ్యక్షులు కోలా వెంకటరావు సంక్రాంతి సరుకులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్‌లు బార్నాల సీతారామ్, ఎం.సత్యనారాయణ, కె.ఉమా దేవి, పాల్గొన్నారు.


చైర్‌పర్సన్ శ్రీదేవి, కౌన్సిలర్ శ్రీనివాసరావు వాగ్వాదం



20వ వార్డు జన్మభూమి సభలో మాట్లాడుతున్న ఎమ్మెల్సీ

పెదమరికిలో మొక్కుబడిగా...

పెదమరికి (పార్వతీపురం), జనవరి 5 : పెదమరికిలో మొక్కుబడిగా జన్మభూమి నిర్వహించారు. ముఖ్యమంత్రి పర్యటనకు సంబంధించి ఏర్పాట్లకు తహసీల్దార్ రఫీ వెళ్లడంతో శుక్రవారం ఈ కార్యక్రమానికి వివిధ శాఖల అధికారులు డుమ్మా కొట్టారు. ఏపీవో నాగలక్ష్మి, మండల ఇంజినీరింగ్ అధికారి శ్రీని వాసరావు, ఇలా కొంతమంది అధికారులు మాత్రమే హాజరయ్యారు. సర్పంచ్ ఎం.స త్యవతి, గ్రామ పెద్దలు రాగాల సోమేశ్వరరావు వివిధ సమస్యలపై అధికారులకు వినతిపత్రాలను అందించారు.


21వ వార్డు సభలో మాట్లాడుతున్న చైర్‌పర్సన్

జన్మభూమిలో సొమ్మసిల్లిన విద్యార్థిని

పార్వతీపురం, జనవరి 5 : కృష్ణపల్లిలో శుక్రవారం జన్మభూమి కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ విద్యార్థులు పాల్గొన్నారు. గ్రామంలో ఓడీఎఫ్ కార్యక్రమంపై అవగాహన ర్యాలీ నిర్వహించారు. అనంతరం జన్మభూమి గ్రామ సభకు హాజరైన విద్యార్థిని సొమ్మసిల్లిపోయింది. వెంటనే తోటి విద్యార్థినులు సపర్యలు చేయడంతో విద్యార్థిని కోలుకుంది.


విద్యార్థినికి సపర్యలు చేస్తున్న దృశ్యం

11లోపు యూనిట్లు స్థాపించాలి

పార్వతీపురం, జనవరి 5 : ఐటీడీఏ నుంచి సబ్సిడీపై మంజూరైన రుణాలకు సంబంధించి యూనిట్లును ఈ నెల 11వ తేదీలోపు గ్రౌండింగ్ చేయాలని ఐటీడీఏ పీవో డాక్టర్ లక్ష్మీశ శుక్రవారం ఒక ప్రకటనలో కోరారు. 2016-17, 2017-18 సంవత్సరంలో ట్రైకార్ రుణాలు మంజూరైన లబ్ధిదారులు బ్యాంకులకు వెళ్లి యూనిట్లు గ్రౌండింగ్‌కు బ్యాంకు అధికారుల అనుమతులు తీసుకోవాలని కోరారు. ఎవరికైనా బ్యాంకుల ద్వారా ఇబ్బందులు ఎదురైతే తెలియజేయాలని పీవో కోరారు.

ఆర్‌సీఎంకు రూ.లక్ష విలువగల బెంచీల వితరణ

▸▸ పూర్వ విద్యార్థుల ఔదార్యం

పార్వతీపురం టౌన్, జనవరి 5: విద్యాభ్యాసం చేసిన పాఠశాల రుణం తీర్చుకున్నవారే గొప్పవారని ఆర్‌సీఎం బాలుర ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు టి.జేమ్స్ అన్నారు. ఆ పాఠశాలలో 1992-93 సంవత్సరం 10వ తరగతి చదివిన విద్యార్థులు లక్ష రూపాయలు విలువ చేసే బెంచీలను అందజేశారు. ఈ సభలో హెచ్ఎం జేమ్స్ మాట్లాడుతూ దశాబ్దాల చరిత్ర కలిగిన ఆర్‌సీఎం పాఠశాలలో చదువుకున్న విద్యార్థులు ఎంతో మంది ఉన్నత స్థాయికి ఎదిగారన్నారు. 1992-93 బ్యాచ్‌కు చెందిన మీనన్, హేమంత్, కిరణ్, శ్యామ్, రామ కృష్ణ, శేషులు దేశ, విదేశాల్లో ఉద్యోగాలు చేస్తూ పాఠశాలకు సహాయం చేయాలనే ఆలోచన రావడం గొప్ప విషయమన్నారు. అనంతరం పూర్వ విద్యార్థులు జగదీష్, శ్రీనివా సరావు మాట్లాడుతూ చదువుకున్న పాఠశాల అభివృద్ధికి సహకారాలు అందించాలన్నారు.


వితరణ చేసిన బెంచీలపై కూర్చున పూర్వ విద్యార్థులు

171 మద్యం సీసాలు స్వాధీనం

పార్వతీపురం/బలిజిపేట, జనవరి 5 : బలిజిపేట మండలం మురగడాం గ్రామంలో సింగిశెట్టి కృష్ణమూర్తి వద్ద నుంచి 171 మద్యం సీసాలు స్వాధీన చేసుకున్నట్టు పార్వతీపురం స్పెషల్ టాస్క్‌ఫోర్స్ ఇన్‌స్పెక్టర్ ఏఎస్ దొర శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. అనంతరం నిందితుని బొబ్బిలి ఎక్సైజ్ అధికారులకు అప్పగించినట్టు ఆయన తెలిపారు. అక్రమంగా మద్యం అమ్మితే సహించేది లేదని ఆయన అన్నారు. ఇటువంటి వారి విషయంలో అప్రమత్తంగా ఉండాలన్నారు.


మద్యం సీసాలతో అరెస్టయిన కృష్ణమూర్తి

పింఛను.. భిక్ష కాదు మా హక్కు

● ఏపీ ఎన్జీవో నాయకులు కిశోర్

పార్వతీపురం టౌన్, జనవరి 5 : ప్రభుత్వ ఉద్యోగులకు పింఛన్ పథకం బిక్ష కాదని, హక్కు అని ఏపీ ఎన్జీవో నాయకులు జీవీఆర్ఎస్ కిశోర్ అన్నారు. శుక్రవారం స్థానిక ఆసుపత్రిలో పింఛన్ సాధన సమితి ఆధ్వ ర్యంలో నిర్వహించిన సమావేశానికి ఆయన హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వాలు నేడు మనుగడ సాగిస్తున్నాయంటే ఉద్యోగులు చిత్తశుద్ధితో పనిచేయడం వల్లేనన్నారు. సీపీఎస్ విధానాన్ని రద్దు చేయా లని, ఏళ్లుగా ఉద్యోగ సంఘాలు పోరాటం నిర్వహిస్తున్నాయన్నారు. అయినప్పటికీ ప్రభుత్వం స్పందించకపోవడంతో ఈ నెల 9న పార్వతీపురం ఆర్డీవో కార్యాలయంతో పాటు కురుపాం, తెర్లాం, బొబ్బిలి, తహసీల్దార్ కార్యాలయాల వద్ద పెన్షన్ సాధన సమితి ఆధ్వర్యంలో ధర్నా నిర్వహిస్తున్నట్టు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏపీ ఎన్జీవో రాష్ట్ర అధ్యక్షుడు అశోక్‌బాబు కూడా పాల్గొంటారని చెప్పారు.


సమావేశంలో మాట్లాడుతున్న కిశోర్

సీపీఎం బహిరంగ సభకు తరలిరండి

భోగాపురం: పార్వతీపురంలో ఈనెల 9న నిర్వహించనున్న సీపీఎం బహిరంగ సభకు అందరూ హాజరుకావాలని ఆ పార్టీ నేత జగన్మోహనరావు అన్నారు. ఈ మేరకు శుక్రవారం స్థానిక వసతి గృహ ఆవరణలో గోడపత్రిక విడుదల చేశారు. సభల్లో ప్రజా సమస్యలు చర్చించనున్నట్టు ఆయన తెలిపారు.

గ్యాస్ సమాచారం

పార్వతీపురం పెంటపాటి కామరాజు గ్యాస్ ఏజెన్సీ పరిధిలో శుక్రవారం వరకు బుక్ చేసుకున్న కురుపాం మండలం , గరుగుబిల్లి మండలం రావివలస, పార్వతీపురం మండలం బాలగొడబ, పట్టణ వినియోగదారులకు శనివారం గ్యాస్ సరఫరా అవుతుంది. ఆన్‌లైన్ ద్వారా బుకింగ్ చేయదల చినవారు 9666023456 నెంబర్‌కు ఫోన్ చేయాలి. ఫిర్యాదులు, సలహాలకు గ్యాస్ ల్యాండ్ లైన్ 08963-221425, 221345 నెంబర్లను సంప్రదించాలి.

సినిమా గైడ్

వెంకటేశ్వర కళామందిర్ ----------- ------ ఎంసీఏ
పద్మశ్రీ ----------- ------------- -- 2 కంట్రీస్
సౌందర్య --------- - -- ----- ---------అడ్వంచర్

ఎన్ఎస్ఎస్ విద్యార్థినుల సేవలు

చాకరాపల్లి (బలిజిపేట) జనవరి 5: ప్రభుత్వ జూనియర్ కళాశాల రెండవ యూనిట్ ఎన్ఎస్ఎస్ విద్యార్థుల ఆధ్వర్యంలో వీధులను శుభ్రపరిచారు. విద్యార్థులు గ్రామంలో వీధులను ఊడ్చి శుభ్రపరిచారు. కాలువల్లో ఉన్న చెత్తను తొలగించారు. ఈ నెల 10 వరకు గ్రామంలో పలు కార్యక్రమాలు నిర్వహించనున్నట్టు ఎన్ఎస్ఎస్ పీవో ప్రకాశం తెలిపారు.



చెత్తను ఊడుస్తున్న విద్యార్థినులు



సమాజంలో రోజూ ఎన్నో సమస్యలు కనిపిస్తున్నా వాటిని ఎలా పరిష్కరించాలో తెలియడం లేదా? మీ ప్రాంత సమస్యలను అధికారుల దృష్టికి తీసుకెళ్లాలని అను కుంటున్నారా? అయితే ఆ సమస్యను ఫొటో తీసి, అది ఏ ప్రాంతానిదో వివరిస్తూ ఈ నెంబర్ 9492022469 కు వాట్సాప్ ద్వారా పంపించండి. సమస్య తీవ్రతను బట్టి మీ పేరు, ఊరు వివ రాలతో 'ఆంధ్రజ్యోతి'లో ప్రచురిస్తాం.

పరిసరాల పరిశుభ్రతతో ఆరోగ్యం

పదమాయవలస (బలిజిపేట) జనవరి 5: పరిసరాలను పరిశుభ్ర పరుచుకున్న నాడు ఆరోగ్యంగా జీవించగలమని ఎంపీపీ పెంకి పార్వతి అన్నారు. శుక్రవారం పదమాయవలసలో ప్రభుత్వ జూనియర్ కళాశాల ఎన్ఎస్ఎస్ విద్యార్థులు నిర్వహించిన సేవా శిబిరంలో ఆమె పాల్గొన్నారు. గ్రామంలో నిర్వహించిన ర్యాలీలో పాల్గొని ప్రజలను ఉద్దేశించి మాట్లాడారు. గ్రామాల్లో గతంలో చెత్తాచెదారాన్ని ఊరికి దూరంగా వేసేవారని అయితే నేడు ప్రజలు చెత్త చెదారాలను కాలువల్లో వేయడం వలన దోమలు, క్రిమికీ టకాలు పెరిగి అనేక రకాల అంటువ్యాధులు సోకుతున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. ప్రతి ఒక్కరు పరిశుభ్రతను పాటించి పరిసరాలను బాగు చేసుకోవాలని సూచించారు. ఎన్ఎస్ఎస్ విద్యార్థులు గ్రామంలో సేవా కార్యక్రమాలు నిర్వహించడం ప్రజల్లో అవగాహన చేయడంను అభినందించారు కార్యక్రమంలో ఎంపీడీవో ఎస్తేర్‌రాణి, ఎన్ఎస్ఎస్ పీవో గోపీకృష్ణ, విద్యార్థులు పాల్గొన్నారు.



పదమాయవలసలో ర్యాలీ చేస్తున్న దృశ్యం



గ్రామసభలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే

విద్యాభివృద్ధికి పెద్ద పీట

▸▸ ఎమ్మెల్యే చిరంజీవులు

కృష్ణపల్లి (పార్వతీపురం), జనవరి 5: విద్యాభివృద్ధికి పెద్ద పీట వేసు●క్తొన్నట్టు ఎమ్మెల్యే బొబ్బిలి చిరంజీవులు అన్నారు. కృష్ణ పల్లిలో శుక్రవారం ఎంపీడీవో కె.కృష్ణారావు ఆధ్వర్యంలో జన్మభూమి నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ జిల్లాలో గిరిజన విశ్వవిద్యాలయం, ఉల్లిభద్ర సమీపంలో ఉద్యాన కళాశాల, ఎమ్మార్ నగరంలో పాలిటెక్నిక్ కళాశాల, మూడు ఏకలవ్య పాఠశాలల ఏర్పాటు చేసినట్టు చెప్పారు. ఎంపీపీ హరిప్రియ థాట్రాజ్, జడ్పీటీసీ గొట్టాపు గౌరీశ్వరి, మండల ప్రత్యేకాధికారి గాయత్రీదేవి, ఎంపీడీవో కృష్ణారావు, సర్పంచ్ బోను లక్ష్మి, టీడీపీ నాయకులు కూనపురెడ్డి ప్రసాదరావు, రెడ్డి శ్రీనివాసరావు, గొంగాడ రామ్మూర్తి పాల్గొన్నారు.

చదువుతోనే మనుగడ

సీతానగరం, జనవరి 5: చదువుతోనే ఆర్థికాభివృద్ధి చెందవచ్చునని ఎంఈవో సూర్యదేముడు తెలిపారు. శుక్ర వారం చినాంకలం, ఎస్ఎస్ పురం, గాదెలవలస, జానుమల్లువలస గ్రామాల్లో జన్మభూమి మా ఊరు గ్రామసభలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంఈవో సూర్యదేముడు మాట్లాడుతూ పిల్లల చదువులకు తల్లిదండ్రుల ప్రోత్సాహం అవసరమన్నారు. పాఠశాల్లో చదువుతున్న విద్యార్థులకు ఎన్నో ప్రోత్సాహకాలను అంది స్తున్నట్టు చెప్పారు. విద్యార్థులకు పుస్తకాలు, ఏకరూప దుస్తులు, కంప్యూటర్ విద్య వంటివి సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. కార్యక్రమంలో ఆయా గ్రామాల సర్పంచ్‌లు పలు శాఖాధికారులు, ప్రజలు పాల్గొన్నారు.



చినాంకలం గ్రామసభలో ప్రసంగిస్తున్న ఎంఈవో సూర్యదేముడు

రబీలో అపరాల సాగుపై రైతుల ఆసక్తి

▸▸ తక్కువ పెట్టుబడితో సాగు
▸▸ భారీగా మొక్కజొన్న సేద్యం

సీతానగరం: రబీలో సాగునీటి సమస్యను అధికమించేందుకు రైతులు ఆరుతడి పంటల సాగుకు మొగ్గుచూపుతున్నారు. తక్కువ పెట్టుబడి, తక్కువ నీటి వినియోగం, తక్కువ శ్రమ త్వరగా దిగుబడులు ఇచ్చే అపరాలు, మొక్కజొన్న సాగుకు ఆసక్తి చూపుతున్నారు. దీంతో ఖరీఫ్ తరువాత మండలంలోని 44 రెవెన్యూ గ్రామాల్లో 3వేల హెక్టార్లలో పెసర, మినుము పంట సాగుచేస్తున్నారు. అలాగే మరో వంద ఎకరాల్లో మొక్కజొన్న సాగవుతోంది. మార్కెటులో కూడా వీటికి గిరాకీ ఉంది. అపరాల సాగుకు పెట్టుబడులు తక్కువ కావడంతో చిన్న, సన్నకారు రైతులు ఎక్కువగా మొగ్గుచూపుతున్నారు. పెసర, మినుము పంటలు 90 రోజుల్లో దిగుబడి రాగా, మొక్కజొన్న 120 రోజుల్లో పంట చేతికొస్తుంది. వరి చేను కోతకు 10రోజులు ముందుగా పెసలు, మినుము విత్తనాలు జల్లుకుంటే చాలు మదుపులు లేకుండానే పంట చేతికొస్తుంది. అయితే ఈ ఏడాది (పెసర, మినుము) అపరాలకు ధర తగ్గడంతో రైతుల్లో ఆందోళన మొదలైంది. గతేడాది క్వింటా మినుము రూ 5 వేల నుంచి 6వేల వరకూ మార్కెట్టు అమ్ముడు పోయింది. అయితే ప్రస్తుతం వీటి ధర రూ 2500లకు మించి పలకడం లేదు. ఖరీఫ్‌లో ఆలస్యంగా ఉభాలు జరగడంతో వరి పంట నష్టపోయిన రైతులు అపరాల పంటపై ఎన్నో ఆశలు పెట్టుకున్నారు. వీటి ధర పూర్తి స్థాయిలో తగ్గడంతో రైతులు ఆందోళన వ్యక్తంచేస్తున్నారు. ప్రభుత్వం అపరాలకు క్వింటాకు రూ6వేలు మద్దతు ధర చెల్లించాలని కోరుతున్నారు.



విస్తారంగా పండిస్తున్న మొక్కజొన్న



మండలంలో సాగవుతున్న మినుము

ప్రజా సమస్యల పరిష్కారానికే జన్మభూమి

పదమాయవలస (బలిజిపేట) జనవరి 5: గ్రామాల్లోని ప్రజలుకార్యాలయాల చుట్టూ తిరగకుండా సమస్యలను తెలుసుకుని పరిష్కరించే దిశగా ప్రభుత్వం జన్మభూమి గ్రామ సభలు నిర్వహిస్తుందని ఎంపీపీ పెంకి పార్వతీ అన్నారు. శుక్రవారం మండలంలోని పదమాయవలసలో సర్పంచ్ అన్నపూర్ణమ్మ అధ్యక్షతన జన్మభూమి గ్రామసభ నిర్వహంచారు. ఈ సందర్భంగా ఎంపీపీ మాట్లాడుతూ గ్రామీణ ప్రజలు కార్యాలయాల చుట్టు తిరిగి తమ సమయాన్ని వృదా చేసుకుని ఆర్థికంగా నష్టపోకుండా సకాలంలోనే పరిష్కరించే దిశగా జన్మభూమి మా ఊరు కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు. అన్ని శాఖలకు చెందిన అధికారులంతా ఈ గ్రామసభలకు హాజరై ప్రజా సమస్యలను పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. ప్రతి ఒక్కరు జన్మభూమి గ్రామసభల్లో పాల్గొని సమస్యలు పరిష్కరించేందుకు ఈ సభలను వినియోగించుకోవాలని కోరారు. కార్యక్రమంలో ఎంపీడీవో కె.ఎస్తేర్‌రాణి, వివిధ శాఖలకు చెందిన అధికారులు పాల్గొన్నారు.

సంక్షిప్తం



మంత్రికి వినతిపత్రం ఇస్తున్న దృశ్యం

కంప్యూటర్ టీచర్లను విధుల్లోకి తీసుకోండి

బలిజిపేట, జనవరి 5: పాఠశాల్లో కంప్యూటర్ విద్యను అభ్యసించేందుకు గతంలో నియమించిన కంప్యూటర్ టీచర్లను తిరిగి విధుల్లోకి తీసుకోవాలని కంప్యూటర్ టీచర్లు కోరారు. శుక్రవారం భూగర్భ గనుల శాఖ మంత్రి సుజయకృష్ణ రంగారావుకు వినతి పత్రం అందజేశారు. 2002లో ప్రభుత్వ పాఠశాల్లో కంప్యూటర్ విద్యను అభ్యసించేందుకు కంప్యూటర్ టీచర్లనునియమించిందని వారు తెలిపారు. 2015లో కంప్యూటర్ టీచర్లను తొలగిస్తూ ఉత్తర్వులు జారీ చేశారని దీంతో టీచర్లంతా రోడ్డున పడ్డారని ఆవేదన వ్యక్తం చేశారు. సుమారు 15 సంవత్సరాలు ప్రభుత్వ పాఠశాల్లో పనిచేసిన కంప్యూటర్ టీచర్లకు వేతనాలు లేక ఇబ్బందులు పడుతున్నారని ఆ సంఘ నేతలు సీహెచ్ శాంతారాం, ఎన్.ప్రసాద్ మంత్రికి విన్నవించారు. ప్రభుత్వం దృష్టికి సమస్యలను తీసుకువెళ్లి న్యాయం చేయాలని కోరారు.



సుభద్రలో ఆన్‌లైన్ ధువపత్రాలు పంపిణీ చేస్తున్న తహసీల్దార్

పథకాలు సద్వినియోగం చేసుకోండి

సుభద్ర (బలిజిపేట) జనవరి 5: మండలంలోని సుభద్రలో సర్పంచ్ కర్రి గంగమ్మ అధ్యక్షతన జన్మభూమి గ్రామసభ నిర్వహించారు. కార్యక్రమంలో తహసీల్దార్ మాట్లాడుతూ ప్రజా సంక్షేమానికి ప్రభుత్వం సంక్షేమ పథకాలు అందజేస్తుందని తెలిపారు. ప్రజలు ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలను సద్విని యోగంచేసుకుని ఆర్థికంగా అభివృద్ధి చెందాలని కోరారు. గతంలో నిర్వహించిన గ్రామసభలో ఇచ్చిన ఫిర్యాదులు పరిష్క రించామని రైతుల భూమి వివరాలను ఆన్‌లైన్ చేస్తూ వారికి దృవపత్రాలు అంద జేసినట్టు చెప్పారు. అర్హులైననిరు పేదలకు రేషన్‌కార్డులు పంపిణీ చేయను న్నట్టు తెలిపారు. కార్యక్రమంలో రైతులకు ఆన్‌లైన్ ధ్రువ పత్రాలను పంపిణీ చేశారు. సంక్రాంతి సరుకులను అందజేశారు. ప్రజలు సమస్యలపై పెద్ద ఎత్తున అధికారులకు వినతి పత్రాలు అందజేశారు.

నాయకత్వ లక్షణాలు అలవరచుకోండి

డీఈవో సంజయ్‌సింగ్

ఒడిశా

పర్లాకిమిడి,జనవరి5: ఉపాధ్యాయులు నాయకత్వ లక్షణాలు అల వర్చుకోవాలని డీఈవో సంజయ్‌సింగ్ సూచించారు. శుక్రవారం పర్లాకి మిడిలోని మహేంద్రగిరి ఉన్నత పాఠశాలలో జిల్లాలో పని చేస్తున్న ఉన్నత పాఠశాలల హెచ్‌ఎంలకు లీడర్‌షిప్ విధానంపై శిక్షణ కార్య క్రమం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎస్సీ, ఎస్టీ విద్యార్థులకు ప్రభుత్వం అమలుచేసున్న శిక్షణ,పథకాలపై హెచ్‌ఎంలు అవగాహన చేసుకోవాలని తెలిపారు. సైన్స్‌కాంగ్రెస్ సూపర్వైజర్ సాత్విక్‌పట్నాయక్ మాట్లాడుతూ హెచ్‌ఎంల్లోనాయకత్వ శిక్షణ కలిగి ఉన్నప్పుడే పాఠశాలను సక్రమంగా నడిపించగలరని చెప్పారు. విద్యార్థులకు పథకాలపై, బోధన విధానంలో మార్పులు వంటి అంశాలపై అవగాహన కలిగి ఉండాలన్నారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు బాలకృష్ణమజ్జి, వేణుపట్నాయక్, దాస్, సుబలక్ష్మీదాస్ పాల్గొన్నారు.



కార్యక్రమంలో సంజయ్‌సింగ్

ఫిబ్రవరి 23 నుంచి పదోతరగతి పరీక్షలు

పర్లాకిమిడి, జనవరి 5: రాష్ట్రంలో ఫిబ్రవరి 23వ తేదీ నుంచి పదోతరగతి పరీక్షలు ప్రారంభంకానున్నాయని మాధ్యమిక విద్యా పరిషత్ అధ్యక్షురాలు జహనఆరా 'ఆంధ్రజ్యోతి'కి శుక్రవారం తెలిపారు. మార్చి ఎనిమిదో తేదీ వరకు జరిగే పరీక్షలను రాష్ట్రంలో 2,800 కేంద్రాల్లో విద్యార్థులు పరీక్షలు రాయనున్నారని చెప్పారు. కరస్పాండెన్స్ కోర్సు చేస్తున్న విద్యార్థులకు మరో 40 కేంద్రాలను ఎంపిక చేశామని తెలిపారు. పరీక్ష పత్రాలను జాగ్రత్తపరిచేందుకు నోడల్ కేంద్రాలను సిద్ధంచేశామని చెప్పారు.

ఐక్యతతో మెలగాలి

రాయగడ, జనవరి 5: పాత్రికేయులు ఐక్యతంగా మెలగాలని ప్రెస్‌క్లబ్ అధ్యక్షుడు రంజన్‌రథో కోరారు. శుక్రవారం రాయగడలోని ఇందిరానగర్‌లోగల అగ్నిమాపక కార్యాలయ రోడ్డులో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఐక్యతతో ఉండి మన హక్కుల సాధనకు కృషిచేయాలన్నారు.

ఏటీఎల్‌కు సెంచూరియన్ పాఠశాల ఎంపిక

పర్లాకిమిడి,జనవరి 5:గజపతి జిల్లాలోని సెంచూరియన్ పాఠశాల కేంద్ర ప్రభుత్వం ఏర్పాటుచేసిన అటల్ టింకరింగ్ ప్రయోగశాల(ఏటీఎల్) ఎంపికైందని సెంచూరియన్ విశ్వ విద్యాలయ ఉపాధ్యక్షుడు డాక్టర్ డీఎన్.రావు ఒక ప్రకటనలో తెలిపారు. విద్యార్థుల్లోని సృజనాత్మకతను పెంపొందింపచేయడం, వారి ఆలోచనల విధానాలను మెరుగుపరచడం, సాంకేతిక పోటీతత్వం, నైపుణ్యాభివృద్ధికి సహకరించడంఈ ప్రయోగశాల ఉద్దేశమని పేర్కొన్నారు. ఏటీఎల్‌కు ఎంపికకావడంతో ఆధునిక విజ్ఞాన పరికరాలను విద్యార్థులకు అందుబాటులోకి వస్తాయని, గ్రామీణస్థాయి విద్యార్థులు కూడా అంతర్జాతీయ స్థాయిలో నైపుణ్యం ప్రదర్శించడానికి వీలు కలుగుతుందని పేర్కొన్నారు. ఈ మేరకు సెంచూరియన్ పాఠశాల ఉపాధ్యాయులు, సిబ్బంది తమ పాఠశాలకు ఈ గుర్తింపు దక్కడం పట్ల ఆనందం వ్యక్తం చేశారు.

శిక్షణ పొందిన వారికి ప్రోత్సాహం

పర్లాకమిడి, జనవరి 5:శిక్షణ పొందిన వారికి బ్యాంకులు రుణాలు ఇచ్చి ప్రోత్సహిస్తున్నాయని వర్మాస్ ఎగ్జిక్యూటివ్(డీఆర్‌డీఏ) రవీంద్రకుమార్‌ప్రదాన్ తెలిపారు. పర్లాకిమిడిలోని ఆంధ్రాబ్యాంకు నిరుద్యోగ శిక్షణ కేంద్రంలో మేకల పెంపకంపై జిల్లాలో గల 25 నిరుద్యోగ రైతులకు శిక్ష ణ కార్యక్రమం ను శుక్రవారం ప్రారంభించారు.ఈ సందర్భగా ఆయన మాట్లాడుతూ జిల్లాలో గల నిరుద్యోగులు శిక్షణా సద్వినియోగం చేసుకోవాలని కోరారు. మేకల పెంపకంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలు, వాటిని పెంచేవిధానం, లాభదాయకమైన పెంపకం విధానంపై వివరించారు. కార్యక్రమంలో డైరక్టర్ చింతామణబుయ్య, కోఆర్డినేటర్ దిలీప్‌కుమార్ పాల్గొన్నారు.


శిక్షణ ప్రారంభిస్తున్న రవీంద్రకుమార్‌ప్రదాన్

సంక్షిప్తం


జన్మభూమి సభలో మాట్లాడుతున్న మహిళా సాధికార సభ్యురాలు

స్వలాభం చూసుకోకుండా ..

సాలూరు, జనవరి 5: స్వలాభం చూసుకోకుండా ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ప్రజలకు వివరిస్తున్నామని మహిళా సాధికార సభ్యురాలు అద్దంకి సరస్వతి సీఎం చంద్రబాబుకు తెలిపారు. జిల్లాలో జరిగిన జన్మభూమి కార్యక్రమంలో సాధికార సభ్యురాలు మాట్లాడుతూ ప్రతి 35 కుటుంబాలకు ఒకరి చొప్పున గ్రామాల్లో ప్రభుత్వ పథకాలను ప్రచారం చేస్తున్నామని చెప్పారు. ఇప్పటికే ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలపై అవగాహన కల్పిస్తూ, ప్రజల కష్టాలను దూరం చేసుకోడానికి సంక్షేమ పథకాలను వినియోగించుకోవాలని కోరుతున్నామని తెలిపారు.


కథ చెబుతున్న విద్యార్థిని, చిరునవ్వులు చిందిస్తున్న సీఎం

చిరునవ్వుల మారాజు

బొబ్బిలి, జనవరి 5: బొబ్బిలిలో శుక్రవారం జరిగిన జన్మభూమి కార్యక్రమంలో పాల్గొన్న ముఖ్యమంత్రి సభ ప్రారంభమైనప్పటి నుంచి ఉత్సాహంగా చిరునవ్వులు చిందించారు. కొమరాడ మండలం జి.సిగడాంకు చెందిన విద్యార్థిని చాందిని గిరిజన ప్రజల దీనస్థితిపై చెప్పిన కథ చంద్రబాబును నవ్వుల్లో ముంచెత్తించింది. చంద్రబాబునాయుడు గిరిజన విద్యార్థుల కోసం చేస్తున్న కృషిని ఆమె తమ సందేశంలో చెప్పడంతో చంద్రబాబుతోపాటు పక్కన ఉన్న మంత్రులు గంట శ్రీనివాసరావు, సుజయకృష్ణ రంగారావుతో పాటు వేదికపై ఉన్న వారంతా ఒక్కసారిగా చిరునవ్వులు చిందించారు.

మంత్రి రంగారావు, చైర్‌పర్సన్‌కు సీఎం ప్రశంసలు


జన్మభూమి సభలో మాట్లాడుతున్న సీఎం చంద్రబాబు


వినతి పత్రం అందిస్తున్న చైర్‌పర్సన్

బొబ్బిలి, జనవరి 5: బొబ్బిలిలో శుక్రవారం జరిగిన జన్మభూమి కార్యక్రమంలో రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు మంత్రి రంగారావును ప్రశంసించారు. బొబ్బిలి ఎమ్మెల్యే రంగారావు చాలా మంచి వ్యక్తి అని అందువల్లే ఆయనను మంత్రివర్గంలో తీసుకున్నామని చెప్పారు. నిరంతరం నియోజకవర్గ అభివృద్ధి కోసం పరితపించే ఇలాంటి మంత్రి జిల్లాకు లభించడం ప్రజల అదృష్టమని కొనియాడారు. ఈసందర్భంగా అభివృద్ధి సంక్షేమ పథకాలు మంజూరు చేయాలని మున్సిపల్ చైర్‌పర్సన్ తూముల అచ్యుతవల్లి ముఖ్యమంత్రికి వినతిపత్రం అందజేశారు. సీఎం మాట్లాడుతూ బొబ్బిలి మున్సిపల్ చైర్‌పర్సన్‌గా అచ్యుతవల్లి పట్టణ అభివృద్ధికి కృషి చేస్తుందని, ఆమె ఎప్పుడు కలిసినా బొబ్బిలికి సంక్షేమ పథకాలు మంజూరు చేయాలని అడుగుతున్నారన్నారు. ఇప్పుడు రూ.63 కోట్లతో సువర్ణముఖి నది నుంచి బొబ్బిలికి తాగునీరు అందించాలని స్కిల్స్ డెవెలెప్‌మెంట్ శిక్షణా కేంద్రాన్ని ఏర్పాటు చేయాలని కోరారని తెలిపారు. అందువల్లే రాష్ట్ర మంత్రి రంగారావు, చైర్‌పర్సన్ అచ్యుతవల్లి కోరిన అన్ని సంక్షేమ పథకాలు మంజూరు చేస్తున్నట్టు ఆయన వేదికపైనే ప్రకటించారు.

గుండెపోటుతో రిమాండ్ ఖైదీ మృతి

పాలకొండ టౌన్, జనవరి 5: శ్రీకాకుళం జిల్లా పాలకొండ సబ్‌జైలులో రిమాండ్ ఖైదీగా ఉన్న కలిపింది సీతంనాయుడు (65) గుండెపోటుతో గురువారం అర్ధరాత్రి మృతి చెందారు. విజయనగరం జిల్లా తెర్లాం మండలం కునాయివలసకు చెందిన సీతంనాయుడు రాజాం పట్టణంలో దివ్యనగర్‌లో కొన్నేళ్లుగా నివాసం ఉంటున్నాడు. గత నెల 29న ఆస్తి తగాదా విషయంలో కుమారుడు శ్రీకాంత్‌నాయుడిని క్షణికావేశంలో హత్యచేశాడు. దీంతో ఆయనను పోలీసులు అరెస్టు చేసి జనవరి 1న పాలకొండ సబ్ జైలుకు రిమాండ్ నిమిత్తం తరలించారు. జైలుకు వచ్చినప్పటి నుంచి దిగాలుగా ఉండే సీతంనాయుడు తీవ్ర మనస్థాపానికి గురై గురువారం అర్ధరాత్రి గుండెపోటుతో మృతి చెందినట్టు జైలు సూపరింటిండెంట్ వి.వెంకటరమణ తెలిపారు. దీంతో జైలుశాఖ డీఎస్పీ వీరన్న శుక్రవారం సబ్ జైలును సందర్శించి సీతంనాయుడు మృతిపై ఆరా తీశారు.

జూడిషియల్ విచారణ

సబ్‌జైలులో రిమాండ్ ఖైదీ కలిపింది సీతంనాయుడు మృతిపై శుక్రవారం జూడిషియల్ విచారణ చేపట్టారు. పాతపట్నం జూనియర్ సివిల్ జడ్జి కిరణ్‌కుమార్, డీఎస్పీ స్వరూపరాణి, ఆర్డీవో ఆర్.గున్నయ్యలు జైలు వద్దకు చేరుకొని మృతిపై విచారణ చేపట్టారు. అనంతరం శవ పంచనామ నిర్వహించి పోస్టుమార్టం నిమిత్తం స్థానిక ఏరియా ఆసుపత్రికి తరలించారు.


మృతి చెందిన సీతంనాయుడు

విద్యార్థుల కొట్లాటపై ఫిర్యాదు

భోగాపురం, జనవరి 5: మండలంలోని ముంజేరు సమీపంలో ఉన్న మిరాకిల్ ఇంజనీరింగ్ కళాశాలలో విద్యార్థుల మధ్య జరిగిన తగాదాపై స్థానిక పోలీసు స్టేషన్‌లో శుక్రవారం ఫిర్యాదు అందింది. కళాశాలలో మూడో సంవత్సరం సీఎస్ఈ చదువుతున్న ఎం.రాజు, అవనాపు హర్ష, జి.సాయిలను మెకానికల్, సివిల్ విద్యార్థులు అనవసరంగా కొట్టినట్టు శుక్రవారం స్థానిక పోలీసులకు ఫిర్యాదు అందింది. అయితే గత కొన్ని రోజులుగా కళాశాలలో కొట్లాటలు జరుగుత న్నట్టు, కొందరు విద్యార్థులు నిరంతరం మత్తులో కళాశాలకు వచ్చి గొడవలు పడుతున్నట్టు సమాచారం.


పోలీసులకు ఫిర్యాదు చేస్తున్న విద్యార్థులు

నర్సింగ్ కళాశాల ఏర్పాటయ్యేనా..?

జిల్లాలో ప్రభుత్వ నర్సింగ్ కళాశాలను ఏర్పాటు చేస్తామని పాల కుల హామీలు ఆచరణకు నోచుకో లేదు. ప్రభుత్వ ఏరియా ఆసుపత్రికి పలు మార్లు రాష్ట్ర ఆరోగ్యశాఖ మంత్రి కామినేని శ్రీనివాసరావు విచ్చేసిన సందర్భాల్లో ఇక్కడ నర్సింగ్ కళాశాల ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చారు. అయితే.. మంత్రి ఇచ్చిన హామీకి దా దాపు నాలుగేళ్లవుతున్నా.. నర్సింగ్ కళాశాల ఏర్పాటుకు ఒక్క అడుగు కూడా ముందుకుపడటం లేదు. దీంతో ఈ ప్రాంతీయుల చిరకాల వాంఛ నెరవేరని పరిస్థితి నెలకొంది.

(పార్వతీపురం)

పార్వతీపురం డివిజన్ కేంద్రంలో ఏరియా ఆస్పత్రి ఉంది. ఈ ఏరియా ఆస్పత్రి ద్వారా డివిజన్ పరిధిలోని 15 మండలాల ప్రజలు వైద్య సేవలను పొందుతుంటారు. ఏరియా ఆస్పత్రిలో స్టాఫ్‌నర్సులు, ఏఎన్‌ఎంల కొరత తీవ్రంగా ఉంది. ఇలాంటి పరిస్థితుల్లో నర్సింగ్ కళాశాల ఏర్పాటు చేస్తే అందులో శిక్షణ పొందే విద్యార్థినులు కూడా ఏరియా ఆస్పత్రిలో రోగులకు సేవలు అందించే అవకాశం ఉంటుందనేది స్థానికుల భావన. జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ ఆస్పత్రుల్లో అక్కడి నర్సింగ్ కళాశాల విద్యార్థినులు వైద్య సేవలు అందించడంలో ఎంతో సహకరిస్తున్నారు. ప్రైవేట్ ఆస్పత్రులకు అనుబంధంగా ఉన్న నర్సింగ్ కళాశాల విద్యార్థినులు ప్రైవేట్ ఆస్పత్రుల్లో నిత్యం సేవలందిస్తున్నారు. పార్వతీపురం డివిజన్ కేంద్రంలో ప్రభుత్వ నర్సింగ్ కళాశాల ఏర్పాటు చేస్తే ఈ ప్రాంత విద్యార్థినులు ఇక్కడే విద్యనభ్యసించే అవకాశం ఏర్పడుతుంది. తద్వారా ఏరియా ఆసుపత్రిలో రోగులకు వైద్య సేవలు సక్రమంగా అందే అవకాశం ఉంటుంది. నర్సింగ్ కళాశాల ఏర్పాటు ద్వారా స్థానికంగా ఎంతో ప్రయోజనం కలిగే అవకాశం ఉన్నా.. ఆదిశగా.. పాలకులు చర్యలు చేపట్టని తీరు పలు విమర్శలకు తావిస్తోంది. పార్వతీపురం ఏరియా ఆస్పాత్రిని సందర్శించిన వైద్య ఆరోగ్యశాఖ మంత్రి కామినేని.. నర్సింగ్ కళాశాల ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చినా.. ఆ హామీ గాలిలో కలిసిపోయింది. ఇటీవల ఐటీడీఏ పీవో డాక్టర్ లక్ష్మీశ నర్సింగ్ కళాశాలను ఏర్పాటు చేయమని ప్రభుత్వానికి లేఖ రాసినప్పటికీ ఎటువంటి స్పందన లేకపోవడం విచారకరం. గిరిజన ప్రాంతాలకు ముఖద్వారంగా ఉన్న పార్వతీపురంలో ప్రభుత్వ నర్సింగ్ కళాశాల ఏర్పాటు చేస్తే అత్యధికంగా ఈ ప్రాంతానికి చెందిన విద్యార్థినులు విద్యనభ్యసించే అవకాశం కలగడమే కాదు.. మెరుగైన వైద్యసేవలు అందే అవకాశం ఉంది. ఇప్పటికైనా ఈ ప్రాంతంలో నర్సింగ్ కళాశాల ఏర్పాటుకు ప్రజాప్రతినిధులు, అధికార యంత్రాంగం చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందని స్థానికులు అభిప్రాయపడుతున్నారు.



పార్వతీపురం ఏరియా ఆస్పత్రి ఇదే..

ప్రైవేట్‌కు దీటుగా..

- విద్యార్థులకు డిజిటల్, వర్చువల్ బోధన
- స్కూల్ ఎడ్యుకేషన్ ఏడీ భార్గవ్


పాఠశాల సందర్శనలో భార్గవ్

శృంగవరపుకోట రూరల్, జనవరి 5: ప్రభుత్వ పాఠశాలల్లో విద్యబోధన ఇప్పుడు కొత్త పుంతలు తొక్కుతోంది. ప్రైవేట్ సంస్థలకు దీటుగా బోధన సాగుతోంది అని స్కూల్ ఎడ్యుకేషన్ రాష్ట్ర అదనపు డైరెక్టర్ వీఎస్ భార్గవ్ అన్నారు. ఈమేరకు శుక్రవారం వెంకటరమణపేట పాఠశాలలో నిర్వహించిన విద్యావికాసం కార్యక్రమానికి ఆయన ముఖ్యఅతిథిగా విచ్చేశారు. వివిధ అంశాలపై విద్యార్థులు రూపొందించిన నమూనాలను తిలకించారు. అనంతరం విలేఖరులతో మాట్లాడారు. ప్రస్తుతం రాష్ట్రంలో విద్యావిధానం ప్రణాళికా బద్దంగా సాగుతోందన్నారు. రాష్ట్రంలోని ఉన్నత పాఠశాలల్లో డిజిటల్, వర్చువల్, స్మార్ట్ తరగతులు ప్రారంభమయ్యాయన్నారు. అలాగే.. పాఠశాలల్లో డ్రాపౌట్లు తగ్గాయని వివరించారు. నూతనంగా రూపొందించిన ఆనందలహరి కార్యక్రమం ద్వారా విద్యార్థులు ఆడుతూ..పాడుతూ విద్యనభ్యసిస్తున్నారన్నారు. ఆయనతో పాటు కార్యక్రమంలో హెచ్‌ఎం వెంకటరావు, ఎంపీపీ రెడ్డి వెంకన్న, జడ్పీటీసీ సభ్యురాలు సుకూరు రామలక్ష్మి, ఎంపీటీసీ కనిశెట్టి సన్నిబాబు, జీఎస్.నాయుడు, రామసత్యం, ఎంపీడీవో మన్మథరావు, ఎంఈవో అప్పారావు తదితరులు ఉన్నారు.

నర్సిపురంలో సినీ షూటింగ్ సందడి


షూటింగ్ ఏర్పాట్ల దృశ్యం

పార్వతీపురం, జనవరి 5 : నర్సిపురంలో సకల కళా వల్లభుడు షూటింగ్ సందడి నెలకొంది. నటులు జీవా, గుండు మురళీతో పాటు ఇంకొందరిపై శుక్రవారం సన్నివేశాలను చిత్రీకరించారు. జీవా సత్య హరిశ్చంద్రుడు పాత్ర పోషిస్తుండగా.. హీరో కనిష్కరెడ్డి, జబర్దస్త్ మురళీ లవకుశలు నటించే సన్నివేశాలను షూట్ చేశారు. కొన్ని రోజులుగా షూటింగ్ సందడి జరుగుతుండటంతో గ్రామంలో పండగ వాతావరణం కనిపిస్తోంది.

రంగవల్లి వేసి.. అందరినీ ఉత్సాహపరచి..

- వెంకటరమణలోని ప్రాథమికోన్నత పాఠశాలలో ముగ్గు వేసిన ఎమ్మెల్యే లలితకుమారి

శృంగవరపుకోట రూరల్ జనవరి 5 : వెంకటరమణపేటలోనిప్రాథమికోన్నత పాఠశాలలో శుక్రవారం ఎమ్మెల్యే కోళ్ల లలితకుమారి ముగ్గువేసి అందరినీ ఉత్సాహపరిచారు. పాఠశాలలో నిర్వహించిన విద్యా వికాసం కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన ఆమె విద్యార్థులతో పాటు జడ్పీటీసీ సభ్యురాలు సుకూరు రామలక్ష్మితో కలిసి రంగవల్లి వేశారు.

భోగాపురం, జనవరి 5: ఏపీ మోడల్ స్కూల్‌లో శుక్రవారం ప్రిన్సిపాల్ సీహెచ్ సంధ్య ఆధ్వర్యంలో నిర్వహించిన విద్యా వికాసం కార్యక్రమంలో భాగంగా రంగోలి, వక్తృత్వ, వ్యాసరచన పోటీలు నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థినులు వేసిన రం గవల్లులు అందరినీ అలరించాయి.



ముగ్గు వేస్తున్న ఎమ్మెల్యే లలితకుమారి...భోగాపురం ఏపీ మోడల్ స్కూల్‌లో రంగవల్లులు వేస్తున్న విద్యార్థినులు

సంక్షిప్తం

సీపీఎస్‌పై 9న ధర్నా

నెల్లిమర్ల, జనవరి 5: సీపీఎస్ రద్దు కోసం 9న తాలూకా కేంద్రాల్లో తలపెట్టిన ధర్నా కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఏపీఎన్జీవో నెల్లిమర్ల యూనిట్ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు ఎస్‌వీఆర్ కృష్ణారావు, జి.పాపినాయుడు కోరారు. నెల్లిమర్లలో శుక్రవారం వారు మాట్లాడుతూ... తహసీల్దార్ కార్యాలయం ఎదుట ఆరోజు ఉదయం 10 గంటల నుంచి 2 గంటల వరకు ఆందోళన కొనసాగుతుందని వివరించారు. నెల్లిమర్ల, గుర్ల మండలాలకు చెందిన అన్ని శాఖల ఉద్యోగులు ఈ కార్యక్రమానికి హాజరు కావాలన్నారు. కార్యక్రమంలో ఆదిలక్ష్మి ఉన్నారు.

పీఎస్‌ఎస్ యూనిట్ కన్వీనర్‌గా కృష్ణారావు

పెన్షన్ సాధన సమితి నెల్లిమర్ల యూనిట్ కార్యవర్గానికి శుక్రవారం ఎన్నికైంది. ఈ కమిటీకి కన్వీనర్‌గా ఎస్‌వీఆర్ కృష్ణారావు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. సభ్యులుగా జి.పాపినాయుడు, కె.ఆదిలక్ష్మి, కె.ధనంజయరావు, పి.రామారావు, జి.నారాయణమ్మ, పి.సర్వేశ్వరరావు, టీవీఎస్‌పీ జోగారావు, పి.పైడిరాజు, యుటీఎఫ్ నుంచి ఎం.రామారావు, పీఆర్‌టీయూ నుంచి కేఎస్ఎస్ గణేష్, ఏపీటీఎఫ్ నుంచి యు.శ్రీనివాసరావు తదితరులు ఎన్నికయ్యారు.

10న స్పోర్ట్స్‌డే

కొత్తవలస రూరల్, జనవరి 5: గొల్లలపాలెం, కొండడాబాలు సమీపం జ్ఞానోదయ ఆర్‌సీఎం హైస్కూల్‌లో 10న వార్షిక స్పోర్ట్స్ డేను నిర్వహించనున్నట్లు కరస్పాండెంట్ పి.జీవన్‌బాబు, ప్రిన్సిపల్ లీసా శుక్రవారం ప్రకటనలో తెలిపారు. ఉదయం నుంచి వివిధ క్రీడా పోటీలు, సాంస్కృతిక కార్యక్రమాలు ఉంటాయన్నారు. విశాఖకు చెందిన ది ఆర్చ్‌బిషప్ డాక్టర్ మళ్ళవరపు ప్రకాశ్ తదితరులు ముఖ్యఅతిథులుగా హాజరవుతారని పేర్కొన్నారు.

ఆండ్రాయిడ్ సెల్ సాఫ్ట్‌వేర్‌పై శిక్షణ

కొత్తవలస, జనవరి 5: నరపాంలోని కోస్టల్ ఇంజినీరింగ్ కళాశాలకు చెందిన బీటెక్ కంప్యూటర్ సైన్స్ విద్యార్థులకు ఏపీఎస్‌ఎస్‌డీసీ ఆధ్వర్యంలో ఆండ్రాయడ్ సెల్ సాఫ్ట్‌వేర్‌పై ఆరు రోజుల పాటు శిక్షణ తరగతులను నిర్వహించనున్నట్టు కళాశాల ప్రిన్సిపాల్ వీఆర్‌కే నరసింహారాజు తెలిపారు. ఎంఐటీ యాప్ ఇన్‌వెంటర్ అండ్ రాపటర్ శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్టు పేర్కొన్నారు. కార్యక్రమంలో ఏపీఎస్‌ఎస్‌డీసీ ప్రతినిధులు సీహెచ్ రమేష్, ఎన్.సుబ్బారెడ్డి పాల్గొంటారని తెలిపారు.

ఆదర్శ పాఠశాల ప్రవేశ ప్రకటన విడుదల

కొత్తవలస, జనవరి 5: కొత్తవలస పంచాయతీ అర్దానపాలెంలోని ఆదర్శ పాఠశాలలో ఆరో తరగతి ప్రవేశాల కోసం ప్రభుత్వం నోటిఫికేషన్ జారీ చేసిందని ప్రిన్సిపాల్ పార్వతి తెలిపారు. ఆసక్తి గల విద్యార్థులు ఫిబ్రవరి 16లోగా ప్రవేశ పరీక్షకు సంబంధించిన ఫీజు చెల్లించాల్సి ఉంటుందన్నారు. ఇందుకు సంబంధించిన ఫీజు ఈనెల 10నుంచి చెల్లించుకో వచ్చునని సూచించారు. ప్రవేశ పరీక్ష ఏప్రిల్ 8న స్కూల్‌లో నిర్వహించడం జరుగు తుందన్నారు. ఇందుకు సంబంధించిన వివరాలకు పాఠశాలను సంప్రదించాలన్నారు.


మంత్రులతో సభా వేదిక వద్దకు వస్తున్న ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు


చిన్నారులను అభినందిస్తున్న ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు


ముఖ్యమంత్రికి పుష్పగుచ్చం అందిస్తున్న కలెక్టర్ వివేక్‌యాదవ్


డ్వాక్రా మహిళలకు చెక్కులు పంపిణీ


వీణను బహూకరిస్తున్న తూముల భాస్కరరావు దంపతులు


సీఎంకు నాగలి బహూకరిస్తున్న యువత


ముఖ్యమంత్రి రాక కోసం ఎదురు చూస్తున్న మంత్రులు సుజయ్, గంటా

బొబ్బిలిలో.. చంద్రహాసం..

- ఉత్సాహంగా సాగిన 'జన్మభూమి-మా ఊరు'
- అడుగడుగునా ముఖ్యమంత్రికి నీరాజనం
- అశేషంగా తరలివచ్చిన ప్రజానీకం
- ఆకట్టుకున్న సాంస్కృతిక ప్రదర్శనలు


సభలో పాల్గొన్న ప్రజలు


స్వచ్ఛఆంధ్రా బెలూన్ ప్రదర్శన




ప్రత్యూష, హర్షిణిలను అభినందిస్తున్న ముఖ్యమంత్రి చంద్రబాబు


వేదికపై మాట్లాడుతున్న ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు


ఆకట్టుకున్న విద్యార్థుల వేషధారణ


సీసీ కెమెరాతో పోలీసు నిఘా


ముఖ్యమంత్రి చంద్రబాబుకు కత్తి బహూకరిస్తున్న దృశ్యం


సీఎంతో గద్దె బాబూరావు

సీఎంకు ఘనస్వాగతం

సీతానగరం, జనవరి 5: జన్మభూమి-మా ఊరు కార్యక్రమంలో భాగంగా శుక్రవారం బొబ్బిలి విచ్చేసిన ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడుకు జిల్లా మంత్రులు, నాయకులు ఘన స్వాగతం పలికారు. గ్రోత్‌సెంటర్ వద్ద ఏర్పాటు చేసిన హెలీప్యాడ్ వద్దకు వీరంతా ముందుగా చేరుకున్నారు. జిల్లా ఇన్‌చార్జి మంత్రి గంటా శ్రీనివాస్, జిల్లాకు చెందిన మంత్రి సుజయ్ కృష్ణ రంగారావు, జడ్పీ ఛైర్‌పర్సన్ స్వాతీరాణి, టీడీపీ జిల్లా అధ్యక్షుడు ఎం.చిన్నంనాయుడు, పార్టీ జిల్లా నాయకులు తదితరులు సీఎం వద్దకు వెళ్లి పుష్పగుచ్ఛాలతో స్వాగతం పలికారు. హెలీప్యాడ్ నుంచి సభా ప్రాంగణానికి సుమారు రెండు కిలోమీటర్ల దారి పొడవునా ప్రజలు సీఎం రాకను తిలకించారు.


ముఖ్యమంత్రి వెంట మంత్రులు, కలెక్టర్


చంద్రన్న సంక్రాంతి కానుకల పంపిణీ


సీఎంకు జ్ఞాపిక అందిస్తున్న హిజ్రాలు


సీఎంకు అభినందనలు తెలుపుతూ ప్లకార్డులు

స్టాల్స్ ప్రదర్శన

బొబ్బిలి రూరల్, జనవరి 5: సభావేదిక సమీపంలో విద్యాశాఖ, స్వచ్ఛభారత్, ఉపాధిహామీ, సాధికార మిత్ర, ప్రాథమిక రంగ మిషన్, ఎన్‌టీఆర్ వైద్యసేవ, సంక్షేమశాఖ ప్రణాళిక, గ్రామనీటి సరఫరా తదితర శాఖల అధికారులు సుమారు 13 స్టాల్స్‌ను ఏర్పాటు చేశారు. వీటిని ముఖ్యమంత్రి పరిశీలించకపోవడంతో అధికారులు నిరుత్సాహపడ్డారు.

పోలీసుల అత్యుత్సాహం : కలెక్టర్ వివేక్‌యాదవ్, ఎస్పీ పాల్‌రాజ్, జిల్లా అధికారుల సమీక్ష సమావేశంలో 25వేల మంది మహిళలు, రైతులు, అంగన్‌వాడీ కార్యకర్తలు హాజరు పరచాలని స్పష్టమైన ఆదేశాలు ఉన్నా వారిని రానీయకుండా పోలీసులు అడ్డుకున్నారు. దీనితో జనాలు వెనుతిరిగి వెళ్లిపోయారు. స్వయాన ఎస్పీ జారీ చేసిన పాసులున్నా కొంతమంది విలేఖరులను పోలీసులు అడ్డుకోవడంపై నిరసన తెలిపారు.



ఆకట్టుకున్న సాంస్కృతిక ప్రదర్శనలు

రామభద్రపురం, జనవరి 5 : 'జన్మభూమి-మా ఊరు' సభావేదిక వద్ద ఏర్పాటు చేసిన సాంస్కృతిక ప్రదర్శనలు ఆకట్టుకున్నాయి. రామభద్రపురం, బొబ్బిలి మండలాలకు చెందిన వివిధ పాఠశాలల విద్యార్థుల నృత్య ప్రదర్శన అబ్బురపరిచింది. బుర్రకథ, తప్పెటగుళ్లు, కోయిడాన్స్‌లు, థింసా నృత్యం అలరించాయి. ముఖ్యమంత్రి వేదిక వద్దకు వచ్చేవరకు సభికులను అలరింపజేశారు. కబడ్డీ, చదరంగం, పోటీలు నిర్వహించి విజేతలకు బహుమతులు అందించారు. సంక్రాంతి సంబరాలు వేదిక వద్ద నిర్వహిస్తున్నారు. స్టాల్స్ వద్ద సంక్రాంతి సంబరాల నిర్వహించారు. రంగవల్లులు వేసి గొబ్బెమ్మలు, గంగిరెద్దు, హరిదాసు సంకీర్తనలు ఆకట్టుకున్నాయి. ఎడ్లబళ్లను అందంగా తీర్చిదిద్దారు.


విద్యార్థినుల సాంస్కృతిక ప్రదర్శన


వేదికపై ప్రజాప్రతినిధులు గుమ్మిడి సంధ్యారాణి, కిమిడి మృణాళిని, అచ్యుతవల్లి, నన్నపనేని రాజకుమారి, ద్వారపురెడ్డి జగదీష్, సుజయ్ కృష్ణ రంగారావు, శోభా హైమావతి, గాదె శ్రీనివాసుల నాయుడు, పతివాడ నారాయణస్వామి నాయుడు






సీఎంతో ముఖాముఖిలో మాట్లాడుతున్న విద్యార్థినులు చాందిని, ప్రత్యూష


థింసా నృత్యం చేస్తున్న గిరిజన కళాకారులు


సంక్రాంతి సంబరాల్లో భాగంగా ఏర్పాటు చేసిన రంగవల్లులు, హరిదాసు


మాట్లాడుతున్న చంద్రన్న బీమా లబ్ధిదారు పూర్ణ

[redacted] సంక్షిప్తం

జిల్లా స్థాయి వ్యాసరచన పోటీల విజేతలు వీరే

దాసన్నపేట, జనవరి5: ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న జన్మభూమి-కార్యక్రమంపై ఎలయన్సు క్లబ్ ఇంటర్నేషనల్ డిస్ట్రిక్ట్ 105 ఆధ్వర్యంలో ఇటీవల జిల్లాస్థాయి వ్యాసరచన పోటీల విజేతల వివరాలను శుక్రవారం ఉదయం క్లబ్ వైస్ గవర్నర్ సముద్రాల గురుప్రసాద్ ప్రకటించారు. విజేతలకు 8వతేదీ ఉదయం 10గంటలకు ఉడాకాలనీ లోని గురజాడ పాఠశాలలో బహుమతి ప్రదానం చేస్తామని తెలిపారు. 7వ తరగతి విభాగంలో ప్రథమ స్థానాన్ని తోటపాలెం గాయత్రి స్కూల్‌కు చెందిన ఎ.నందిని, ద్వితీయ స్థానాలను గురజాడ పాఠశాలకు చెందిన వి.నితీష్, కె.పూజిత, 8వ తరగతి విభాగంలో ప్రథమ స్థానాన్ని మెంటాడ మండలం ఎపిమోడల్ స్కూల్‌కు చెందిన ఎం.చంద్రుప్రసన్నకుమార్, 9వ తరగతి విభాగంలో ప్రథమ స్థానాన్ని రామభద్రాపురం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు చెందిన ధనుకొండ శేషగిరి, ద్వితీయ స్థానాన్ని గురజాడ స్కూల్‌కు చెందిన జి.వాహిని, తృతీయ స్థానాన్ని తోటపాలెం గాయత్రి స్కూల్‌కు చెందిన కె.భావన, 10వ తరగతి విభాగంలో ప్రథమ స్థానాన్ని గురజాడ స్కూల్‌కు చెందిన టి.జయశ్రీ, ద్వితీయ స్థానాన్ని శారదా విద్యాపీఠ్‌కు చెందిన తనియా సింగ్, తృతీయ స్థానాన్ని మెంటాడ మండలం ఏపీ మోడల్ స్కూల్ విద్యార్థి ఈ.సూర్య కైవసం చేసుకున్నారు.

నేడు టీటీడీసీలో జాబ్‌మేళా

విజయనగరం (ఆంధ్రజ్యోతి), జనవరి 5: బిగ్‌బజార్‌లో వివిధ శాఖల్లో పని చేయుటకు శనివారం వీటీ అగ్రహారంలోని టీటీడీసీ మహిళా ప్రాంగణంలో జాబ్‌మేళా నిర్వహించనున్నారు. ఆసక్తి ఉన్న వారు ఆరోజు విద్యార్హత ధ్రువపత్రాలతో హాజరుకావాలని డీఆర్‌డీఏ పీడీ సుబ్బారావు శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. బిగ్‌బజార్‌లో పనిచేసేందుకు 40 మంది పురుషులు, 10 మహిళలు అవసరం ఉందన్నారు. ఈ అవకాశాన్ని నిరుద్యోగులు సద్వినియోగం చేసుకోవాలని ఆయన పేర్కొన్నారు.

నేటి నుంచి ధనుర్విద్యపై శిక్షణ

విజయనగరం రూరల్,జనవరి 5: విజయనగరం మండలంలోని రామనారాయణం ప్రాంగణంలో శనివారం నుంచి ధనుర్విద్యపై విద్యార్థులకు శిక్షణ ఇవ్వనున్నామని ఎన్‌సీఎస్ చారిట్రబుల్ ట్రస్ట్ అధినేత నారాయణం శ్రీనివాస్ తెలిపారు. శుక్రవారం ఎన్‌సీఎస్ ఐనాక్స్‌లో ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో ఆయన శిక్షణకు సంబంధించిన కరపత్రాన్ని ఆవిష్కరించి మాట్లాడారు. ప్రతి రోజూ ఉదయం 6నుంచి 8గంటల వరకూ, సాయంత్రం 5 నుంచి 8గంటల వరకు శిక్షణ ఉంటుందన్నారు. ఈశిక్షణను కోరుకొండ సైనిక పాఠశాల ప్రిన్సిపాల్ రుద్రాక్షఅత్రి ప్రారంభిస్తారని తెలిపారు. ఆసక్తిగలవారు శిక్షణకు హాజరుకావాలని కోరారు. సమావేశంలో ట్రస్టు సభ్యులు పాల్గొన్నారు.

నేడు బీఎల్ఎన్ సంస్మరణ సభ

విజయనగరంటౌన్, జనవరి 5: న్యాయ సలహాదారు బీఎల్ నర్సింగరావు (బీఎల్ఎన్) సంస్మరణ సభ విజయనగరంలోని మారుతీహోటల్ శనివారం ఉదయం 11గంటలకు నిర్వహించనున్నట్టు నిర్వాహకులు ఒక ప్రకటనలో తెలిపారు. అభిమానులు, మిత్రులు ఈ కార్యక్రమంలో పాల్గొనాలని పిలుపునిచ్చారు.

డాక్టర్ అవుతా!

- ముఖ్యమంత్రి చంద్రబాబుకు చెప్పిన విద్యార్థిని
- చాందిని పేరున రూ.50వేలు ఫిక్స్‌డ్ డిపాజిట్
- జన్మభూమి సభలో విద్యార్థులతో సీఎం ముఖాముఖి


మాట్లాడుతున్న చాందిని


ఆసక్తిగా వింటున్న ముఖ్యమంత్రి

బొబ్బిలి, జనవరి 5: గిరిజన కుటుంబాల దీనస్థితిపై కొమరాడ మండలం జి.సిగడాంకు చెందిన గిరిజన విద్యార్థిని చాందిని జన్మభూమి సభలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకు దీనయ్య, రాజయ్య కథను వివరించింది. దీనికి ఆయన స్పందిస్తూ నువ్వు ఏం కావాలనుకుంటున్నావని ప్రశ్నించారు. తాను డాక్టర్ కావాలని అనుకుంటున్నానని చాందిని చెప్పింది. అక్కడికక్కడే ముఖ్యమంత్రి చాందిని పేరిట రూ.50 వేలు ఫిక్స్‌డ్ డిపాజిట్ చేస్తానని సభాముఖంగా ప్రకటించడమే గాకుండా కలెక్టర్ వివేక్ యాదవ్‌ను పిలిచి ఆదేశాలు జారీ చేశారు. ఐదో విడత జన్మభూమి కార్యక్రమంలో భాగంగా విద్యావికాసం అనే అంశంపై బొబ్బిలిలో రాజా కళాశాల మైదానంలో శుక్రవారం గ్రామ సభ నిర్వహించారు. ఇదేవేదికపై ముఖ్యమంత్రి చంద్రబాబుతో వివిధ పాఠశాలకు చెందిన విద్యార్థులు ముఖాముఖి అయ్యారు. విద్యార్థిని చాందిని మాట్లాడుతూ గిరిజనవిద్య వికాసం కోసం చంద్రబాబునాయుడు ఎస్టీలకు ప్రత్యేకమైన పథకాలు ప్రవేశపెట్టారని దీని ద్వారా మారుమూల గిరిజన పల్లెల్లో ఉన్న విద్యార్థులు చదువుకోవడానికి వీలుపడుతుందన్నారు. గిరిజన విద్యార్థులు ఉన్నత చదువులు చదివేందుకు, విదేశాలకు చదువు కోసం వెళ్లేందుకు రూ.10 లక్షలు ఆర్థికసాయం అందిస్తుండడం అభినందనీయమన్నారు.


విద్యార్థినిని శాలువా కప్పి సన్మానిస్తున్న ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు

సాంకేతిక పరిజ్ఞానానికి పెద్దపీట

రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు సాంకేతిక పరిజ్ఞానానికి పెద్దపీట వేస్తున్నారని దీని కారణంగా విద్యార్థులు సాంకేతిక రంగంలో ముందుంటున్నారని బొబ్బిలి మండలం పెంట గ్రామంలో జడ్పీ పాఠశాల్లో చదువుతున్న విద్యార్థి సీహెచ్ పవన్ తెలిపారు. సాంకేతిక పరిజ్ఞానం పెరగడంతో పాటు డిజిటల్ తరగతులు ఎంతగానో ఉపయోగపడుతున్నాయన్నారు. వనం మనం పేరుతో చెట్టు నాటడం, వనాలు పెంచడం, ఓడీఎఫ్ గ్రామాలు ప్రకటించి అమలు చేయడం వల్ల గ్రామాలు శుభ్రంగా ఉంటున్నాయని చెప్పారు. చంద్రబాబుకు నేటితరం విద్యార్థి లోకం రుణపడి ఉంటుందన్నారు. దీనిపై చంద్రబాబునాయుడు స్పందిస్తూ విద్యార్థినిని అభినందించి తనకు జిల్లా కలెక్టర్ అందజేసిన పూలమొక్కను విద్యార్థికి అందజేసి శాలువాతో సన్మానించారు.

బాలికా విద్య భేష్



అలాగే బొబ్బిలికి చెందిన విద్యార్థిని ప్రత్యూష మాట్లాడుతూ ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు బాలికా విద్య కోసం చేపడుతున్న పథకాలు బాగున్నాయని తెలిపింది. బడికిపోదాం పథకం పేరుతో సైకిళ్లు ఇవ్వడంతో నిర్ణీత సమయానికి పాఠశాలకు చేరుకోగలుగుతున్నామని పేర్కొంది. ఆకతాయిల నుంచి తమను తాము రక్షించుకునేందుకు వీలుగా తైక్వాండో శిక్షణ ఇవ్వడంతో నిర్భయంగా ఉంటున్నామని తెలిపింది. పాఠశాలల్లో మరుగుదొడ్లు నిర్మించడంతో బాలికల ఆత్మగౌరవం పెరిగిందని చెప్పింది. బాలిక మాటలకు మంత్రముగ్ధుడైన ముఖ్యమంత్రి బాలికను అభినందిస్తూ శాలువ్వా కప్పి సన్మానించారు.

ఆకట్టుకున్న చిన్నారి హర్షిణి ప్రసంగం



బొబ్బిలి పురపాలక సంఘంలోని గొల్లపల్లి శ్రీ వెంకటేశ్వర ప్రాథమిక పాఠశాలలో ఇంగ్లీషు మీడియంలో 1వ తరగతి చదువుతున్న హర్షిణి ఇంగ్లీషులో మాట్లాడం, దేశ ప్రధాని 2014లో స్వచ్ఛభారత్ ప్రకటించారని ఆ తరువాత రాష్ట్రంలో చంద్రబాబు ఓడీఎఫ్ గ్రామాలు ప్రకటించారని ఇది ఎంతగానో ఉపయోగపడుతుందని హర్షిణి తెలిపింది. చిన్నారి ప్రసంగం చంద్రబాబును ఆకటుకుంది. 1వ తరగతి చదువుతున్న సమయంలో లక్ష్యాలను ఏర్పాటు చేసుకోవడం అభినందనీయమని అంటూ హర్షిణీకి కూడా రూ.50 వేలు పిక్స్‌డ్ డిపాజిట్ చేస్తున్నట్లు వేదికపై ముఖ్యమంత్రి ప్రకటించారు.

కొఠియా గ్రామస్థుల్లో నమ్మకం కలిగించండి

- సాలూరు ఎమ్మెల్యే రాజన్నదొర
- మావోయిస్టు ప్రభావిత గ్రామాల్లో రచ్చబండ

సాలూరు రూరల్, జనవరి 5: కొఠియా గ్రూప్ గ్రామాల గిరి శిఖర గిరిజనుల్లో ఏపీ ప్రభుత్వంపై నమ్మకం కలిగించడానికి చర్యలు తీసుకోవాలని సాలూరు ఎమ్మెల్యే రాజన్నదొర పిలుపునిచ్చారు. శుక్రవారం ఏవోబీలో కొఠియా గ్రూప్ గ్రామాల్లో వైసీపీ మండల అధ్యక్షుడు సువ్వాడ రమణ ఆధ్వర్యంలో రచ్చబండ కార్యక్రమం నిర్వహించారు. మావో ప్రభావిత గ్రామాల్లో ఎమ్మెల్యే పీడిక రాజన్నదొర పర్యటిస్తూ గిరిజనుల సమస్యలను తెలుసుకున్నారు. ధూళిభద్ర నుంచి కురిడిభద్ర వరకు ఆయన పర్యటించారు. ఈ సందర్భంగా ఒడిశా ప్రభుత్వం సంక్షేమ పథకాలు అందిస్తుండగా ఏపీ ప్రభుత్వం రేషన్‌కార్డులు సైతం అందించడం లేదని గిరిజనులు వాపోయినట్టు తెలిపారు. వారిపై ఏపీ ప్రభుత్వం సవతితల్లి ప్రేమను కనబర్చుతున్నదన్నారు. కనీసం వారిని ఓటర్ల లిస్ట్‌లో చేర్చడం లేదన్నారు. ప్రమాదాల వల్ల మరణించిన గిరిజన కుటుంబాలకు రేషన్‌కార్డు, ఆధార్‌కార్డులు లేకపోవడంతో చంద్రన్న బీమాకు నోచుకోలేకపోతున్నారని తెలిపారు. కొఠియా గ్రూప్ గిరిజనులు ఏపీ ప్రభుత్వంపై విశ్వాసం కలిగించడానికి తక్షణమే కార్యాచరణ చేయాలన్నారు. పార్టీ కార్యక్రమానికి వెళ్లిన తాను రాజకీయం చేయడానికి మాట్లాడడం లేదన్నారు. ఏపీ సార్వభౌమ ప్రాంతం పరాయి రాష్ట్రానికి వెళ్లడానికి అడ్డుకునే నవ్యాంధ్రవాసిగా తపిస్తున్నానన్నారు. కార్యక్రమంలో వైసీపీ మహిళా జిల్లా అధ్యక్షురాలు రెడ్డి పద్మావతి, జిల్లా కార్యదర్శి దండి శ్రీనివాసరావు, గెమ్మెల బీసు తదితరులు పాల్గొన్నారు. కొఠియా గ్రూప్ గ్రామాల్లో పర్యటించిన ఎమ్మెల్యే రాజన్నదొర బృందానికి ప్రతీ గ్రామంలోను అపూర్వస్వాగతం లభించింది. ధూళిభద్రలో థింసా నృత్యాలతో ఆయనకు స్వాగతం పలికారు. సమస్యలపై వినతిపత్రాలు అందజేశారు.


ధూళిభద్రలో థింసా నృత్యంతో ఎమ్మెల్యేను స్వాగతం పలుకుతున్న గిరిజనులు

అభివృద్ధి పథకాలకు శంకుస్థాపన

బొబ్బిలి రూరల్, జనవరి 5: రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు శుక్రవారం బొబ్బిలిలో జన్మభూమి మా ఊరు కార్యక్రమంలో భాగంగా పలు అభివృద్ధి కార్యక్రమాలకు శ్రీకారం చుట్టారు. ఇందులో భాగంగా ప్రధాని ఆవాస యోజన, ఎన్టీఆర్ ఇళ్లు కింద రూ. 260.77 కోట్లతో 2481 ఇళ్ల నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అర్హులైన పేదలందరికీ గృహనిర్మాణాలు చేస్తామన్నారు. పేదలకు సొంతిళ్లు కల నెరవేరుస్తామని తెలిపారు. ప్రజలు ప్రభుత్వం అందిస్తున్న పథకాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈయన వెంట మంత్రి రంగారావు, మున్సిపల్ చైర్‌పర్సన్ తూముల అచ్యుతవల్లి, తదితరులు పాల్గొన్నారు.

చీపుర్ల తయారీతో మహిళల అభివృద్ధి

- నాబార్డు ఏజీఎం హరీష్

పాచిపెంట, జనవరి 5: కొండ చీపుర్ల తయారీతో మహిళలు ఆర్థికంగా అభివృద్ది చెందుతారని నాబార్డు ఏజీఎం హరీష్ తెలిపారు. పాచిపెంట మండలంలోని మడవలస గ్రామంలో ఆశ్ర స్వచ్ఛంధ సంస్థ ఆధ్వర్యంలో కొండచీపుర్ల తయారీపై మహిళలకు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. చిన్నతరహా పరిశ్రమలతో స్వయం ఉపాధికి అవకాశం కల్పిస్తుందన్నారు. మడవలసలో 30మంది మహిళలను ఎంపిక చేసి శిక్షణ ఇస్తున్నామన్నారు. ఆరు రోజులు కొండచీపుర్ల తయారీపై శిక్షణ ఇస్తూ అవగాహన కల్పిస్తామని ఆశ్ర స్వచ్ఛంధ సంస్థ ప్రతినిధి రామకృష్ణ తెలిపారు. కొండ చీపుర్లు అందంగా, ఆకర్షణీయంగా తయారు చేయుటకు అవగాహన కల్పిస్తున్నామని తెలిపారు. అలాగే మార్కెటింగ్ సదుపాయం కూడా అందజేస్తామని చెప్పారు. కార్యక్రమంలో ఆశ్ర సంస్థ సిబ్బంది సూర్యనారాయణ, మహిళా సంఘ సభ్యులు పాల్గొన్నారు.


మాట్లాడుతున్న నాబార్డు ఏజీఎం హరీష్

What is myopia?



N. Sunilkumar
Senior Faculty

Sr. Inter **PHYSICS**

RAY OPTICS

VERY SHORT ANSWER QUESTIONS

1. Define focal length and radius of curvature of a concave lens.

Ans: Focal length of a concave lens is the distance between optical centre and principal focus of the lens.
Radius of curvature of a concave lens is the radius of the sphere from which the lens is cut.

2. What are the laws of reflection through curved mirrors?

Ans: **Laws of reflection:**
1. The angle of reflection is equal to the angle of incidence.
2. The incident ray, reflected ray and the normal to the reflecting surface at the point of incidence lie in the same plane.

3. Define 'power' of a convex lens. What is its unit?

Ans: The power of a convex lens is defined as the tangent of the angle by which a lens converges a beam of light falling at unit distance from the optical centre. It is reciprocal of focal length $P = \frac{1}{f}$

SI unit of power of lens is dioptre (D).

4. What is dispersion? Which composite colour gets relatively more dispersed?

Ans: The phenomenon of splitting of white light into its constituent colours is known as dispersion.
Violet colour is relatively more dispersed.

5. What is myopia? How can it be corrected?

Ans: When the light from a distant object get converged at a point infront of retina then the distant object is not clearly visible. This defect is called myopia or short-sightedness.
Myopia is corrected by using spectacles having divergent lens (concave lens)
(or)
If the image of a distant object is focussed before the retina then it can not be seen clearly. This defect of eye is called myopia.

6. What is hypermetropia? How can it be corrected?


Ans: When the image of near object is formed behind the retina then near objects are not clearly visible. This defect of eye is called hypermetropia. Hypermetropia can be corrected by using spectacles having convergent lens.

SHORT ANSWER QUESTIONS

7. Define critical angle. Explain total internal reflection using a neat diagram.

Ans: The angle of incidence corresponding to an angle of refraction of 90^0 is called critical angle. i.e for a given pair of media.

When light travelling from denser medium towards rarer medium is incident on the interface of two media at an angle greater than critical angle it is totally reflected back into denser medium. This phenomenon is called total internal reflection.



Explanation:

When light ray enters from denser medium to a rarer medium it bends away from normal as shown by the ray AO_1B.

The incident ray AO_1 is partially reflected (O_1C) and partially refracted (O_1B). Here angle of refraction 'r' is greater than angle of incidence (i).


As the angle of incidence increases the angle of refraction also increases and finally bacomes $\frac{\pi}{2}$ as shown for ray AO_3. Here refracted ray AO_3D grazes the interface.

Now, if the angle of incidence is further increased as shown for ray AO_4 the refraction is not possible and the incident ray is totally reflected back into denser medium which is called total internal reflection.


8. With a neat labelled diagram explain the formation of image in a simple microscope.

Ans: A simple microscope is a converging lens of small focal length.

In a simple microscope object is to be kept at a distance less than or equal to focal length of lens and eye is very close to lens. This forms an erect, magnified and virtual image between object and infinity.



When the object is at distance equal to focal length of the lens, the rays from the object after passing through the lens are parallel to each other. Hence image is formed at infinity as shown in figure (a)



When the object is at a distance less than focal length f of the lens, the rays after passing through the lens diverge away. When these diverging rays are produced back they meet between object and infinity i.e. image is formed between object and infinity (generally at near point) as shown in figure (b).


LONG ANSWER QUESTIONS

9. (a) Define snell's law. Using a neat labelled diagram derive an expression for the refractive index of the material of an equilateral prism.
(b) A ray of light, after passing through a medium, meets the surface separating the medium from air at an angle of 45^0 and is just not refracted. What is the refractive index of the medium?

Ans: **Snell's law:** The ratio of sine of angle of incidence (i) to the sine of angle of refraction (r) is a constant. This is called Snell's law.

$\frac{\sin i}{\sin r}$ = constant or $\frac{\sin i}{\sin r} = \mu_{21}$

Here, n_{21} is refractive index of second medium with respect to first medium which is a constant for a given pair of media and for a given wave length of light.



Expression for refractive index of material of prism:
Consider a triangle prism ABC
Let the angle of incidence and angle of refraction of first face AB are i and r_1
The angle of incidence at second face AC be r_2 and angle of refraction or angle of emergence be e.
Here, The angle between emergent ray RS and direction of incident ray PQ is called angle of deviation δ.
From quadrilateral AQNR
$\lfloor A + \lfloor QNR = 180^0$ ...(i) ($\because$ angles at vetices Q and R are right angles)
From triangle QNR, $r_1 + r_2 + \lfloor QNR = 180^0$ ...(ii)
from Eq. (i) and (ii), $r_1 + r_2 = A$ ...(iii)
As total deviation δ is external angle in triangle QMR
$\delta = (i - r_1) + (e - r_2)$
$\delta = i + e - A$ ...(iv)
From Eq.(iv) it is clear that angle of deviation depends upon angle of incidence.
From the graph between angle of incidence (i) and angle of deviation (δ) as shown in figure except for $i = e$ the ray will have same deviation for two values of i and e

At minimum deviation D_m the refracted ray inside the prism is parallel to base BC.
When $\delta = D_m$ we have $i = e$ and $r_1 = r_2$

$\therefore$ from Eq. (iii) $2r = A$ or $r = \frac{A}{2}$

from Eq. (iv) $D_m = 2i - A$ or $i = \frac{A + D_m}{2}$

The refractive index of prism material with respect to surroundings is

$$\mu_{21} = \frac{\mu_2}{\mu_1} = \frac{\sin i}{\sin r} = \frac{\sin\left(\frac{A+D_m}{2}\right)}{\sin\left(\frac{A}{2}\right)}$$

$$\therefore \mu_{21} = \frac{\sin\left(\frac{A+D_m}{2}\right)}{\sin\left(\frac{A}{2}\right)}$$


(b) Angle of incidence $i = 45^0$
angle of refraction $r = 90^0$
refractive index $n = ?$
As the ray of light is travelling from denser towards rarer (air) medium

$$\mu = \frac{\sin r}{\sin i} = \frac{\sin 90^0}{\sin 45^0} = \frac{1}{\left(\frac{1}{\sqrt{2}}\right)} = \sqrt{2} = 1.414$$

10. (a) Using a neat labelled diagram derive the mirror equation. Define linear magnification.
(b) An object is placd at 5cm from a convex lens of focal length 15cm. What is the position and nature of the image?

Ans. Mirror equation is the relation between object distance (u) image distance (v) and focal length (f)

$\frac{1}{v} + \frac{1}{u} = \frac{1}{f}$



Derivation: Consider a concave mirror MPN of focal length f
Let an object AB is kept on the principal axis at a distance 'u' from the pole 'P' of the mirror. Consider three rays from A as shown in figure.
The ray AM parallel to principal axis after reflection passes through focus F.
The ray ACN passing through centre of curvature retraces its path after reflection.
The ray AP incident at pole 'P' is reflected back following the laws of reflection.
Now the point A' where all these rays meet is in the image of point 'A'. In the same way the image of point B is at B'.
Here for the object AB image $A'B'$ is formed at a distance v from the pole.
For paraxial rays MP is almost a straight line perpendicular to CP.
From similar triangles $A'B'F$ and MPF

$\frac{B'A'}{PM} = \frac{B'F}{FP}$ or $\frac{B'A'}{BA} = \frac{B'F}{FP}$ ($\because PM = AB$) ...(i)

Also as $\lfloor APB = \lfloor A'PB'$ the triangles $A'B'P$ and ABP are also similar.

$\therefore \frac{B'A'}{BA} = \frac{B'P}{BP}$ ....(ii)

From Eq.(i) and (ii)

$\frac{B'F}{FP} = \frac{B'P}{BP}$ ....(iii)

But $B'F = B'P - FP$

$\therefore$ Eq. (iii) becomes. $\frac{B'P - FP}{FP} = \frac{B'P}{BP}$

Now taking the cartesian sign convention
$B'P = -v, FP = -f$ and $BP = -u$

$\frac{-v-(-f)}{-f} = \frac{-v}{-u}$ or $\frac{v}{f} - 1 = \frac{v}{u}$

$\frac{v}{f} = 1 + \frac{v}{u}$ $\therefore \frac{1}{f} = \frac{1}{v} + \frac{1}{u}$

This relation is mirror equation.

Linear magnification: Linear magnification is defined as the ratio of height of the image to height of the object.

$m = \frac{h'}{h} = -\frac{v}{u}$ (b) Object distance $u = -5cm$
focal length $f = 15cm$
image distance $v = ?$

from lens formula, $\frac{1}{v} - \frac{1}{u} = \frac{1}{f}$

$\frac{1}{v} + \frac{1}{5} = \frac{1}{15}$

$\frac{1}{v} = \frac{1}{15} - \frac{1}{5} = \frac{1-3}{15} = \frac{-2}{15}$ $\therefore v = -7.5cm$

Image is virtual.

సామవేదంలో 'సామ' అనే పదానికి సరైన అర్థం?

ప్రాచీన భారతదేశ చరిత్ర


1. ఆర్యులు భారతదేశంలో స్థిరపడిన సంవత్సరం?
ఎ) క్రీ.పూ.2000 బి) క్రీ.పూ.1750
సి) క్రీ.పూ.1500 డి) క్రీ.పూ.1000
2. ఆర్యులు భారతదేశంలో నివసించిన తొలి ప్రాంతానికి గల పేరు?
ఎ) గంగా యమున అంతర్వేది బి) ఎగువ సింధు
సి) హిమాలయాలు డి) సప్తసింధు
3. ఆర్యులు స్థానికంగా నివాసం ఏర్పరుకొన్న సింధు ప్రజలను ఏ పేరుతో వ్యవహరించేవారు?
ఎ) ద్రవిడులు బి) దస్యులు
సి) పాణీలు డి) దేశీయులు
4. ఆర్యులు ఆగమనం, వారి స్వస్థలాలకు సంబంధించి, రచయితల అభిప్రాయంలో సరైనది?
ఎ) ఆర్యులు జన్మస్థలం యురేషియా - మాక్స్‌ముల్లర్
బి) ఆర్యుల తొలి నివాసం పర్షియా - రోడ్స్
సి) ఆర్యులు టిబెట్ ప్రాంతవాసులు - దయానంద సరస్వతి డి) పైవన్నీ
5. ఆర్యులు ఆర్కిటిక్ ప్రాంతం నుంచి వలసవచ్చారని పేర్కొంటూ 'ద ఆర్కిటిక్ హోమ్ ఆఫ్ ఆర్యన్స్' గ్రంథాన్ని రచించింది?
ఎ) లాసెన్ బి) బాలగంగాధర్ తిలక్
సి) రాజారామ్మోహన్‌రాయ్ డి) ఎవరూ కాదు
6. ఆర్యుల గురించి, వారి ఇష్ట దైవాల గురించి తెలిపే భోగజ్‌కోయి శాసనాన్ని ఎక్కడ కనుగొన్నారు?
ఎ) టర్కీ బి) ఇరాన్ సి) ఇండోనేషియా డి) చైనా
7. ఆర్య సంస్కృతికి ప్రతీకమైన వేదాలను 'అపౌరుషేయాలు' అనడానికి కారణం?
ఎ) ప్రపంచంలో తొలి మత గ్రంథాలు కావడం
బి) వీటిని మానవులు సృష్టించలేదు
సి) ప్రాచీన కాలానికి చెంది ఉండటం డి) పైవన్నీ
8. కర్మ, భక్తి, యోగ, జ్ఞాన మార్గాలను గురించిన చర్చలు ఉన్న వేద భాగం?
ఎ) అరణ్యకాలు బి) బ్రాహ్మణాలు
సి) ఉపనిషత్తులు డి) ఏదీకాదు
9. భారత ఆధ్యాత్మిక చింతనకు మూలాధారాలు?
ఎ) ఉపనిషత్తులు బి) అరణ్యకాలు
సి) ఉపవేదాలు డి) బ్రాహ్మణాలు
10. ప్రపంచంలో అతి ప్రాచీన గ్రంథం?
ఎ) రుగ్వేదం బి) జెండ్ అవెస్తా
సి) ఓల్డ్ టెస్టమెంట్ డి) పంచ్‌జంగ్
11. రుగ్వేదానికి సంబంధించి కింది వాటిలో వాస్తవాన్ని గుర్తించండి?
ఎ) రుగ్వేదంలో మండలాలు 10
బి) రుగ్వేదంలో శ్లోకాలు 1028
సి) రుగ్వేదంలో 1028 సార్లు ప్రయోగించిన పదం 'ఓం'
డి) పైవన్నీ
12. పురుష సూక్తంలో చాతుర్వర్ణ వ్యవస్థను ప్రస్తావించిన వేదం?
ఎ) రుగ్వేదం బి) సామవేదం
సి) యజుర్వేదం డి) అధర్వణవేదం
13. రుగ్వేదంలో ప్రస్తావించిన జంతువు, ముఖ్యనదిని పేర్కొనండి?
ఎ) ఆవు - గంగానది బి) ఏనుగు - సింధునది
సి) పులి - గంగానది డి) సింహం - సరస్వతి
14. ఆంధ్రుల ప్రస్తావన ఉన్న ఐతరేయ బ్రాహ్మణం ఏ వేదంలో ఉంది?
ఎ) రుగ్వేదం బి) సామవేదం
సి) యజుర్వేదం డి) అధర్వణవేదం
15. సామవేదంలో 'సామ' అనే పదానికి సరైన అర్థం?
ఎ) సంగీతం బి) మధురం సి) గీతం డి) శ్రావ్యం
16. బ్రాహ్మణాల్లో పెద్దదైన శతపథ బ్రాహ్మణం ఏ వేదంలో ఉంది?
ఎ) రుగ్వేదం బి) యజుర్వేదం
సి) సామవేదం డి) అధర్వణవేదం
17. 'సత్యమేవ జయతే' అనే వాక్యం ఉన్న ముండోక ఉపనిషత్తు ఏ వేదంలో ఉంది?
ఎ) రుగ్వేదం బి) సామవేదం
సి) యజుర్వేదం డి) అధర్వణవేదం
18. కింది వాటిలో అధర్వణవేదానికి సంబంధించి వాస్తవం ఏది?
ఎ) ఆయుర్వేద వైద్యానికి నిలయం
బి) మంత్రాలు, వశీకరణ శక్తులకు నిలయం
సి) గణిత శాస్త్రానికి నిలయం డి) పైవన్నీ
19. కింది వాటిలో వేదాంగాలు, వాటి అంశాల సరిజత క్రమం.

1. కల్ప	ఎ. సక్రమ ఉచ్చారణ
2. శిక్ష	బి. సూత్రాలు
3. నిరుక్త	సి. స్వర ఉచ్చారణ
4. చందస్సు	డి. భాషోత్పత్తి
5. జ్యోతిష్యం	ఇ. భవిష్యత్ తరం

ఎ) ఎ, బి, సి, డి, ఇ బి) ఇ, డి, సి, బి, ఎ
సి) బి, ఎ, డి, సి, ఇ డి) ఎ, డి, సి, ఇ, బి
20. కింది వాటిలో ప్రాచీన కాలం నాటి నదులను నూతన పేర్లతో జతపరచండి.
ఎ) అస్కిణి - చీనాబ్ బి) సురూపి - సరస్వతి
సి) సుతుద్రి - సట్లెజ్ డి) పైవన్నీ
21. ఆర్యుల రాజ్యాలకు గల పేరు?
ఎ) నగర రాజ్యాలు బి) తెగల రాజ్యాలు
సి) ఉన్నత రాజ్యాలు డి) వలస రాజ్యాలు

పోటీ పరీక్షల ప్రత్యేకం
ఇండియన్ హిస్టరీ

22. ఆర్య తెగల మధ్య జరిగిన చారిత్రక యుద్ధం?
ఎ) దశరాజగణ యుద్ధం బి) తెగ రాజుల యుద్ధం
సి) కురుక్షేత్ర యుద్ధం డి) ఏదీకాదు
23. దశరాజగణ యుద్ధంలో విజయం సాధించిన భరత తెగ పాలకుడు?
ఎ) సుదాముడు బి) శత్రుఘ్నుడు సి) తక్షుడు
డి) భరతుడు
24. ఆర్యుల పరిపాలనలో వివిధ స్థాయిలను తెలిపే పాలన క్రమం.
ఎ) గ్రామ - విష్ - కుల - జన
బి) కుల - గ్రామ - విస్ - జన
సి) జన - కుల - విష్ - గ్రామ
డి) విస్ - గ్రామ - కుల - జన
25. ఆర్యుల కాలంలో సభ, సమితుల కర్తవ్యం?
ఎ) పన్నుల వసూళ్లు బి) సలహా సంస్థలు
సి) శాసన సంస్థలు
డి) గ్రామ పాలన సంస్థలు
26. రుగ్వేదం కాలంలో అత్యంత ప్రాముఖ్యం పొందిన ప్రభుత్వ ఉద్యోగి?
ఎ) సేనాని బి) యువరాజు
సి) పురోహితుడు డి) గ్రామణి
27. ఆర్యుల కాలంలో ప్రజాస్వామ్య విధానానికి నిదర్శనంగా నిలిచే లక్షణం?
ఎ) గ్రామ పాలన బి) రాజును ఎన్నుకోవడం
సి) స్త్రీలకు ఉన్నత అవకాశాలు ఇవ్వడం
డి) కుల వ్యవస్థ లేకపోవడం
28. తెగలోని ప్రజలందరికీ సభ్యత్వం కలిగి, రాజన్‌ను ఎన్నుకొనే సంస్థ?
ఎ) సభ బి) సమితి
సి) విదాత డి) గణ
29. రుగ్వేద ఆర్యుల ప్రధాన వృత్తి?
ఎ) వస్త్రంగం బి) వ్యవసాయం
సి) పశుపోషణ డి) వాణిజ్యం
30. పశువుల మందల కోసం ఆర్య తెగల మధ్య జరిగే యుద్ధాలు?
ఎ) పాణీలు బి) గోవిష్టులు సి) గవిష్టి డి) గణాలు
31. ఆర్యులకాలంలో పరిపాలన అధికారులు, విధులకు సంబంధించి సరైనది?
ఎ) గూడచారి - స్పాస బి) రక్షక భటుడు - జీవగృభ
సి) పచ్చిక మైదానాల పర్యవేక్షకుడు - వ్రజపతి
డి) పైవన్నీ
32. ఆర్యుల కాలంలో సోమ, సుర అనేవి?
ఎ) గ్రామసభలు బి) రెవెన్యూ డివిజన్లు
సి) మత్తు పానీయాలు డి) న్యాయస్థానాలు
33. రుగ్వేద ప్రజలు తమ రక్షణ కోసం రాజుకు చెల్లించే పన్ను?
ఎ) బలి బి) భాగ సి) సుల్క డి) పైవన్నీ
34. రుగ్వేద కాల యుద్ధాల్లో తరచూ వాడే పదం 'పురచరిష్ను' అంటే?
ఎ) పదాతి దళాలు బి) రథాల వరుసలు
సి) అశ్విక దళాలు డి) కదిలే కోటలు
35. ఆర్యుల కాలంలో విశ్వవర, లోపాముద్ర, గార్గి, ఘోష అనేవారు?
ఎ) వేద పండితులు బి) మహిళా విద్వాంసులు
సి) మహిళా పాలకులు డి) రాజు బంధువులు
36. ఆర్యులు ఎక్కువగా ధరించే వస్త్రాలు?
ఎ) పట్టు వస్త్రాలు బి) నూలు వస్త్రాలు
సి) ఉన్ని వస్త్రాలు డి) పైవన్నీ
37. ఆర్యుల ఆభరణంగా, ప్రామాణిక ద్రవ్యంగా చెలామణి అయినది?
ఎ) నిష్కం బి) శతమానం సి) కర్షాపణం డి) సువర్ణం
38. ఆర్యులు గుర్రాలను ఎక్కువగా ఏ కార్యక్రమాలకు ఉపయోగించారు?
ఎ) వ్యవసాయం బి) యుద్ధాలు
సి) రథ పందేలు డి) రవాణా
39. ఆర్యులకు సంబంధించి వస, అభివస, నివి అనేవి దేనికి సంబంధించినవి?
ఎ) వస్త్రాలు బి) ఆహార పదార్థాలు
సి) పన్నులు డి) నాణేలు
40. ఆర్యుల ప్రధాన ఆరాధ్య దైవం?
ఎ) ఇంద్రుడు బి) బ్రహ్మ
సి) మహేశ్వరుడు డి) శ్రీరాముడు
41. రుగ్వేద ఆర్యులు ఇంద్రుడిని ఏ పేరుతో పూజించేవారు?
ఎ) విజయుడు బి) పురందరుడు
సి) వజ్రాయుధుడు డి) సురరాజు
42. సర్వాంతర్యామిగా, నీతి పాలకుడిగా ఆర్యులు ఏ దేవుణ్ని ఆరాధించారు?
ఎ) ఇంద్రుడు బి) వరుణుడు
సి) అశ్విని దేవతలు డి) అగ్ని
43. ఆర్యులు మధ్యవర్తి, పథకృత అనే పేర్లతో ఆరాధించే దైవం?
ఎ) ఇంద్రుడు బి) వరుణుడు సి) అగ్ని డి) సోముడు
44. నార్డిక్ జాతికి చెందిన ఆర్యులు అనుసరించిన మతాన్ని 'హెనోథియిజం' అంటారు. దాని అర్థం?
ఎ) ప్రకృతి ఆరాధన బి) దేవుడు సర్వాంతర్యామి
సి) అన్ని మతాలు ఒక్కటే
సి) దేవుడు ఒక్కడే, రూపాలు వేరు
45. రాజకీయ అంశాల్లో రుగ్వేద, మలివేద కాలాల మధ్య తేడాల్లో సరైనది.
ఎ) రాజన్ విరాట్, సామ్రాట్ బిరుదులు ధరించారు
బి) సభ, సమితుల ప్రాధాన్యం కోల్పోయాయి
సి) మహిళల స్వేచ్ఛ అడుగంటింది డి) పైవన్నీ
46. పురోహితుడికి వధువును కానుకగా ఇవ్వడాన్ని ఏ వివాహంగా పరిగణిస్తారు?
ఎ) ఆర్ష వివాహం
బి) దైవ వివాహం
సి) బ్రహ్మ వివాహం
డి) ప్రజాపత్య వివాహం



ఎస్.రాజా చక్రధర్
సీనియర్ ఫ్యాకల్టీ

47. వరకట్నం, కన్యాశుల్కం లేకుండా జరిగే వివాహాలను ఆర్యుల కాలంలో ఏమని పిలిచారు?
ఎ) ఆర్ష వివాహం
బి) అసుర వివాహం
సి) ప్రజాపత్య వివాహం
డి) బ్రహ్మ వివాహం
48. భారతదేశంలో క్రీ.పూ. 1000లో ఇనుమును కనుగొన్న ప్రాంతం?
ఎ) గాంధార బి) తక్షశిల సి) వారణాసి డి) గిరివ్రజం
49. మలివేద కాలంలో విధులు నిర్వహించే ఉద్యోగుల్లో సరైనది.
ఎ) సంగ్రాహిత - కోశాధికారి
బి) భాగదుఘ - పన్నుల వసూళ్లు
సి) అక్షవహ - జూదగృహ పర్యవేక్షణ డి) పైవన్నీ
50. భారతీయ సంస్కృతిని ప్రతిబింబించే గ్రంథాలు వాటి సంఖ్యను తెలిపే సరైన క్రమం?
ఎ) వేదాలు 4, ఉపవేదాలు 4, ఉపనిషత్తులు 108, పురాణాలు 18
బి) వేదాలు 4, ఉపవేదాలు 5, ఉపనిషత్తులు 100, పురాణాలు 3
సి) వేదాలు 4, ఉపవేదాలు 4, ఉపనిషత్తులు 100, పురాణాలు 21
డి) వేదాలు 4, ఉపవేదాలు 6, ఉపనిషత్తులు 108, పురాణాలు 18
51. పంచమవేదం, జయసంహితగా పేరుపొందిన భారత ఇతిహాస గ్రంథం?
ఎ) రామాయణం బి) మహాభారతం
సి) భాగవతం డి) ఏదీకాదు
52. కురుక్షేత్రంలో కౌరవ పాండవుల మధ్య చారిత్రక యుద్ధం జరిగిన సంవత్సరం?
ఎ) క్రీ.పూ.800 బి) క్రీ.పూ.750
సి) క్రీ.పూ.700 డి) క్రీ.పూ.620

సమాధానాలు

1) సి	12) ఎ	23) ఎ	34) డి	45) డి
2) డి	13) డి	24) బి	35) బి	46) బి
3) బి	14) ఎ	25) సి	36) సి	47) సి
4) డి	15) డి	26) సి	37) ఎ	48) ఎ
5) బి	16) బి	27) బి	38) ఎ	49) డి
6) బి	17) డి	28) బి	39) ఎ	50) ఎ
7) బి	18) డి	29) సి	40) ఎ	51) బి
8) సి	19) సి	30) సి	41) బి	52) బి
9) ఎ	20) డి	31) డి	42) బి	
10) ఎ	21) బి	32) సి	43) సి	
11) డి	22) ఎ	33) ఎ	44) డి	

అడ్మిషన్స్

ఏపీ ఆదర్శ పాఠశాలల్లో ప్రవేశాలు

ఆంధ్రప్రదేశ్‌లోని 164 ఆదర్శ పాఠశాలల్లో 2018-19 విద్యా సంవత్సరానికి 6వ తరగతిలో ప్రవేశానికి రాష్ట్ర పాఠశాల విద్యాశాఖ దరఖాస్తులు కోరుతోంది.
అర్హత: సంబంధిత జిల్లాలో ప్రభుత్వ లేదా ప్రభుత్వ గుర్తింపు పొందిన పాఠశాలలో 2017-18 విద్యా సంవత్సరం చదువుతున్న అభ్యర్థులు అర్హులు. ఆయా పాఠశాలల్లో 2016-17, 2017-18 సంవత్సరాల్లో నిరవధికంగా చదివి ఉండాలి.
వయసు: 01-09-2016 నుంచి 31-08-2008 మధ్య జన్మించివారై ఉండాలి. ఎస్సీ, ఎస్టీ అభ్యర్థులకు వయోపరిమితిలో సడలింపు ఉంటుంది.
ఎంపిక: ప్రవేశ పరీక్ష ద్వారా
ప్రవేశ పరీక్ష తేదీ: 2018 ఏప్రిల్ 8
దరఖాస్తు విధానం: ఆన్‌లైన్ ద్వారా
దరఖాస్తు ప్రారంభం: 2018 జనవరి 16
చివరి తేదీ: 2018 ఫిబ్రవరి 16
వెబ్‌సైట్: http://cse.ap.gov.in/DSE/

మ్యాట్ - ఫిబ్రవరి 2018

దేశవ్యాప్తంగా ఉన్న వివిధ మేనేజ్‌మెంట్ సంస్థలోని ఎంబీఏ, పీజీడీఎం కోర్సుల్లో ప్రవేశానికి ఆలిండియా మేనేజ్‌మెంట్ అసోసియేషన్(ఎఐఎంఎ) దరఖాస్తులు కోరుతోంది.
అర్హత: ఏదైనా డిగ్రీ ఉత్తీర్ణత. డిగ్రీ చివరి సంవత్సరం చదువుతున్న అభ్యర్థులు కూడా అర్హులే.
ఎంపిక: మేనేజ్‌మెంట్ ఆప్టిట్యూడ్ టెస్ట్(మ్యాట్) ద్వారా
ప్రవేశ పరీక్ష తేదీ: 2018 ఫిబ్రవరి 4 (పేపర్ బేస్డ్ టెస్ట్), 2018 ఫిబ్రవరి 10 (కంప్యూటర్ బేస్డ్ టెస్ట్)
దరఖాస్తు విధానం: ఆన్‌లైన్
చివరి తేదీ: 2018 జనవరి 26
వెబ్‌సైట్: http://apps.aima.in/matfeb18/

గర్భిణులకు సామూహిక సీమంతాలు

చినబొండపల్లి (పార్వతీపురం), జనవరి 4: చినబొండపల్లిలో గర్భిణిలకు సామూహిక సీమంతాలు నిర్వహించారు. ఈ సందర్భంగా పసుపు కుంకుమ, జాకెట్లు ఎంపీపీ హరిప్రియ థాట్రాజ్ చేతులమీదుగా అందించారు. ఈ కార్యక్రమంలో ఐసీడీఎస్ సూపర్‌వైజర్, సిబ్బంది పాల్గొన్నారు.



పసుపు కుంకుమలు అందిస్తున్న దృశ్యం

జన్మభూమిలో వినతుల వెల్లువ

- సభల్లో సమస్యల ఏకరువు
- అధికారుల ఉక్కిరిబిక్కిరి

గవరమ్మపేటలో ఓడీఎఫ్ చెల్లింపులపై ప్రజాగ్రహం



సమావేశంలో మాట్లాడుతున్న పరిశీలకుడు సాంబశివరావు



కొత్తూరులో కబడ్డీ పోటీలో నిమగ్నమైన విద్యార్థులు

తాడికొండ(గుమ్మలక్ష్మీపురం), జనవరి 5: తాడికొండ పంచాయతీలో శుక్రవారం నిర్వహించిన జన్మభూమిలో ప్రజలు సమస్యలపై వినతులు ఇచ్చారు. ఈ కార్యక్రమానికి జడ్పీటీసీ సభ్యుడు అలజంగి భాస్కరరావు ముఖ్య అతిథిగా హాజరయ్యారు. పింఛన్లు, రేషన్ కార్డుల కోసం దరఖాస్తులు వెల్లువెత్తాయి. పసుపు కుంకుమ డబ్బులు ఖాతాల్లో పడలేదని మహిళలు ఫిర్యాదు చేశారు. తాడికొండ నుంచి ఓంద్రుబంగికి రహదారి నిర్మించాలని ప్రజలు కోరారు. ఈ కార్యక్రమంలో తాడికొండ టీడబ్ల్యూ ఆశ్రమ పాఠశాల విద్యార్థులు చేసిన సాంస్కృతిక కార్యక్రమం ఆకట్టుకుంది. క్రీడల పోటీలు, వైద్య శిబిరాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవోఉఆమమహేశ్వరి, వైద్యులు గుడివాడ ప్రభాకరరావు, సర్పంచ్ శకుంతలమ్మ, ఎంఈవో శంకరరావు పాల్గొన్నారు. దుడ్డుఖల్లులో తహసీల్దార్ రమణ ఆధ్వర్యంలో జన్మభూమి నిర్వహించారు.

తేలని రూ. 7.50 లక్షల అడ్వాన్స్‌లు

గవరమ్మపేట (జియ్యమ్మవలస), జనవరి 5 : గవరమ్మపేటలో నిర్వహించిన జన్మభూమిలో ఓడీఎఫ్‌పై ప్రజలు నిలదీశారు. ఎంపీడీవో ఎస్‌డీ శ్యామ్‌సుందర్ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమానికి ఎమ్మెల్సీ శత్రుచర్ల విజయరామరాజు ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఓడీఎఫ్‌పై గతంలో రూ. 7.50 లక్షలు అడ్వాన్స్ తీసుకోవడం, తదనంతర పరిణామాలపై ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేశారు. దీనికి ఎంపీడీవో బదలిస్తూ గతంలో ఇన్‌చార్జి ఎంపీడీవోగా బానోజీరావు ఉన్న కాలంలో ఇటువంటివి చోటుచేసుకోవడంతో ఆయన సస్పెండ్ అయ్యారన్నారు. అప్పటి క్షేత్ర సహాయకుడ్ని కూడా తొలగించి రికవరీ పెట్టారన్నారు. తరువాత 2016-17లో చేసిన ఉపాధి పనులకు ఇంతవరకు బిల్లులు కాలేదని ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేశారు. దీనిపై ఎమ్మెల్సీ స్పందిస్తూ ఎన్ని రోజుల్లో చెల్లిస్తారని ప్రశ్నించారు. 5 రోజుల్లో బిల్లులు చేస్తామనడంతో శాంతించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే వీటీ జనార్దన్ థాట్రాజ్, ఎంపీపీ దత్తి కామేశ్వరి, జడ్పీటీసీ సభ్యురాలు డొంకాడ మంగమ్మ, జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ దత్తి లక్ష్మణరావు, ఏఎంసీ మాజీ చైర్మన్ డొంకాడ రామకృష్ణ, కె.చంద్రశేఖర్, బీఎస్‌జే నాయుడు పాల్గొన్నారు.

బీజే పురంలో ముగ్గుల పోటీ

బీజే పురం ఉన్నత పాఠశాలలో జన్మభూమిలో హెచ్‌ఎం జగన్నాథ రథో ఆధ్వర్యంలో విద్యార్థుల తల్లిదండ్రులకు ఓడీఎఫ్‌పై అవగాహన కల్పించారు. ఇందులో భాగంగా పాఠశాల లోగోను ఆవిష్కరించారు. తరువాత స్వచ్ఛ భారత్ ముగ్గుల పోటీని నిర్వహించి గెలుపొందిన వారికి బహుమతులు అందజేశారు.

సమస్యలు పరిష్కారానికే

కొమరాడ, జనవరి 5: ప్రజా సమస్యలు తెలుసుకోవడానికే జన్మభూమి నిర్వహిస్తున్నట్టు జన్మభూమి రాష్ట్ర పరిశీలకుడు క.సాంబశివరావు అన్నారు. శుక్రవారం కొట్టు, దలాయిపేట గ్రామాల్లో జన్మభూమిని ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రజల నుంచి స్వీకరించిన దరఖాస్తులు ఏ రోజుకారోజు ఆన్‌లైన్‌లో ఉంచాలని ఎంపీడీవో రామారావు, తహసీల్దార్ రాజకుమారిని ఆదేశించారు. కొట్టు గ్రామసభలో జడ్పీటీసీ సభ్యురాలు ఎస్.పావని సమస్యలపై విన్నవించారు. ఈ కార్యక్రమంలో మండల ప్రత్యేకాధికారి సత్యనారాయణ, తెలుగుదేశం పార్టీ నాయకులు ఉదయశేఖరపాత్రుడు, నంగిరెడ్డి మధుసూదనరావు, కె.మల్లిబాబు, గొట్టాపు త్రినాధం, ప్రతాప్, అధికారులు ఇ.వెంకటకిశోర్, జె.నారాయణస్వామి, విజయభారతి పాల్గొన్నారు.

అర్హతగల వారికి పథకాలు

గిజబ (గరుగుబిల్లి), జనవరి 5 : అర్హులకల వారికి పథకాలు అందించేందుకు జన్మభూమి నిర్వహిస్తున్నట్టు పరిశీలకుడు కె.సాంబశివరావు అన్నారు. శుక్రవారం గిజబలో జన్మభూమిని ఆకస్మికంగా పరిశీలించారు. ఐసీడీఎస్ ఆధ్వర్యంలో నిర్వహించిన సామూహిక సీమంతాలు కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ జి.ఉషాసరస్వతి, ఎంపీడీవో జి.పార్వతి, సర్పంచ్ ఎం.కృష్ణంనాయుడు, ఎంపీటీసీ సభ్యులు ఎం.శంకరరావు, అధికారులు పాల్గొన్నారు.



గిజబలో సీమంతాల కార్యక్రమంలో పాల్గొన్న పరిశీలకులు

పథకాలకు ముందుకు రావాలి

కొత్తూరు (గరుగుబిల్లి), జనవరి 5 : కొత్తూరు, కొత్తపల్లి గ్రామాల్లో నిర్వహించిన జన్మభూమిలో మండల ఉపాధ్యక్షుడు ద్వారపురెడ్డి ధనుంజయరావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పథకాలు అందని వారు విధిగా వినతులు అందిస్తే పరిష్కారం ఉంటుందన్నారు. ఉపాధి జాబ్ కార్డులు, రుణమాఫీ పత్రాలు, 1బిలు, ఉపకార వేతనాలను అందించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ డి.రజని, ఎంపీటీసీ సభ్యులు పి.రాముడమ్మ, ఆర్ఐ పి.శ్రీనివాసరావు, ఏవో జి.సునీల్ కుమార్, మండల అధికారులు వై.ఆనందరావు, డి.చిరంజీవి, ఎన్.నాగభూషణరావు, ఏపీవో టి.రామకృష్ణంనాయుడు, ఏఎస్‌వో ఎస్.గౌరీశంకరరావు, ఐసీడీఎస్. సూపర్‌వైజర్లు పాల్గొన్నారు.

క్రీడల పోటీలు

కొత్తూరు (గరుగుబిల్లి), జనవరి 5 : ప్రభుత్వ పాఠశాలల్లోని విద్యార్థులు క్రీడలపై ఆసక్తి పెంచుకోవాలని మండల ఉపాధ్యక్షుడు డి.ధనుంజయరావు అన్నారు. శుక్రవారం కొత్తూరు జన్మభూమిలో క్రీడల పోటీలు నిర్వహించారు. అనంతరం గెలుపొందిన వా రికి బహుమతులను అందించారు. ఈ కార్యక్రమంలో ఎంఈవో ఎన్.నాగభూషణరావు, ప్రధానోపాధ్యాయులు కె.కొండలరావు, ఆర్ఐ పాల్గొన్నారు.



విద్యార్థుల తల్లిదండ్రులకు అవగాహన కల్పిస్తున్న జగన్నాథ రథో



రుణమాఫీ పత్రాలు అందిస్తున్న దృశ్యం

మరుగుదొడ్ల బిల్లుల సంగతేంటి..?

జన్మభూమిలో ఉపాధి హామీ వేతనదారుల నిలదీత

కొమరాడ, జనవరి 5: గ్రామంలో నిర్మించిన మరుగుదొడ్లలో సుమారు 30 మంది లబ్ధిదారులకు నేటికీ బిల్లులు చెల్లించలేదని సీపీఎం నాయకులు కె.సాంబమూర్తి ఆధ్వర్యంలో జన్మభూమిలో అధికారులను నిలదీశారు. ఆదరాబాదరాగా నిర్మించాలని ఒత్తిడి తెచ్చిన అధికారులు బిల్లులు చెల్లింపుకు ముఖం చాటేశారని సాంబమూర్తి ధ్వజమెత్తారు. బిల్లుల సంగతి తేల్చిన తరువాత గ్రామసభ నిర్వహించాలని అధికారులను అడ్డుకున్నారు.

దీంతో తహసీల్దార్ రాజకుమారి ఎంపీడీవోతో ఫోన్ మాట్లాడి బిల్లులు చెల్లింపునకు చర్యలు చేపట్టాలని కోరారు. దీనిపై ఎంపీడీవో రామారావు మాట్లాడుతూ రికార్డుల పరిశీలన అనంతరం బిల్లులు చెల్లిస్తామని హామీ ఇచ్చారు.



అధికారులను నిలదీస్తున్న సాంబమూర్తి

సంక్షిప్తం



కాలువ పనులు చేస్తున్న దృశ్యం

మౌలిక వసతులపై దృష్టి

పెద్దూరు (గరుగుబిల్లి), జనవరి 5: గ్రామాల్లో మౌలిక వసతుల కల్పనకు చర్యలు చేపడుతున్నట్టు మాజీ ఎంపీపీ మర్రాపు పురుషోత్తంనాయుడు అన్నారు. శుక్రవారం పెద్దూరులో సీసీ కాలువ, రహదారి పనుల ప్రారంభించారు. గతంలో వాడుకనీరు వెళ్లేందుకు మార్గం లేక సమస్యలు ఉండేవన్నారు. పంచాయతీ రాజ్ శాఖ జేఈ వై.ఆనందరావు మాట్లాడుతూ పంచాయతీల్లో మంజూరైన నిధులు మేరకు పనులు చెయ్యడానికి చర్యలు చేపడుతున్నామన్నారు. ప్రజాప్రతినిధులు నిర్మాణాలకు సహకరించాలన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ బోగి పార్వతి, సింహాచలం పాల్గొన్నారు.

పింఛన్లకు నగదు లేదు

గరుగుబిల్లి, జనవరి 5 : గ్రామాల్లో పింఛన్లు పంపిణీకి నగదు లేక సకాలంలో అందడంలేదు. మండలానికి 6,450 మందికి సుమారు రూ. 70 లక్షలు పంపిణీ చేయాల్సి ఉంది. సకాలంలో అందించకపోవడంతో పింఛనుదారులకు కష్టాలు తప్పడం లేదు. ప్రతి నెల పింఛన్లు పంపిణీకి ఎంతమేర నగదు అవసరం ఉన్న విషయం బ్యాంకులకు తెలిసినప్పటికీ అందించడంతో విఫలమవుతున్నారు. సంబంధిత కార్యదర్శులు, వీఆర్‌వోలు, సిబ్బంది ఈ నెల 1 నుంచి బ్యాంకులు వద్ద పడిగాపులు పడుతున్నా బ్యాంకులు కనికరించడం లేదని అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. పింఛన్లు పంపిణీకి ధప ధపాలగా కొద్దిపాటి మొత్తాలు అందించడంతో తిప్పలు తప్పడం లేదని వాపోతున్నారు. నెల ప్రారంభంలో పింఛన్లు అందించకపోతే పింఛనుదారులు శాపనార్థలు పెడుతున్నారన్నారు. ప్రభుత్వం పింఛన్లు పంపిణీని ప్రతి నెల 5వ తేదీకి పూర్తిచేయాలని ఆదేశిస్తుందని, బ్యాంకుల తీరుతో లక్ష్యాలను పూర్తి చేయని పరిస్థితి నెలకొందని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. 25 పంచాయతీలకు సంబంధించి ప్రస్తుతం సుమారు రూ. 35 లక్షలు అందించారని, మరో రూ. 35 లక్షలు ఎప్పుడు అందిస్తారో తెలియని విధంగా ఉందన్నారు. సంబంధిత అధికారులు దృష్టి సారించి మొత్తాలను అందించేందుకు బ్యాంకులను ఆదేశించాలని కోరుతున్నారు.

విద్యార్థుల ర్యాలీ

మొయిద (నెల్లిమర్ల), జనవరి 5 : మొయిదలో ఉన్నత పాఠశాల విద్యార్థులు శుక్రవారం ర్యాలీ నిర్వహించారు. జన్మభూమిపై నినాదాలు చేశారు. మరుగుదొడ్లు నిర్మించుకోవాలని చైతన్యపరిచారు. ఈ కార్యక్రమంలో హెచ్.ఎం. శ్రీనివాసరావు, ఉపాధ్యాయులు, సర్పంచ్ అట్టాడ కృష్ణ, ఎంపీటీసీ సూరిబాబు, పాఠ కమిటీ చైర్మన్ రేవళ్ల గోవిందరావు పాల్గొన్నారు.

దినఫలాలు

అదృష్టసంఖ్యలు : 6,8,9



మేషరాశి: (మార్చి21-ఏప్రిల్20): ఆరోగ్యం మెరుగుపడుతుంది. ఆస్పత్రులు, ఫార్మా, రెస్టారెంట్లు, రిక్రియేషన్ రంగాల వారు పై అధికారుల సహకారంతో లక్ష్యాలు సాధిస్తారు. వ్యవసాయం, పరిశ్రమల రంగాల వారికి ప్రోత్సాహకరం. విందు, వినోదాల్లో ఉల్లాసంగా పాల్గొంటారు.



వృషభరాశి: (ఏప్రిల్21-మే20): పొదుపు పథకాలు లాభిస్తాయి. ఉన్నత విద్య, విదేశీ వ్యవహారాలకు చేసే ప్రయత్నాలు ఫలిస్తాయి. ప్రియతములకు సంబంధించిన కీలక సమాచారం అందుకుంటారు. బంధుమిత్రులతో సమావేశాలు, వేడుకల్లో పాల్గొంటారు.



మిథునరాశి: (మే21-జూన్21): సమీక్షలకు అనుకూలం. గృహావసరాల కోసం అవసరమైన నిధులు సర్దుబాటవుతాయి. ఆర్థిక విషయాల్లో కుటుంబ సభ్యుల సహకారం లభిస్తుంది. రియల్ ఎస్టేట్, నిర్మాణ రంగాల వారికి ఆర్థికంగా ప్రోత్సాహకర సమయం.



కర్కాటకరాశి: (జూన్22-జూలై23): వేడుకల్లో పాల్గొంటారు. శుభవార్త అందుకుంటారు. బంధుమిత్రుల కలయిక ఆనందం కలిగిస్తుంది. జన సంబంధాలు విస్తరిస్తాయి. స్టేషనరీ, ప్రింటింగ్, కమ్యూనికేషన్ల రంగాల వారికి శుభప్రదం. ప్రియతములతో ఉల్లాసంగా గడుపుతారు.



సింహరాశి: (జూలై24-ఆగస్ట్23): అదనపు ఆదాయం లభిస్తుంది. ప్రమోషన్లు, ఇంక్రిమెంట్లకు అనుకూలం. సహోద్యోగుల ఆర్థిక విషయాల్లో జోక్యం చేసుకోవాల్సి రావచ్చు. బ్యాంకులు, ఆర్థిక సంస్థలు, చిట్‌ఫండ్‌లలో పనిచేసే వారికి ప్రోత్సాహకరం.



కన్యారాశి: (ఆగస్ట్24-సెప్టెంబర్23): సంతతి విషయాల్లో శుభప్రదం. సృజనాత్మకంగా వ్యవహరించి లక్ష్యాలు సాధిస్తారు. ప్రేమానుబంధాలు బలపడతాయి. చిట్‌ఫండ్‌లు, పొదుపు పథకాలు లాభిస్తాయి. చిన్నారుల వైఖరి ఉల్లాసం కలిగిస్తుంది.



తులారాశి: (సెప్టెంబర్24-అక్టోబర్23): వాయిదాపడుతున్న పనులు పూర్తి చేస్తారు. దూరంలోఉన్న ప్రియతములు ఇల్లు చేరుతారు. వేడుకలు, బృంద కార్యక్రమాలకు ఏర్పాట్లు చేస్తారు. రాజకీయ, సినీ రంగాల వారు కీలక పదవులు అందుకుంటారు.



వృశ్చికరాశి: (అక్టోబర్24-నవంబర్22): కొత్త స్నేహాలు చిగురిస్తాయి బ్యాంకులు, ఆర్థిక సంస్థలతో పనులు పూర్తవుతాయి. ఆర్థిక విషయాల్లో సన్నిహితుల సహకారం లభిస్తుంది. సమావేశాలు, చర్చలు ఫలిస్తాయి. బంధుమిత్రులతో ఉల్లాసంగా గడుపుతారు.



ధనూరాశి: (నవంబర్23-డిసెంబర్21): ఆర్థిక విషయాల్లో పెద్దల సహకారం లభిస్తుంది. వృత్తి, వ్యాపారాల్లో ఆర్థికంగా ప్రోత్సాహకరంగా ఉంటుంది. ప్రముఖుల్ని కలుసుకుంటారు. బహుమతులు ఇచ్చిపుచ్చుకుంటారు. లక్ష్యం నెరవేరుతుంది. ప్రమోషన్లకు అనుకూలం.



మకరరాశి(డిసెంబర్22-జనవరి21): ప్రత్యర్థులపై విజయం సాధిస్తారు. కొత్త వ్యూహాలు అమలు చేసి సత్ఫలితాలు సాధిస్తారు. న్యాయ, బోధన, రవాణా రంగాల వారికి అనుకూలం. నూతన ప్రాజెక్టులను విజయవంతంగా చేపడతారు.



కుంభరాశి: (జనవరి22-ఫిబ్రవరి18): సంస్మరణలు, ఆధ్యాత్మిక సమావేశాల్లో పాల్గొంటారు. పూర్వ మిత్రులకు సంబంధించిన చర్చలు ఫలిస్తాయి. దీర్ఘకాలిక పెట్టుబడులకు సంబంధించిన సమాచారం సేకరిస్తారు. యోగ, ధ్యానాలపై దృష్టి పెడతారు.



మీనరాశి: (ఫిబ్రవరి19మార్చి20): బృంద కార్యక్రమాల్లో చురుకుగా పాల్గొంటారు. ప్రియతముల కోసం విలువైన వస్తువులు కొనుగోలు చేస్తారు. సమావేశాలు ఉల్లాసం కలిగిస్తాయి. పందాలు, పోటీల్లో విజయం సాధిస్తారు. ప్రేమలు ఫలిస్తాయి.

-బిజుమళ్ళ బిందుమాధవ శర్మ

ఉత్సాహం.. దిశానిర్దేశం



వివరించారు. సరిగ్గా మధ్యాహ్నం ఒంటిగంట యాభై నిమిషాలకు ఆయన హెలిపాడ్‌కు చేరుకున్నారు. అనంతరం సభాస్థలానికి రోడ్డుమార్గం ద్వారా వచ్చారు. సభాస్థలం పక్కనే ఏర్పాటు చేసిన సంక్రాంతి సంబరాలు, వివిధ శాఖల స్టాల్స్‌ను పరిశీలిస్తూనే వేదికవద్దకు చేరుకున్నారు. సభలో గంటా పది నిమిషాల పాటు ప్రసంగాన్ని కొనసాగించారు. టెక్నాలజీ ద్వారా అవినీతిని నిర్మూలించవచ్చని వెల్లడించిన సందర్భంలో కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో దెయ్యాలు కూడా పింఛన్లు పొందేవని ఎద్దేవా చేశారు. అంతకు మించి ఎటువంటి విమర్శలు చేయక పోవడం విశేషం.

విద్యను అందిద్దాం

ప్రసంగం ఆద్యంతం ప్రజలను ఆకట్టుకుంది. జన్మభూమి కార్యక్రమాన్ని నిర్వహిస్తున్న ప్రభుత్వానికి ఎన్ఆర్ఐలు కూడా మద్దతు తెలియజేస్తున్నారని సీఎం చంద్రబాబు వెల్లడించారు. పిల్లలకు ఆస్తులు ఇవ్వడం కాదు... విద్యను అందిస్తే అది వారి శాశ్వత అభివృద్ధికి దోహద పడుతుందని తల్లిదండ్రులకు సూచించారు. చదువే కాదు సంస్కారం కూడా నేర్పేలా సామాజిక కార్యక్రమాల్లో విద్యార్థులు పాల్గొనేలా చేస్తున్నామని చెప్పుకొచ్చారు. విద్య ఆవశ్యకతను చెప్పే ప్రతి అంశంలో ప్రజల మద్దతు కోరుతూ ప్రజా స్పందనను కూడగట్టుకున్నారు. ప్రతి సమావేశంలోను స్థానిక ప్రజాప్రతినిధులు ప్రసంగించాకే సీఎం ప్రసంగించే వారు. కానీ ఈసారి భిన్నంగా చంద్రబాబు నేరుగా ప్రసంగాన్ని ప్రారంభించడం అందరికీ కొత్తదనంగా కనిపించింది. విద్యార్థులకు సులభతరంగా ఉపకార వేతనాలు అందిస్తున్నామని వెల్లడించారు. తెలుపురేషన్ కార్డు ప్రామాణికంగా ఉపకార వేతనాలు అందిస్తున్నట్లు చెప్పారు. ఎటువంటి ధ్రువపత్రాలు అవసరం లేకుండా ఐదో తరగతి నుంచి ఉన్నత విద్యవరకు ఉపకార వేతనాలు పొందవచ్చన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా 54.83లక్షల పిల్లలకు రూ.16,292 కోట్లను ఉపకార వేతనాల కింద అందించినట్లు తెలిపారు. రాష్ట్రాన్ని నాలెడ్జ్ హబ్‌గా మార్చే దిశలో జిల్లాలో కూడా విద్యా సంస్థలు ఏర్పాటు చేస్తామన్నారు. రాష్ట్ర విభజన తర్వాత జిల్లాలో విద్య పరంగా ప్రాధాన్యమిచ్చామన్నారు. గిరిజన విశ్వవిద్యాలయం, పశువైద్య కళాశాల, ఉద్యానవన కళాశాల మంజూరు చేసిన విషయాన్ని వెల్లడించారు. విభజన అనంతరం అనేక కష్టాలు ఎదురైనప్పటికీ ప్రజలకు ఆ బాధ తెలియనీయకుండా ఏ లోటు రాకుండా పాలన సాగిస్తున్న విషయాన్ని గుర్తు చేశారు. గత మూడున్నరేళ్లలో ప్రజలు ఊహించని విధంగా రాష్ట్రాన్ని అభివృద్ధి చేశామని.. ప్రజలు మద్దతు పలకటం ఆనందంగా ఉందని అన్నారు.

మంత్రి ప్రతిపాదనలకు ఆమోదం

జిల్లాకు సంబంధించి గిరిజన విశ్వవిద్యాలయం, పశువైద్య కళాశాల అంశాలను సీఎం ప్రస్తావించారు. ఇవి గతంలో మంజూరైనప్పటికీ ఇంతవరకు కార్యరూపం దాల్చక పోవడంతో మళ్లీ వీటిని సీఎం ప్రస్తావించారు. అలాగే సాగునీటి అభివృద్ధి పనులను కూడా ప్రస్తావించారు. ఇదిలా ఉండగా జిల్లా మంత్రి సుజయ్ కృష్ణ రంగారావు ప్రతిపాదించిన అభివృద్ధి పనులన్నింటినీ ముఖ్యమంత్రి మంజూరు చేసినట్లు వేదికపైనే ప్రకటించారు. మంత్రి డిమాండ్లను చెబుతుండగా సీఎం దగ్గరకు వచ్చి ప్రతిపాదన పత్రాలను తీసుకుని మంజూరు చేస్తున్నట్లు తక్షణమే ప్రకటించారు.

జిల్లాకు వరాలు

బొబ్బిలి జన్మభూమి కార్యక్రమానికి హాజరైన ముఖ్యమంత్రి చంద్రబాబు జిల్లాకు వరాల జల్లు కురిపించారు. నదుల అనుసంధానానికి రూ.24కోట్లు మంజూరు చేశారు. నాగావళి, వంశధార, వేగావతి, చంపావతి అనుసంధానం ద్వారా రైతులకు సాగునీరు అందించడమే ధ్యేయమని చెప్పారు.

- జిల్లాలో తోటపల్లి ప్రాజెక్టు ద్వారా మరో ఐదుమండలాల రైతులకు సాగునీరు అందించేందుకు ప్రణాళిక సిద్ధం చేశామని, ప్రస్తుతం 60వేల ఎకరాల నూతన ఆయుకట్టుకు సాగునీరు అందుతోందని చెప్పారు.
- భోగాపురం విమానాశ్రయం కలుపుతూ బీచ్ కారిడార్ ఏర్పాటు చేస్తున్నట్లు సీఎం ప్రకటించారు.
- గిరిజన విశ్వవిద్యాలయ బిల్లును వచ్చే పార్లమెంట్ సమావేశాల్లో ప్రవేశ పెట్టేలా కృషి చేస్తామన్నారు.
- చీపురుపల్లి నియోజకవర్గంలోని పశువైద్య కళాశాల తరగతులు వచ్చే విద్యా సంవత్సరం నుంచే ప్రారంభిస్తామన్నారు.
- 2019 నాటికి విద్య ఒక శక్తి వంతంగా మార్చి జిల్లాలో కూడా శతశాతం అక్షరాస్యులుగా తీర్చిదిద్దుతామన్నారు.
- జలసిరి పథకం కింద జిల్లాకు ప్రత్యేకంగా 25వేల బోరుబావులు మంజూరు చేస్తున్నామని, ఇది తక్షణమే అమలు చేయాలని కలెక్టర్‌ను ఆదేశించారు.
- బొబ్బిలి మున్సిపాల్టీకి క్రిటికల్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ డవలెప్ మెంట్ కింద రూ.83కోట్లు మంజూరు చేశారు.
- తాగునీటి ప్రాజెక్టులకు రూ.63కోట్లు మంజూరు చేశారు.
- తెర్లాం మండలం లోచర్ల, బొబ్బిలి మండలం రాముడివలసలో ఎత్తిపోతల పథకాలు మంజూరు చేశారు.
- బొబ్బిలి పట్టణాన్ని అనుసంధానం చేసే 33కిలో మీటర్ల పరిధిలోని 9రోడ్లను రూ.10.35కోట్లు మంజూరు చేశారు.
- బొబ్బిలి సీహెచ్‌సీని వందపడకల ఆస్పత్రిగా మారుస్తామని ప్రకటించారు.
- గొల్లాది-బాడంగి గ్రామాల మధ్య వేగావతి నదిపై వంతెన మంజూరు చేశారు.
- జిల్లాను ఆదర్శవంతంగా తీర్చిదిద్దుతాం.

బొబ్బిలికి వరాల జల్లు

జిల్లా ఇన్‌చార్జి మంత్రి గంటా శ్రీనివాసరావు సీఎం ప్రసంగం అనంతరం మాట్లాడారు. ఏ ప్రభుత్వంలోను లేనివిధంగా విద్యకు చంద్రబాబు ప్రాధాన్యత ఇస్తున్నారని కొనియాడారు. బడ్జెట్‌లో 23వేల 209కోట్లు విద్యకు కేటాయించిన ఘనత చంద్రబాబుదే అని చెప్పారు. నాణ్యమైన విద్యను అందించటం ద్వారా ప్రభుత్వ పాఠశాలలకు మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షిస్తున్నట్లు వెల్లడించారు. సమాజాన్ని మార్చే శక్తి విద్యకే ఉందని భావించి అధిక నిధులు కేటాయిస్తున్నట్లు మంత్రి గంటా చెప్పారు. అనంతరం జిల్లా మంత్రి రంగారావు మాట్లాడుతూ స్థానిక సమస్యలను ముఖ్యమంత్రి దృష్టికి తీసుకువెళ్లారు. మంత్రి వెల్లడించిన విషయాలను వింటూనే మధ్యలో కలుగజేసుకుని జిల్లా, బొబ్బిలి మున్సిపాల్టీలపై సీఎం వరాల జల్లు కురిపించారు. సభ ప్రారంభంలో కలెక్టర్ వివేక్ యాదవ్ మాట్లాడుతూ 2014లో జిల్లాలో 11శాతం మరుగుదొడ్లు ఉండగా ప్రస్తుతం 75శాతానికి పెంచామని సీఎంకు చెప్పారు. ఈఏడాది మార్చిలోగా జిల్లాను ఓడీఎఫ్‌గా ప్రకటిస్తామని కలెక్టర్ తెలిపారు. జిల్లాలోని ద్వారపూడి గ్రామంలో అంకురార్పణ చేసిన చిట్టి గురువులు కాన్సెప్ట్‌ను జిల్లా, రాష్ట్ర, దేశవ్యాప్తంగా అమలు చేయడానికి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు చర్యలు చేపట్టడం ఎంతో ఆనందంగా ఉందని కలెక్టర్ అన్నారు. కార్యక్రమంలో జెడ్పీ ఛైర్‌పర్సన్ డాక్టర్ శోభా స్వాతీరాణి, రాష్ట్ర మహిళా కమిషన్ ఛైర్‌పర్సన్ నన్నపనేని రాజకుమారి, ఎమ్మెల్యేలు పతివాడ నారాయణ స్వామినాయుడు, కిమిడి మృణాలిని, బొబ్బిలి చిరంజీవులు, ఎమ్మెల్సీలు గుమ్మిడి సంధ్యారాణి, ద్వారపురెడ్డి జగదీష్, గాదె శ్రీనివాసులునాయుడు, శత్రుచర్ల విజయరామరాజు, జిల్లా పార్టీ అధ్యక్షుడు మహంతి చిన్నంనాయుడు, మున్సిపల్ ఛైర్‌పర్సన్‌లు తూముల అచ్యుతవల్లి, గొర్లె విజయకుమారి, ద్వారపురెడ్డి శ్రీదేవి, ప్రసాదుల రామకృష్ణ, తెలుగు మహిళా రాష్ట్ర అధ్యక్షురాలు శోభా హైమవతి తదితరులు హాజరయ్యారు.

ఆదుకున్న చంద్రన్న బీమా

చంద్రబాబు ముందు కంటతడి పెట్టుకున్న బాధిత మహిళ

బొబ్బిలి : జన్మభూమిలో పాల్గొన్న సీఎం చంద్రబాబు ముందు ఓ మహిళ భావోద్వేగానికి గురైంది. బొబ్బిలి మండలం కొండదేవుపల్లికి చెందిన వివాహితురాలు బొత్స పూర్ణ చంద్రన్న బీమాపై మాట్లాడింది. ఇటీవలె తన భర్త చనిపోయాడని.. దీంతో తన కుటుంబం రోడ్డున పడిందని చెప్పింది. చంద్రన్న బీమా కోసం తాను రూ.15 కడితే రూ. 2 లక్షలు వచ్చిందని, దేవుడు తనకు అన్యాయం చేసినా చంద్రన్న మాత్రం పెద్దన్నగా బీమా డబ్బులు అందించారని చంద్రబాబు ముందు చెప్పింది.

రేపు ఆంధ్రజ్యోతి - ఏబీఎన్ ముత్యాల ముగ్గుల పోటీలు

జరగనున్న ఫైనల్ ముగ్గుల పోటీలకు ఎంపిక చేయనున్నారు. ఇందులో గెలుపొందిన విజేతలకు మొదటి బహుమతి రూ.30 వేలు, రెండో బహుమతి రూ.10వేలు, మూడో బహుమతి రూ.5వేలు అందించనున్నారు. రాష్ట్రస్థాయి స్పాన్సర్లుగా టాటా జెమినీ టీ, గోల్డ్ డ్రాప్, డిజ్ సెల్, అమృత బిందు కంపెనీలు వ్యవహరించనున్నాయి. విజయనగరంలో జరిగే ముగ్గుల పోటీలకు ఏటీకె ఆధ్యాత్మిక సేవా సంస్థ స్పాన్సర్‌గా వ్యవహరిస్తుండగా, పార్వతీపురంలో జరిగే ముగ్గుల పోటీలకు వెంకటేశ్వర జూట్ పేలస్ స్పాన్సర్‌గా వ్యవహరిస్తోంది. పోటీల్లో మహిళలు మాత్రమే పాల్గొనాలి. చుక్కల ముగ్గులు మాత్రమే వేయాల్సి ఉంటుంది. ముగ్గు, రంగులను ఎవరికి వారే తెచ్చుకోవాలి. ఆసక్తి గల మహిళలు సెల్ నెంబర్లు 99854 11516, 99854 95666ను నేరుగా గాని, ముగ్గులు జరిగే స్థలం వద్దకు వచ్చి కాని తమ పేర్లను నమోదు చేసుకోవాల్సి వుంటుంది.

2019 నాటికి శతశాతం అక్షరాస్యత

కలెక్టర్ వివేక్‌యాదవ్



బొబ్బిలి, జనవరి 5: రాష్ట్ర విద్యాప్రగతి కోసం కృషి చేస్తున్న ముఖ్యమంత్రి కృషికి తగ్గట్టుగా 2019 చివరి నాటికి జిల్లాలో శతశాతం అక్షరాస్యత లక్ష్యంగా పెట్టుకున్నామని జిల్లా కలెక్టర్ వివేక్‌యాదవ్ అన్నారు. శుక్రవారం బొబ్బిలిలో జరిగిన జన్మభూమి కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ శతశాతం మరుగుదొడ్ల నిర్మాణం చేపట్టి నూరు శాతం ఓడీఎఫ్ జిల్లాగా ఈ ఏడాది మార్చి చివరి నాటికి లక్ష్యంగా పెట్టుకున్నామని చెప్పారు. ఇప్పటికే 75 శాతం పూర్తి అయ్యాయని, మిగతావి పూర్తి చేసి శతశాతం సాధించినట్లుగానే అక్షరాస్యతలోనూ 2019 నాటికి లక్ష్యంగా పెట్టుకున్నామన్నారు. దీనికి ప్రజలు సహకరించాలని కోరారు. ముఖ్యమంత్రి ఆలోచన ప్రకారం చదువుకుంటేనే కుటుంబాలు వికసిస్తాయని, ప్రతి ఒక్కరిని అక్షరాస్యులుగా చేయాల్సిన బాధ్యత అందరిపై ఉందన్నారు. జిల్లా అభివృద్ధికి ముఖ్యమంత్రి అధిక ప్రాధాన్యం ఇస్తున్నామన్నారు.

చికెన్ ధరలు

	బాయిలర్	వెన్‌కాబ్
రిటైల్‌ధర	98	87
స్కిన్	166	143
స్కిన్‌లెస్	176	168





లైట్ అప్ 2018

ప్రపంచంలోనే అతి ఎత్తయిన బిల్డింగ్ బుర్జ్‌ఖలీఫా.. మరో రికార్డును తన ఖాతాలో వేసుకుంది. 2018 నూతన సంవత్సరంలోకి అడుగుపెడుతూనే గిన్నిస్ రికార్డును సొంతం చేసుకుంది.

- బుర్జ్‌ఖలీఫా వేదికగా జరిగిన కొత్త సంవత్సరం వేడుకల్లో 'లైట్ అండ్ సౌండ్ షో' పర్యాటకులకు వినోదం పంచింది.
- కొత్త సంవత్సరం అనగానే ఏ దేశంలో అయినా సాధారణంగా బాణాసంచా కాల్చి వేడుకలు జరుపుతారు. దానికి భిన్నంగా యూఏఈ మాత్రం దుబాయ్‌లో అదిరిపోయే లైటింగ్‌షోను ఏర్పాటు చేసింది.

ఈ షోకు 'లైట్‌అప్ 2018' అని పేరు పెట్టారు. ఈ షోను అద్భుతంగా తీర్చిదిద్దేందుకు ఐదు నెలల ముందు నుంచే సన్నాహాలు ప్రారంభించారు. మొత్తం 300 మంది నిపుణులు అన్ని రోజుల పాటు పరిశ్రమించి అద్భుతమైన లైటింగ్ దృశ్యాలను ఆవిష్కరించారు.

- కొత్త సంవత్సరం వేడుకల కోసం దుబాయ్‌లోని బుర్జ్‌ఖలీఫా వద్ద యూఏఈ ఏర్పాటు చేసిన లైటింగ్ అండ్ సౌండ్‌షోకు అనేక ప్రత్యేకతలున్నాయి. యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్ (యూఏఈ)స్థాపకులు షేక్ జాయేద్ బిన్‌కు నివాళిగా ఈ లైట్ అండ్ సౌండ్ షోను ఏర్పాటు చేశారు. 2018 సంవత్సరాన్ని 'ఇయర్ ఆఫ్ జాయెద్'గా యూఏఈ ప్రకటించింది.
- ఇది ప్రపంచంలోనే అతిపెద్ద లైట్ అండ్ సౌండ్ షోగా గిన్నిస్ రికార్డులకెక్కింది.

✧ లైట్‌అప్‌షోకు అవసరమైన వస్తువులను వివిధ దేశాల నుంచి తెప్పించారు.

✧ 7 కి. మీ. పొడవైన విద్యుత్ వైర్లను, 25 కి. మీ. పొడవైన తాళ్లను వాడారు.

✧ నేపథ్య సంగీతాన్ని దుబాయ్, కైరోల్లోని స్టూడియోల్లో రికార్డు చేశారు.

✧ 80 మంది సంగీత కళాకారులు పాల్గొన్నారు.

- బుర్జ్ ఖలీఫా బిల్డింగ్ మొత్తానికి లైట్‌షోతో ఏర్పాటు చేశారు.
- ఇది విస్తీర్ణంలో 20 ఫుట్‌బాల్ మైదానాలంత (సుమారు 27 ఎకరాలు) ఉంటుంది.
- ఇంతకు ముందు ఈ రికార్డు చైనాలోని ఐసీసీ బిల్డింగ్ పేరు మీద ఉంది.

నోరు తిరుగుతోందా?

How much wood, would a woodchuck chuck if a woodchuk, could chuck wood?




పొడుపు కథ

కాళ్లు లేవు గానీ నడుస్తుంది. కళ్లు లేవు గానీ ఏడుస్తుంది. ఏమిటది?



పజిల్ పూరించండి



పద్యం

నిండునదులు పారు నిలిచి గంభీరమై
వెర్రివాగు పారు వేగఁబొర్లి
అల్పుడాడురీతి నధికుండు నాడునా?
విశ్వదాభిరామ వినురవేమ.

భావం : సెలయేరు వేగంగా ప్రవహించి అన్నింటినీ ధ్వంసం చేసినట్టే జ్ఞానం లేని వాడు ఆవేశంతో అన్ని పనులూ చెడగొడతాడు. వివేకవంతుడు నిండు నది వలె పనులు సక్రమంగా పూర్తి చేస్తాడు.


జంతర్ మంతర్

ఈ కింది పదాలను సరిచేయండి

1. ణపయంరి ▶..............
2. భవంవై ▶..............
3. శ్చితానిర్థం ▶..............
4. ధుబంత్రులుమి ▶..............
5. కరాపోలుక ▶..............

ఆణిముత్యం

ఓర్పు అనేది ఎంత చేదుగా ఉంటుందో, దానివల్ల లభించే ప్రతిఫలం అంత తియ్యగా ఉంటుంది.




జతపరచండి

ఈ ప్రముఖులనూ, వారి స్మారక స్థలాలనూ జతపరచండి

1. మహాత్మాగాంధీ	ఎ. శక్తిస్థల్
2. జవహర్‌లాల్‌నెహ్రూ	బి. విజయ్‌ఘాట్
3. లాల్‌బహదూర్ శాస్త్రి	సి. రాజ్‌ఘాట్
4. ఇందిరాగాంధీ	డి. శాంతివనం
5. బాబూ జగ్జీవన్‌రామ్	ఇ. చైత్రభూమి
6. బి.ఆర్. అంబేద్కర్	ఎఫ్. సమతాస్థల్

పదాలు కనుక్కోండి

shoe
duck
doll
globe
block
green



x	k	c	o	l	b
l	n	e	e	r	g
l	g	l	o	b	e
o	q	n	c	w	c
d	n	s	h	o	e
u	w	k	c	u	d

జంబ్లింగ్ వర్డ్స్



1. LICPOE ______
2. IRF ______
3. RICME ______
4. MMCOISIONRE ______
5. SPINEORCT ______


దారి కనుక్కోండి



ఒకటికి మూడు

చిత్రంలో కనిపిస్తున్న వాటిని తెలుగు, ఇంగ్లీష్, హిందీ భాషల్లో ఏమంటారంటే..!

1. కుక్క
2. DOG
3. कुत्ता



నీడలు గుర్తించండి



జవాబులు

పజిల్ పూరించండి : 17 (కనుక్కోవాల్సిన సంఖ్య ఎదురుగా ఉన్న రెండు అంకెలను కూడాలి 9+8=17), **జతపరచండి:** 1 సి, 2 డి, 3 బి, 4 ఎ, 5 ఎఫ్, 6 ఇ. **జంబ్లింగ్ వర్డ్స్ :** 1. POLICE, 2. FIR, 3. CRIME, 4. COMMISSIONER , 5. INSPECTOR, **పొడుపు కథ :** మేఘం, **జంతర్‌మంతర్ :** 1. పరిణయం, 2. వైభవం, 3. నిశ్చితార్థం, 4. బంధుమిత్రులు, 5. రాకపోకలు



చేతులెత్తేసిన ఆంధ్రా

సునాయాసంగా విజయం సాధించిన గుజరాత్

విజయనగరం స్పోర్ట్సు, జనవరి 5: చింతపల్లి ఏసీఏ మైదానంలో ఆంధ్రా - గుజరాత్ మధ్య జరిగిన కూచ్ బిహార్ ట్రోఫీ మ్యాచ్ ఏకపక్షంగా సాగింది. చివరి రోజు శుక్రవారం జరిగిన తుదిపోరులో గుజరాత్ విజయం సాధించింది. ఆంధ్రా జట్టు కనీసం పోటీ ఇవ్వలేక పోయింది. మొదటి ఇన్నింగ్స్‌లో ఆంధ్రా 55.5 ఓవర్లకు 201 పరుగులకు, రెండో ఇన్నింగ్స్‌లో 179 పరుగులు చేసి ఆలౌట్ అయ్యింది. మొదటి ఇన్నింగ్స్‌లో గుజరాత్ 314 పరుగులు చేయగా, విజయానికి కావాల్సిన 66 పరుగులు 24.1 ఓవర్లలో 2 వికెట్లు నష్టానికి 66 పరుగులు చేసి, లక్ష్యాన్ని ఛేదించింది. దీంతో ఆంధ్రాకు ఒక పాయింట్, గుజరాత్‌కు 6 పాయింట్లు లభించినట్టు ఏసీఏ స్పోర్ట్సు కాంప్లెక్స్ అధికార ప్రతినిధి జె.త్రినాథరెడ్డి తెలిపారు.

సీఎం పర్యటనలో హైలెట్స్

- ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు జన్మభూమి సభా స్థలిలో వద్ద ఏర్పాటు చేసిన సంక్రాంతి సంబరాలు, స్టాల్స్‌ను పరిశీలించకుండానే వేదికపై కూర్చొన్నారు.
- సభ ప్రారంభంలోనే మాట్లాడిన సీఎం.
- వేదికపై ఏర్పాటు చేసిన మైక్‌సెట్‌ను మంత్రులతో తన వద్దకు తీసుకువచ్చిన సీఎం.
- టీవీ చూస్తూ బిరియానీ వండుకునే రోజులు వచ్చేలా టెక్నాలజీని అభివృద్ధి చేస్తామన్న సీఎం.
- సభా వేదికకు గంట ముందుగానే వచ్చి ఒంటరిగా కూర్చొన్న మహిళా కమిషన్ చైర్‌పర్సన్ నన్నపనేని రాజకుమారి.
- ముఖ్యమంత్రి ప్రసంగం ముగిశాక ప్రజలు నిల్చొవడంతో మీ కోసం రాత్రి, పగలు కష్టపడుతున్న, నా కోసం నాలుగు గంటలు కూర్చొండని చెప్పిన సీఎం.
- పింఛన్, ఇళ్ళు, రేషన్ కార్డులు మంజూరు చేసినందుకు సీఎంకు బుద్ధ విగ్రహాన్ని బహుకరించిన హిజ్రాలు.
- సీఎం వేదికపైకి రాగానే బొబ్బిలి వీణ ఇచ్చి, సత్కరించిన తూముల దంపతులు.
- జన్మభూమి ప్రతిజ్ఞ పత్రాన్ని విద్యార్థినిచే చదివించిన సీఎం, మంత్రులు. **- (సాలూరు)**

అమ్మవారికి బంగారు కిరీటం

చీపురుపల్లి, జనవరి 5: చీపురుపల్లి పట్టణంలో వెలసిన శ్రీకనకమహాలక్ష్మి అమ్మవారికి దాతల సాయంతో తయారు చేసిన బంగారు కిరీటాన్ని శుక్రవారం దేవాదాయ శాఖ కార్యాలయంలో అధికారులకు మాజీ ఎమ్మెల్యే గద్దే బాబూరావు, కమిటీ సభ్యులు అందజేశారు. సుమారు రూ.35 లక్షలు వెచ్చించి, కిరీటాన్ని తయారు చేయించారు. అలాగే 485 గ్రాముల అమ్మవారి పాత బంగారాన్ని కరిగించి, కాసుల పేరు, రెండు కవర్ణపత్రాలు, బంగారం చైను తయారు చేయించి, అందజేశారు. ఈ సందర్భంగా గద్దే బాబూరావు మాట్లాడుతూ, అమ్మవారి కిరీటానికి విరాళాలు ఇచ్చిన వారికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో దేవాదాయ శాఖ అసిస్టెంట్ కమిషనర్ ఎస్ఎస్‌వీఎస్ ప్రసాద్, అధికారులు వీవీఎస్‌కే ప్రసాద్, ఆపలైజర్ శ్రీనివాసరావు, కమిటీ సభ్యులు ఆర్ఈసీఎస్ చైర్మన్ దన్నాన రామచంద్రుడు, జడ్పీటీసీ మీసాల వరహాలనాయుడు, సూరు కామేశ్వరరావు, కందుల కృష్ణ, ఆలయ ఈవో శ్రీరామ్మూర్తి, ఇన్‌స్పెక్టర్ గోవిందరావు, జూనియర్ అసిస్టెంట్ బి.నరసింహమూర్తి తదితరులు పాల్గొన్నారు.



అధికారులకు కిరీటం, ఆభరణాలు అందిస్తున్న ఆలయ కమిటీ సభ్యులు

గజపతినగరం

పాడి రైతులకు బోనస్ పంపిణీ



దత్తిరాజేరు, జనవరి 5: పెదమానాపురంలో విశాఖడెయిరీ పాడి రైతులకు సూపర్‌వైజర్ నాయుడుబాబు సంక్రాంతి బోనస్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ ఏడాది పాలు సరఫరా చేసిన 92మందికి 1. 91లక్షల బోనస్ అందిస్తున్నట్లు చెప్పారు. డెయిరీ అందిస్తున్న అనేక సంక్షేమ పథకాలు రైతులు సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. సర్పంచ్ చుక్క సన్యాశినాయుడు, పాల సొసైటీ అధ్యక్షుడు నగిరెడ్ల తాతబాబు, మాజీ జడ్పీటీసీ గంట త్రినాధరావు పాల్గొన్నారు.

అర్హులందరికీ సంక్షేమ పథకాలు

- జడ్పీ చైర్ పర్సన్ స్వాతీరాణి
- పెణసాంలో తాగునీటి సమస్య పరిష్కారానికి రూ. 5లక్షల మంజూరు







చంద్రన్న కానుకలు అందజేస్తున్న మండల ప్రత్యేకాధికారి, ఎమ్మెల్యే కేఏ నాయుడుకు ఇల్లు మంజూరుచేయాలని కోరుతున్న లబ్ధిదారుడు, రైతు బజార్ పరిశీలిస్తున్న జడ్పీ చైర్‌పర్సన్

పెణసాం (గంట్యాడ), జనవరి 5: ప్రజా సమస్యలు పరిష్కరించడమే తెలుగు దేశం ప్రభుత్వ లక్ష్యమని జడ్పీ చైర్‌పర్సన్ శోభా స్వాతీరాణి చెప్పారు. శుక్రవారం పెణసాంలో నిర్వహించిన గ్రామ సభలో ఆమె మాట్లాడారు. అధికారులు, ప్రజా ప్రతినిధులు గ్రామాలకు వచ్చి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తున్నారు. అర్హులకు పింఛన్లు, రేషన్‌కార్డులు, ఇళ్లు అందిస్తున్నట్లు చెప్పారు. ఇంకా మిగిలిన పోయిన వారికీ న్యాయంచేస్తామన్నారు. గ్రామంలోని తాగు నీటి సమస్యపరిష్కారానికి జడ్పీ నుంచి రూ.5 లక్షలు మంజూరు చేయనున్నట్లు ఆమె హామీ ఇచ్చారు. ముందుగా బి.బంగారియ్య అనే వ్యక్తి మాజీ సర్పంచ్ శ్రీరాంమూర్తి హామీపై ఇంటి పునాది తీశానని, తీరాచూస్తే, ఇల్లు మంజూరు చేయలేదని సభలో మొర పెట్టుకున్నారు. చిన్న గుడిసెలో పిల్లలతో ఉండలేకపోతున్నామనని వాపోయాడు. ఎమ్మెల్యే కేఏ నాయుడు స్పందించి సమస్య పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. ఎస్సీ కాలనీకు తాగునీరందడటంలోని స్థానికులు కొద్ది సేపు నిరసన తెలిపారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ గింజేరు ఎత్తిపోతలు పథకం నిర్మించనున్నట్లు చెప్పారు. ఈపథకం ప్రారంభిస్తే మండలంలోని 14 గ్రామాలకు సాగు నీరు అందుతుందని చెప్పారు. అనంతరం పశువైద్య శిబిరంలో జడ్పీ చైర్ పర్సన్ లేగ దూడలకు డీవార్మింగ్ మాత్రలు పంపిణీచేశారు. ఈ గ్రామ సభకు సర్పంచ్ మోహనరావు. ఎంపీటీసీ సభ్యులు అనసూర్య దూరంగా ఉన్నారు. జడ్పీటీసీ కొరుపోలు రమేష్ కుమార్, ఎంపీపీ దేవుడమ్మ, వైస్ ఎంపీపీ రంధి రామునాయుడు, తహసీల్దార్ నీలకంఠరావు ,ఎంపీడీవో రమణమూర్తి, ఇరిగేషన్ ,ఆర్‌డబ్ల్యూఎస్ జేఈలు కృష్ణమూర్తి , సునీల్‌రాజకుమార్, వెలుగు ఏపీఎం శైలేష్, ఉపాధి ఏపీవో అదిలక్ష్మి, ట్రాన్స్‌కో ఏడీఏ రఘు, పశుసంవర్ధ శాఖ ఏడీఏ రెడ్డి కృష్ణ, పీహెచ్‌సీ వైద్యాధికారి అప్పలరాజు, జగ్గాపురం సర్పంచ్ భాస్కర్‌నాయుడు, అధికారులు పాల్గొన్నారు. కిర్తుబర్తి, గింజేరు, పెదమజ్జిపాలెం గ్రామాల్లో జన్మభూమి గ్రామ సభలు నిర్వహించారు.

బొండపల్లి, జనవరి 5: సమస్యలు లేని సమాజం కొసమే ప్రభుత్వం జన్మభూమి కార్యక్రమం చేపడుతుందని మండల ప్రత్యేకాధికారి కె.బి.టి. సుందరి అన్నారు. వేంద్రాం గ్రామంలో సర్పంచ్ లెంక రామారావు అధ్యక్షతన నిర్వహించిన జన్మభూమి గ్రామసభలో ఆమె మాట్లాడారు. గ్రామ సభలకు వచ్చిప్రజలు సమస్యలను తెలపవచ్చన్నారు. ఎంపీడీవో ఎం. ప్రకాశరావు మాట్లాడుతూ అర్హులందరికీ సంక్షేమ పథకాలు అందిస్తొన్నారు. పింఛన్లు ఫిబ్రవరిలో అందిస్తామన్నారు. తహసీల్దార్ డి.బాపిరాజు మాట్లాడుతూ భూమి మిత్ర ద్వారా రైతులకు వన్‌బి పత్రాలు అందిస్తామన్నారు. వేంద్రాం, గొల్లుపాలెంల్లో ప్రభుత్వ పథకాలపై అవగాహన ర్యాలీలు జరిగాయి. చంద్రన్న కానుకలను లబ్ధిదారులకు అందజేశారు. అంగన్‌వాడీ సూపర్‌వైజర్ మేరీ వనితా, గాయత్రి ఆధ్వర్యంలో గర్భిణులకు సామూహిక సీమంతాలు, చిన్నారులకు అన్నప్రాసన కార్యక్రమాలు జరిగాయి. ఉచిత పశు వైద్యశిబిరం నిర్వహించారు. ఈవోపీఆర్డీ రవికుమార్, హెచ్‌డీటీ శ్రీనివాసరావు, ఏవో కె. రవీంద్ర, హౌసింగ్ ఏఈ వెంకటరావు, పీఆర్‌జేఈ అప్పలనాయుడు, ఇరిగేషన్, ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈలు జగన్నాథం, నవీన్, ఏపీఎం పెంటంనాయుడు, ఏపీవో రవిబాబు, వెటర్నరీ డాక్టర్లు లక్ష్మీదీపిక, వెంకటరమణ ఉన్నారు.

రైతు బజారు షెడ్ల పరిశీలన

కొటారుబిల్లి కూడలి (గంట్యాడ), జనవరి 5: మండలంలోని కొటారుబిల్లి కూడలిలో నిర్మించిన రైతు బజారు షెడ్డులను జడ్పీ చైర్‌పర్సన్ డాక్టరు శోభాస్వాతీరాణి, ఎమ్మెల్యే కేఏ నాయుడు శుక్రవారం పరిశీలించారు. త్వరలో ఈ షెడ్డుల్లో కల్పించనున్న సదుపాయాలపై ఆరా తీశారు. ఈ కార్యక్రమంలోని జడ్పీటీసీ రమేష్‌కుమార్, టీడీపీ నాయకులు కొండపల్లి భాస్కర్ నాయుడు, అల్లు విజయకుమార్, బూడి గాంధీ పాల్గొన్నారు.



సామూహిక సీమంతాలు చేస్తున్న దృశ్యం

కళలపై ఆసక్తి అవసరం



దత్తిరాజేరు, జనవరి 5: : విద్యార్థులు విద్యతోపాటు కళలపై ఆసక్తిపెంపొందించుకోవాలని ఎంపీపీ బెజవాడ రాజేశ్వరి సూచించారు. జన్మభూమి కార్యక్రమంలో భాగంగా శుక్రవారం మర డాం జడ్పీ హైస్కూల్‌లో ఎంఈవో వెంకటరావు , హెచ్‌ఎం రావాడ భాస్కరరావు ఆధ్వర్యంలో సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. విద్యార్థులు రూపొందించిన ఎగ్జిబిషన్‌ను తిలకించారు. పలు పాఠశాలలు ఆదర్శంగా తీర్చిదిద్దడంలో ఉపాధ్యాయుల కృషి అభినందనీయమని మండల ప్రత్యేకాధికారి వెంకటరావు అన్నారు. అనంతరం క్రీడల్లో గె లుపొందిన విద్యార్థులకు బహుమతులు ప్రదానం చేశారు. గ్రామస్థులనుంచి వినతులు స్వీకరించారు. సర్పంచ్ కర్రి పైడమ్మ, ఎంపీటీసీ ఎం. ఆదినారాయణ, ఎంపీడీవో కృష్ణవేణమ్మ, పలు శాఖాధికారులు, నాయకులు ఉపాధ్యాయులు, పాల్గొన్నారు.

మరడాంలో ఎగ్జిబిషన్ తిలకిస్తున్న అధికారులు

కొత్తవెలగాడలో ఉచిత నేత్ర వైద్య శిబిరం రేపు

కొత్తవెలగాడ (గంట్యాడ), జనవరి 5: పుష్పగిరి కంటి ఆసుపత్రి అధ్వర్యంలో మండలంలోని కొత్తవెలగాడలో ఈ నెల 7 తేదీ ఉదయం 9 నుంచి మధ్యాహ్నం ఒంటి గంట వరకూ ఉచిత నేత్ర వైద్య శిబిరం నిర్వహించనున్నారు.ఈ శిబిరానికి వచ్చే రోగులు రేషన్ ,ఆధార్ కార్డులు, పాడిరైతులు విశాఖ డెయిరీ సుఖీభవ కార్డులు తీసుకుని రావాలని నిర్వాహకులు పేర్కొన్నారు.వివరాలకు 9951915667,8639159071 ఫోన్లను సంప్రదించాలన్నారు.



సమాజంలో రోజూ ఎన్నో సమస్యలు కనిపిస్తున్నా వాటిని ఎలా పరిష్కరించాలో తెలియడం లేదా? మీ ప్రాంత సమస్యలను అధికారుల దృష్టికి తీసుకెళ్లాలని అనుకుంటున్నారా? అయితే ఆ సమస్యను ఫొటో తీసి, అది ఏ ప్రాంతానిదో వివరిస్తూ 9440111559 నెంబర్‌కు వాట్సాప్ ద్వారా పంపించండి. సమస్య తీవ్రతను బట్టి మీ పేరు, ఊరు వివరాలతో 'ఆంధ్రజ్యోతి'లో ప్రచురిస్తాం.

ప్రభుత్వ ఆసుపత్రుల్లో మెరుగైన వైద్యం

- వైద్య శాఖ జాయింట్ కమిషనర్ శ్రీదేవి

పాతబగ్గాం (గజపతినగరం రూరల్)జనవరి 5: కార్పొరేట్ ఆసుపత్రులకు దీటుగా ప్రభుత్వ ఆసుపత్రుల్లో అందిస్తున్న మెరుగైన సేవలను రోగులకు సద్వినియోగం చేసుకోవాలని వైద్య, ఆరోగ్య శాఖ రాష్ట్ర జాయింట్ కమిషనర్, జిల్లా నోడల్ అధికారి శ్రీదేవి అన్నారు. శుక్రవారం మండలంలోని పాతబగ్గాం, గంగచోళ్లపెంట, సీతారామపురం, పిడిశీల గ్రామాల్లో జన్మభూమి మా ఊరు కార్యక్రమాలు నిర్వహించారు. పాతబగ్గాంలో సభలో ఆమె పాల్గొని మాట్లాడారు. ప్రభుత్వం వైద్యానికి కోట్లాది రూపాయలను వెచ్చిస్తున్నట్లు తెలిపారు గర్భిణుల్లో రక్తహీనత సమస్య లేకుండా వైద్య సిబ్బంది చర్యలు తీసుకోవాలన్నారు. పౌష్టికాహారంతోపాటు ఉచిత వైద్య పరీక్షలు నిర్వహిస్తున్నట్లు చెప్పారు. రానున్న మూడేళ్లలో మాతాశిశు మరణాలు ఘననీయంగా తగ్గాయన్నారు. గ్రామీణస్థాయిలో రోగులు వైద్యులు సూచించిన మందులను పూర్తి స్థాయిలో వాడక పోవడంతో సమస్యలు తలెత్తుతున్నాయన్నారు. ప్రభుత్వం సరఫరా చేసిన కిట్‌లను అర్హులంతా సద్వినియోగం చేసుకోవాలన్నారు. ప్రభుత్వం కొత్తగా మహా ప్రస్థానం పథకాన్ని అమలు చేస్తోందన్నారు. చంద్రన్న సంచార పథకంతో పాటు 102, 104 వాహనాల ద్వారా రోగులకు వైద్య సేవలందిస్తున్నట్లు పేర్కొన్నారు. ఎంపీపీ గంట్యాడశ్రీదేవి మాట్లాడుతూ జన్మభూమిలో వచ్చిన దరఖాస్తుల్లో అర్హులకు సంక్షేమ పథకాలు మంజూరు చేస్తామన్నారు. విద్యార్థుల సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. సామూహిక సీమంతాలు జరిపించారు.అనంతరం గ్రామంలో డిజిటల్ క్లాస్ రూమ్‌ను ఆమె ప్రారంభించారు. సీహెచ్‌సీ చైర్మన్ ఎం. వెంకటరమణ, టీడీపీ జిల్లా నేత రావిశ్రీధర్, సర్పంచ్ లెంక పద్మ , ఎంపీడీవో బి. ఈశ్వరరావు , ఏపీవో కృష్ణవేణి, మండల అధికారులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న కమిషనర్ శ్రీదేవి

సంక్షిప్తం

దాతలకు సన్మానం



దాతలను సన్మానిస్తున్న దృశ్యం

లోగిశ (గజపతినగరం రూరల్) జనవరి 5: లోగిశ గ్రామంలోని జిల్లా ఉన్నతపాఠశాల అభివృద్ధికి ఆర్థికసాయం చేసిన గ్రామ సర్పంచ్ అమ్మన్నమ్మతో పాటు పలువురి దాతలకు శుక్రవారం హెచ్‌ఎం డి.తిరుపతిరావు ఆధ్వర్యంలో సన్మానించారు. ముందుగా గ్రామంలో మరుగుదొడ్లపై విద్యార్థులతో అవగాహన ర్యాలీ నిర్వమించారు. విద్యార్థులకు రంగువల్లులు , గేయ పోటీలు నిర్వహించి విజేతలకు బహుమతులను ప్రదానం చేశారు. ఉపాధ్యాయులు డి.వి.కె. ప్రసాద్, వెంకటరావు, శ్రీనివాస్, హరతి, తదితరులుపాల్గొన్నారు.

మరుగుదొడ్లకు శంకుస్థాపన



శంకుస్థాపన చేస్తున్న ఎస్ఐ

గజపతినగరం రూరల్ జనవరి 5: స్థానిక పోలీస్ స్టేషన్ ఆవరణలో ప్రజా మరుగుదొడ్ల నిర్మాణానికి శుక్రవారం ఎస్ఐ పి.వరప్రసాద్ శంకుస్థాపన చేశారు. వివిధ పనుల కోసం స్టేషన్‌కు వచ్చి న వారు అత్యవసర సమయంలో మరుగుదొడ్ల సౌకర్యంలేక ఇబ్బంది పడకుండా ఈమేరకు చర్యలు తీసుకున్నట్లు ఆయన తెలిపారు. రెండు మరుగుదొడ్ల నిర్మాణానికి ప్రభుత్వం రూ. 30వేలు మంజూరు చేయనున్నట్లు ఎంపీడీవో బి. ఈశ్వరరావు తెలిపారు. ప్రతీ ప్రభుత్వ కార్యాలయంలో మరుగుదొడ్లు నిర్మాంచాలని కోరారు. ఈకార్యక్రమంలో ఈసీ తిరుమలరావు తదితరులు పాల్గొన్నారు.

పాఠశాలల్లో సమస్యలపై వినతి



తహసీల్దార్‌కు వినతి పత్రమిస్తున్న యూటీఎఫ్ నాయకులు

దత్తిరాజేరు, జనవరి 5: ప్రభుత్వ పాఠశాలల్లో సమస్యలను పరిష్కరించాలని కోరుతూ యూటీఎఫ్ నాయకులు శుక్రవారం పెదకాద గ్రామంలోని జన్మభూమి గ్రామసభలో తహసీ ల్దార్ కల్పవల్లికి వినతి పత్రం అందజేశారు. సమస్యలను ఉన్నతాధికార్లు దృష్టికి తీసుకువెళ్తానని తహసీల్దార్ తెలిపారు. కార్యక్రమంలో యూటీఎఫ్ నేతలు సి.హెచ్. భాస్కరరావు, పి. రాంప్రసాద్, కె. అప్పారావు, లక్ష్మణరావు, ఎం. పార్వతీశం పాల్గొన్నారు.

విజయనగరం

- విజయనగరం టౌన్ - క్రైం
- రింగురోడ్డు - బాబామెట్ట

నియోజకవర్గం

ప్రజల్లో చైతన్యం తీసుకురండి

శృంగవరపుకోట రూరల్ జనవరి5:ఎన్ఎస్ఎస్ వలంటీర్లు ప్రజల్లో స్ఫూర్తిదాయకమైన చైతన్యం తీసుకురావాలని ఎస్.కోట ప్రభుత్వ కళాశాల ప్రిన్సిపాల్ సురేష్‌కుమార్ పిలుపునిచ్చారు. ఈమేరకు శుక్రవారం కళాశాలకు చెందిన వలంటీర్ల ఆధ్వర్యంలో పోతనాపల్లి, సంత గైరమ్మపేట గ్రామాల్లో సేవా శిబిరాలు ఏర్పాటయ్యాయి. శిబిరాలను సర్పంచ్‌లు కూనిరెడ్డి ఉమమహేశ్వరి, గోగాడ సత్యవతి ప్రారభించారు.


శిబిరాన్ని ప్రారంభిస్తున్న ప్రిన్సిపాల్

సంక్షిప్తం


మాట్లాడుతున్న సంఘ ప్రతినిధులు

కోడి పందాలు నిర్వహిస్తే చర్యలు తీసుకోండి

దాసన్నపేట, జనవరి5:సంక్రాంతి పండుగను పురస్కరించుకుని కోడి, పొట్టేళ్ల పందాలు నిర్వహించే వారిపై చర్యలు తీసుకోవాలని గోవులు, జంతువుల సంరక్షణ సంఘం జిల్లా కార్యదర్శి, సహాయ కార్యదర్శులు తెరుపల్లి శ్రీనివాసరావు, మదిల సోంబాబులు డిమాండ్ చేశారు. శుక్రవారం బుంగవీధిలోని సంఘ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో వారు మాట్లాడారు. మూగజీవాలతో పందాలు ఆడేవారిపై జంతు చట్టాల కింద కేసులు నమోదు చేయాలన్నారు. జిల్లాలో పందాలు నిర్వహించకుండా ఎస్పీ చొరవ తీసుకుని అన్ని పోలీస్‌స్టేషన్ల అధికారులకు ఆదేశాలు జారీ చేయాలని తెలిపారు. నిర్వాహకులపై జంతు ప్రేమికులు, సంరక్షణ సంఘాల ప్రతినిధులు జిల్లాలో ఎక్కడైనా ఇటువంటి పందాలు నిర్వహిస్తే తమ దృష్టికి తీసుకురావాలని కోరారు.


క్యాలెండర్ ఆవిష్కరిస్తున్న దృశ్యం

క్యాలడర్ ఆవిష్కరణ

విజయనగరం టౌన్, జనవరి 5: విజయనగరం పట్టణంలోని రైల్వేస్టేషన్ రోడ్డులోవున్న వనంగుడిలో ధనలక్ష్మీ జ్యూయలర్స్ సంస్థ ప్రతినిధులు పైడితల్లి అమ్మవారి ఫొటోలతో కూడిన క్యాలండర్‌ను రూపొందించారు. ఈ క్యాలెండర్‌ను శుక్రవారం జ్యూయలర్స్ ఎండీ శ్రీరామ్, ఆలయ ఈవో భానురాజా, అధికారులు, అర్చకులు ఆవిష్కరించారు

బెల్టుషాపుపై ఎక్సైజ్ టాస్క్‌ఫోర్సు దాడి

విజయనగరం క్రైం, జనవరి5: కేఎల్‌పురంలో బెల్టుషాపుపై శుక్రవారం ఎక్సైజ్ టాస్కుపోర్సు పోలీసులు దాడి చేసి 96 మద్యం సీసాలు స్వాధీనం చేసుకున్నారని ఈఎసటీఎఫ్ ఇన్‌చార్జి ఇన్‌స్పెక్టర్ పి.రాజగోపాలరావు తెలిపారు. బెల్టుషాపు నిర్వహిస్తున్న బి.లక్ష్మణరావు, పి.సూరిబాబులను అదుపులోకి తీసుకున్నామన్నారు. తదుపరి చర్యల నిమిత్తం విజయనగరం ఎక్సైజ్ రూరల్ స్టేషన్‌కు అప్పగించామని తెలిపారు. ఈ దాడిలో ఈఎస్‌టీఎఫ్ సిబ్బంది పాల్గొన్నారు.

అర్హులందరికీ సంక్షేమ ఫలాలు

- మున్సిపల్ చైర్మన్ రామకృష్ణ
- రేషన్ కార్డులు, పింఛన్లు పంపిణీ

విజయనగరం టౌన్, జనవరి 5:పేదల సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యమని, అర్హులందరికీ సంక్షేమ ఫలాలు అందిస్తామని మున్సిపల్ చైర్మన్ రామకృష్ణ చెప్పారు. శుక్రవారం పట్టణంలోని 17, 37 వార్డుల్లో జన్మభూమి కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర విభజనానంతరం ఆంధ్రప్రదేశ్‌కు ఎన్నో ఆర్థిక కష్టాలు వచ్చినా సంక్షేమ పథకాలు పూర్తిస్థాయిలో అమలుచేస్తున్నామని చెప్పారు. విజయనగరం మున్సిపాలిటీ ఆధ్వర్యంలో గత మూడున్నర ఏళ్ల కాలంలో ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టామన్నారు. 14 రోడ్లను విస్తరణకు ప్రతిపాదించామని, త్వరలో ఆరేడు రోడ్లు పూర్తవ్వనున్నాయని తెలిపారు. మిగతా రోడ్లను మార్చి నెలాఖరులోగా పూర్తి చేసేందుకు ప్రణాళిక సిద్ధం చేశామన్నారు. పేదలకు రూ.200లకే కుళాయి కనెక్షన్ ఇస్తున్నామని తెలిపారు. అనంతరం కొత్తరేషన్ కార్డులు, పింఛను మంజూరు పత్రాలను పంపిణీ చేశారు. కార్యక్రమంలో కౌన్సిలర్లు కంది మురళీనాయుడు, ఆదుర్తి వాసుదేవ్, వైస్ చైర్మన్ కనకల మురళీమోహన్, టీడీపీ నాయకులు డాక్టరు వీఎస్ ప్రసాద్, కరణం విజయకుమారి, టీడీపీ నాయకులు, మున్సిపల్ అధికారులు పాల్గొన్నారు.




వార్డు సభలో మాట్లాడుతున్న మున్సిపల్ చైర్మన్ రామకృష్ణ, జొన్నవలసలో క్రీడాకారులను అభినందిస్తున్న కార్యదర్శి

జన్మభూమిలో క్రీడలకు ప్రాధాన్యం

విజయనగరం స్పోర్ట్సు, జనవరి 5: జన్మభూమి మా ఊరు కార్యక్రమంలో జిల్లా క్రీడాభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో విద్యార్థులకు క్రీడా పోటీలు నిర్వహిస్తున్నామని స్కూల్ ఫెడరేషన్ కార్యదర్శి కోరాడ వెంకటప్రభావతి తెలిపారు. విజయనగరం మండలం, పట్టణంలో ఈ నెల 11 వరకు విద్యార్థినులకు తొక్కుడు బిళ్ల, స్కిప్పింగ్, ఖోఖో, కబడ్డీ, వాలీబాల్ పోటీలు, విద్యార్థులకు కోతికొమ్మచ్చి, కబడ్డీ, ఖోఖో పోటీలు నిర్వహిస్తున్నామన్నారు. జొన్నవలస జిల్లా పరిషత్ పాఠశాలలో బాలికలకు శుక్రవారం ఖోఖో పోటీలు నిర్వహించారు. పోటీలను కార్యదర్శి ప్రభావతితో పాటు డీఎస్‌డీఏ ఎన్.సూర్యారావులు పరిశీలించారు. కార్యక్రమంలో పాఠశాల పీఈటీలు, ఉపాధ్యాయులు, విద్యార్థినీ విద్యార్థులు, గ్రామస్థులు పాల్గొన్నారు.

వ్యక్తిగత శుభ్రతతో సంపూర్ణ ఆరోగ్యం

- ఎన్ఎస్ఎస్ జిల్లా అధికారి సూర్యనారాయణ
- విజేతలకు బహుమతి ప్రదానం

దాసన్నపేట, జనవరి5:వ్యక్తిగత పరిశుభ్రత పాటిస్తే వ్యాధులు దరిచేరవని ఆరోగ్యంగా ఉంటారని ఎన్ఎస్ఎస్ ప్రోగ్రామ్ జిల్లా అధికారి ఎన్.వి.ఎస్.సూర్యనారాయణ అన్నారు. శుక్రవారం ఎంఆర్ డిగ్రీ కళాశాల ఎన్ఎస్ఎస్ యూనిట్ 1,2 పీవోలు ఎం.నాగమణి, శాంతిప్రియల ఆధ్వర్యంలో జొన్నగుడ్డిలోని ఎరుకులపేట, పెద్దవీధి పాఠశాలల్లో శుభ్రతపై అవగాహన సదస్సు నిర్వహించారు. తొలుత విద్యార్థులతో కలిసి ర్యాలీ చేశారు. క్విజ్ పోటీలు నిర్వహించి బహుమతులు అందజేశారు. ఈసందర్భంగా సూర్యనారాయణ మాట్లాడుతూ ప్రతీ విద్యార్థి వ్యక్తిగత, పరిసరాల శుభ్రత పాటించాలన్నారు. భోజనానికి ముందు, తర్వాత చేతులు శుభ్రం చేసుకోవాలని తెలిపారు. ఎంఆర్ డిగ్రీ కళాశాల ఎన్ఎస్ఎస్ ఆధ్వర్యంలో సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని చెప్పారు. శుక్రవారం నాటికి ఈ ఈ శిబిరం మూడో రోజుకు చేరిందని చెప్పారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలు, విద్య, వైద్యం, మరుగుదొడ్ల నిర్మాణం తదితర అంశాలపై గ్రామస్థులకు వలంటీర్లు అవగాహన కల్పిస్తారని చెప్పారు. కళాశాల ప్రిన్సిపాల్ ఎన్.నాగమణి, వలంటరీలు ఎం.సత్యనారాయణ, ఎ.వినీత, ఎం.భార్గవి, ఉపాధ్యాయులు, విద్యార్థులు, గ్రామస్థులు పాల్గొన్నారు.



జొన్నగుడ్డిలో ర్యాలీ చేస్తున్న అధ్యాపకులు, ఉపాధ్యాయులు

సోలార్ విద్యుత్‌పై ప్రచారం

- విద్యార్థులు, తల్లిదండ్రులకు అవగాహన
- త్వరలో మున్సిపల్ పాఠశాలల్లో ఫ్లెక్సీలు

విజయనగరం టౌన్, జనవరి5:సోలార్ విద్యుత్ వినియోగంపై విద్యార్థులకు అవగాహన కల్పించేందుకు విజయనరం మున్సిపాలిటీ నిర్ణయించింది. విద్యార్థి దశ నుంచి వివరించడం ద్వారా రానున్న కాలంలో సోలార్ విద్యుత్ వినియోగాన్ని పట్టణంలో పెంచాలన్న ఉద్దేశంలో మున్సిపాలిటీ ఉంది. పట్టణంలోని మున్సిపల్ కార్యాలయానికి ఆరు నెలల క్రితమే సోలార్ వెలుగు రాగా, ద్వారపూడి వద్ద ఒక మెగావాట్ విద్యుత్ ఉత్పత్తిని మున్సిపాలిటీ చేసుకుంటున్నది. మున్సిపాలిటీ అవసరాలు పోనూ కొంతవిద్యుత్‌ను ఏపీఈపీడీసీఎల్‌కు విక్రయించేందుకు ఒప్పందం కూడా కుదుర్చుకుంది. సోలార్ విద్యుత్‌ని వినియోగించడం ద్వారా బిల్లులు తక్కువగా రావడంతో పాటు కాలుష్యం కూడా తగ్గే అవకాశం ఉంది.


మున్సిపాలిటీ భవనంపై ఏర్పాటు చేసిన సోలార్ ప్యానెళ్లు

ఫ్లెక్సీలతో ప్రచారం

విజయనగరం పట్టణంలోని మున్సిపాలిటీ ఆధ్వర్యంలో 45 ప్రాథమిక, 3ఉన్నత, ఒక అడ్వాన్స్‌డ్ ఫౌండేషన్ కోర్సు బోధించే స్కూల్ ఉంది. అన్ని పాఠశాలల్లోనూ ఫ్లెక్సీలు ఏర్పాటు చేయనున్నారు. వీటిలో సోలార్ వినియోగం వల్ల కలిగే ప్రయోజనాలను ఉంచుతారు. విద్యార్థులు, వారి తల్లిదండ్రులకు ఉపాధ్యాయుల ద్వారా అవగాహన కల్పించేందుకు ప్రణాళికలు సిద్ధం చేశారు. సోలార్ వినియోగంపై విద్యార్థుల్లో చర్చా కార్యక్రమాలు నిర్వహించేందుకు మున్సిపాలిటీ బృహత్తర ఆలో చనకు శ్రీకారం చుట్టింది. ఫ్లెక్సీలు ఏర్పాటుకు సంబంధించి ఇప్పటికే మున్సిపాలిటీ నెడ్‌క్యాప్, ఇంజనీర్ల నుంచి సమాచారాన్ని సేకరించింది. ఈ సమాచారాన్ని ఫ్లెక్సీలో సిద్ధం చేయను న్నారు. సంక్రాంతి పండుగ అనంతరం పాఠశాలలు పునఃప్రారంభం కాగానే ఫ్లెక్సీలు ఏర్పాటు చేసి విద్యార్థులకు సోలార్ వినియోగంపై అవగాహన కల్పించనున్నారు. మున్సిపల్ కార్యాలయంతో పాటు, ద్వారపూడిలో ఒక మెగావాట్ విద్యుత్ ఉత్పత్తి చేసే ప్రాజెక్టు ఫొటోలను కూడా మున్సిపాలిటీ సిద్ధం చేసింది.

విద్యా వికాసంపై సదస్సు

విజయనగరం (ఆంధ్రజ్యోతి), జనవరి 5:పట్టణంలోని కోట వద్ద జన్మభూమి- మా ఊరు కార్యక్రమంలో భాగంగా శుక్రవారం విద్యా వికాసంపై సదస్సు నిర్వహించారు. ఏఎఫ్‌సీ కోఆర్డినేటర్ హరీష్ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ రవీంద్ర పాల్గొని మాట్లాడారు. విద్యాభివృద్ధికి ప్రభుత్వం పెద్దపీట వేస్తుందన్నారు. మున్సిపాలిటీలోని పాఠశాలలను కార్పొరేట్ స్కూల్స్‌గా తీర్చిదిద్దుతున్నామని చెప్పారు. అంగన్‌వాడీ కేంద్రాలను ప్రీస్కూల్స్‌గా ఏర్పాటు చేశామన్నారు. ఆంగ్లబోధనలో విద్యను అందిస్తున్నామని చెప్పారు. మున్సిపల్ పాఠశాలల్లో అన్ని వసతులు కల్పిస్తామని తెలిపారు. పాఠశాలల బలోపేతానికి అందరూ సహకరించాలని కమిషనర్ కోరారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు, సంఘ నాయకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

ప్రైవేటు స్కూల్‌లో ఉద్యోగావకాశాలు

విజయనగరం టౌన్, జనవరి 5: పట్టణంలోని గురజాడ స్కూల్‌లో బయాలజీ, గణితం సబ్జెక్టులు బోధించేందుకు ఉపాధ్యాయులు కావాలని జిల్లా ఉపాధికల్పనాధికారి శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఎంఎస్సీ, బీఎస్సీ అర్హత గల వారు దరఖాస్తు చేసుకోవాలని, ఈ నెల9న జిల్లా ఉపాధి కల్పనాధికారి కార్యాలయానికి విద్యార్హతలతో కూడిన ధ్రువపత్రాలతో హాజరుకావాలని కోరారు.

మరుగుదొడ్లపై అవగాహన పెరగాలి : ఎంపీపీ

బొప్పడాం,(నెల్లిమర్ల),జనవరి 5 : మరుగుదొడ్ల ఆవశ్యకతపై ప్రతి విద్యార్థికి అవగాహన ఉండాలని ఎంపీపీ సువ్వాడ వనజాక్షి అన్నారు. బొప్పడాం, ఒమ్మి గ్రామాల్లో శుక్రవారం జరిగిన కార్యక్రమాల్లో ఆమె ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా జాగృతి లక్కీ డ్రా లో గెలుపొందిన ఎస్.శ్రీవెన్నెల, ఎం.తరుణ్, టి.పవిత్ర అనే విద్యార్థులకు బహుమతులు అందజేశారు. ఎంపీడీవో కె.రాజ్‌కుమార్, డీటీ షేక్ ఇబ్రహీం, ఎంఈవో ఎ.కృష్ణారావు, బొప్పడాం ఎంపీటీసీ మాలతి, సర్పంచ్ బొంతు శంకరరావు, టీడీపీ నాయకుడు బొంతు వెంకటరమణ, దన్నాన రామూర్తి , అంబళ్ల రమణ, రెడ్డి సత్యం పాల్గొన్నారు.

సంక్షిప్తం

ఘనంగా సీమంతాలు

రెడ్డికంచేరు (భోగాపురం), జనవరి5: రెడ్డి కంచేరు అంగన్‌వాడీ కేంద్రంలో శుక్రవారం ఘనంగా సీమంతాలు నిర్వహించారు. ఎంపీపీ కర్రోతు బంగార్రాజు, ఎంపీటీసీ నీలాపు సూర్యలక్ష్మి, సర్పంచ్ బంగారమ్మ, ఏసీడీపీవో ఆరుద్ర, అంగన్‌వాడీ వర్కర్ పద్మ పాల్గొన్నారు.

సీపీఎం బహిరంగ సభకు తరలిరండి

భోగాపురం: పార్వతీపురంలో ఈనెల 9న నిర్వహించనున్న సీపీఎం బహిరంగ సభకు అందరూ హాజరుకావాలని ఆ పార్టీ నేత జగన్మోహనరావు అన్నారు. ఈ మేరకు శుక్రవారం స్థానిక వసతి గృహ ఆవరణలో గోడపత్రిక విడుదల చేశారు.

మాజీ ఎమ్మెల్యే 'బడుకొండ'కు మాతృ వియోగం



భౌతికకాయం వద్ద ఎమ్మెల్యే పతివాడ

డెంకాడ, జనవరి5: నెల్లిమర్ల మాజీ శాసనసభ్యుడు, సీనియర్ వైసీపీ నేత బడుకొండ అప్పలనాయుడు తల్లి పార్వతమ్మ (85) స్వగ్రామం మోపాడలో శుక్రవారం ఉదయం స్వర్గస్థులయ్యారు. ఆమె అంత్యక్రియలు శనివారం ఉదయం నిర్వహించనున్నట్లు తెలిపారు. వైసీపీ నేత మజ్జి శ్రీనివాసరావు(చిన్నశ్రీను), నెల్లిమర్ల ఎమ్మెల్యే పతివాడ నారాయణస్వామి నాయుడు, డెంకాడ ఎంపీపీ కంది చంద్రశేఖర్‌రావు , జడ్పీటీసీ పతివాడ అప్పలనారాయణ తదితరులు బడుకొండ అప్పలనాయుడు కుటుంబాన్ని పరామర్శించారు.

పూరిల్లు దగ్ధం

కొండగుంపాం (నెల్లిమర్ల), జనవరి5: కొండగుంపాంలో గురువారం మొయిద ప్రకాష్‌కు చెందిన పూరిల్లు దగ్ధమైంది. ప్రమాదం ఏ విధంగా సంభవించిందో తెలియరాలేదు. వీఆర్‌వో అప్పారావు వివరాలు సేకరించారు.

చీరల పంపిణీ

నెల్లిమర్ల, జనవరి 5 : పెంతెకొస్తు చర్చిలో శుక్రవారం రెచెల్ మినిస్ట్రీ ఫర్ వెల్ఫేర్ సొసైటీ ఆధ్వర్యంలో మహిళలకు 60 చీరలు, 70 దుప్పట్లు పంపిణీ చేశారు. ఆల్ ఇండియా క్రిస్టియన్ కౌన్సిల్ జిల్లా కోశాధికారి రెవరెండ్ ఎ.జయప్రకాష్, ఎ.ప్రకాశం, ఏస్తేరులు పాల్గొన్నారు.

సినిమాలు

నెల్లిమర్ల	
సాయిసుభద్ర :	ఎంసీఏ
శ్రీనివాస :	సారథి
పూసపాటిరేగ	
శ్రీసాయికృష్ణ :	ఒక్కక్షణం
భోగాపురం	
గోపాలకృష్ణ :	ఎంసీఏ

పేదల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం



భోగాపురం: ఎంపీపీకి సమస్య వివరిస్తున్న స్థానికుడు



పూతికపేటలో ఉపకార వేతనాలు పంపిణీ చేస్తున్న రవిశేఖర్

పూతికపేట (నెల్లిమర్ల), జనవరి 5 : పేదల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయమని టీడీపీ జిల్లా ఉపాధ్యక్షుడు సువ్వాడ రవి శేఖర్ అన్నారు. శుక్రవారం పూతికపేటలో జన్మభూమి గ్రామ సభ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. అర్హులందరికీ సామాజిక పింఛన్లు, రేషన్ కార్డులు మంజూరు చేస్తున్నామని వివరించారు. రాష్ట్రం ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నా.. ప్రజా సంక్షేమం విషయంలో ముఖ్యమంత్రి చంద్రబాబు ఎక్కడా రాజీ పడడం లేదన్నారు. అనంతరం నూతనంగా మంజూరైన రేషన్ కార్డులను లబ్ధిదారులకు ఆయన పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ లెంక మంగమ్మ, పార్టీ నేతలు మడ్డు సూర్యనారాయణ, కర్రోతు రాజినాయుడు, అవనాపు సత్యనారాయణ, లక్ష్మునాయుడు (భీమ), ఎడ్ల లక్ష్మి, వైసీపీ నేత ఎడ్ల గోవిందరావు, లెంక గోవిందరావు, తదితరులు పాల్గొన్నారు.

అర్హులందరికీ సంక్షేమ పథకాలు:ఎంపీపీ

భోగాపురం: రాజకీయాలకు అతీతంగా అర్హులందరికీ సంక్షేమ పథకాలు అందజేయడానికి ప్రభుత్వం కృషిచేస్తుందని ఎంపీపీ కర్రోతుబంగార్రాజు అన్నారు. రెడ్డికంచేరు, బైరెడ్డిపాలెం గ్రామాల్లో నిర్వహించిన జన్మభూమి మాఊరు కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. అందరూ ఐక్యంగా ఉండి గ్రామాభివృద్ధికి కృషి చేయాలన్నారు. తమకెలాంటి బిల్లులు అందలేదని కొందరు అధికారుల దష్టికి తీసుకొచ్చారు. ఈ కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ కర్రోతు సత్యనారాయణ, ఎంపీటీసీ నీలాపు సూర్యలక్ష్మి, సర్పంచ్ సీరపు బంగారారమ్మ, ఎంపీడీవో ఎచ్చెర్ల పద్మజ, తహసీల్దార్ శ్రీకాంత్, డీటీ సత్యనారాయణ, ఏసీడీపీవో ఆరుద్ర, ఎంఈవో రమణమూర్తి, ఏవో నిర్మల, ఏపీఎం పద్మ, ఆర్‌డబ్ల్యూఎస్ జేఈ తిరుపతి నాయుడు, నాయకులు నీలాపు అప్పలరామిరెడ్డి, సీరపు గురునాథరెడ్డి, సీరపువంశీ పాల్గొన్నారు.

డెంకాడ: మోపాడ, మోదవలస, బంగార్రాజుపేట, కొండ్రాజుపేట గ్రామాల్లో జన్మభూమి- మా ఊరు కార్యక్రమం నిర్వహించారు. ముందుగా ప్రతిజ్ఞ చేసి.. విద్య మౌలిక వసతులపై ప్రజలకు అవగాహన కల్పించారు. ఎంపీపీ కంది చంద్రశేఖర్‌రావు , జడ్పీటీసీ పతివాడ అప్పలనారాయణ మాట్లాడుతూ ప్రభుత్వం విద్య, మౌలిక వసతులపై ప్రత్యేక దృష్టి సారించిందని తెలిపారు.

ఈ కార్యక్రమంలో ఎంపీడీవో నిర్మలాదేవి, తహసీల్దార్ రామకృష్ణ, వెలుగు ఏపీఎం అరుణకుమారి పాల్గొన్నారు.

సమస్యల పరిష్కారానికే జన్మభూమి

నెల్లిమర్ల : సమస్యల పరిష్కారానికి జన్మభూమి దోహదపడుతుందని నెల్లిమర్ల నగర పంచాయతీ కమిషనర్ టి.జయరాం అన్నారు. నెల్లిమర్ల రెల్లివీధి పాఠశాల ఆవరణలో జన్మభూమి గ్రామ సభ నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. అందరూ చంద్రన్న బీమాలో చేరాలని, స్వచ్ఛ భారత్, స్వచ్ఛ సర్వేక్షణ్‌కు సహకరించాలని కోరారు. నెల్లిమర్లకు కోట్లాది రూపాయలు మంజూరు అయ్యాయని, వీటితో సీసీ రోడ్లు, కాలువల నిర్మాణం చేపడతామని తెలిపారు. పార్కుల అభివృద్ధికి ప్రణాళికలు సిద్ధం చేశామన్నారు. ఈ సమావేశంలో పార్టీ నాయకులు లెంక అప్పలనాయుడు, చిక్కాల సాంబశివరావు, బయిరెడ్డి నాగేశ్వరరావు, బయిరెడ్డి రమణ, టీఎంసీ గేదెల రాము తదితరులు పాల్గొన్నారు.

అగ్ని ప్రమాద బాధితులను ఆదుకోండి



బియ్యం పంపిణీ చేస్తున్న సాంబశివరావు

తామస్‌పేట (నెల్లిమర్ల),జనవరి 5 : అగ్ని ప్రమాద బాధితులను ప్రభుత్వం ఆదుకోవాలని టీడీపీ నాయకుడు, మాజీ వైస్ ఎంపీపీ చిక్కాల సాంబశివరావు డిమాండ్ చేశారు. తామస్‌పేట అగ్ని ప్రమాద బాధితులకు శుక్రవారం బియ్యం, దుస్తులను ఆయన అందజేశారు. ఒక్కో కుటుంబానికి 25 కిలోల బియ్యంతో పాటు కిరాణా సరుకులు, వంట పాత్రలు అందించారు. బాధితులకు ప్రభుత్వం పక్కా ఇళ్లు మంజూరు చేయాలని ఆయన కోరారు. జూట్ మిల్లు కార్మికులకు తాను అండగా ఉంటానని అన్నారు. తామస్‌పేట, కొండపేట ప్రాంతాల్లో భూమి సమస్య పరిష్కరించాలన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ చిక్కాల అరుణకుమారితో పాటు చిక్కాల సుమతి, తెలుగుదేశం పార్టీ నాయకులు సంతోష్, వానపల్లి వీరభద్రరావు, మాజీ ఉప సర్పంచ్ ముడిమంచి రమణ , జగదీష్, ఆకిరి చంద్రరావు, బాబ్జీ తదితరులు పాల్గొన్నారు.

'జన్మభూమి' పేరుతో మోసం

నెల్లిమర్ల, జనవరి 5 : జన్మభూమి పేరుతో టీడీపీ మరోసారి మోసానికి పాల్పడుతోందని డీసీసీబీ వైస్ చైర్మన్ చనమల్లు వెంకటరమణ విమర్శించారు. శుక్రవారం ఆయన స్వగృహంలో మాట్లాడారు. అర్హులకు పింఛన్లు, రేషన్ కార్డులు మంజూరు చేయడం లేదన్నారు. గ్రామ సభలను మమ అనిపిస్తున్నారన్నారు. సంక్షేమ పథకాల అమలులో వివక్ష చూపుతున్నారని ఆరోపించారు. సంక్రాంతి సరుకుల్లో నాణ్యత లోపించగా, లబ్ధిదారులను మోసం చేస్తున్నారన్నారు. ప్రజల అండతో వైసీపీ నేత జగన్ సీఎం అవుతారని తెలిపారు. వైసీపీ ఎస్సీ సెల్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఆర్. శ్రీనివాసరావు, పార్టీ నేతలు గోవిందరావు, సన్యాసిరావు, ఎస్.శ్రీనివాసరావు పాల్గొన్నారు.

మొయిదలో విద్యార్థుల ర్యాలీ

మొయిద (నెల్లిమర్ల), జనవరి 5 : మొయిద లో ఉన్నత పాఠశాల విద్యార్థులు శుక్రవారం ర్యాలీ నిర్వహించారు. జన్మభూమిపై నినాదాలు చేశారు. మరుగుదొడ్లు నిర్మించుకోవాలని చైతన్యపరిచారు. ఈ కార్యక్రమంలో హెచ్.ఎం. శ్రీనివాసరావు, ఉపాధ్యాయులు, సర్పంచ్ అట్టాడ కృష్ణ, ఎంపీటీసీ సూరిబాబు, పాఠశాల పర్యవేక్షక కమిటీ చైర్మన్ రేవళ్ల గోవిందరావు తదితరులు పాల్గొన్నారు.

విద్యా వికాసంపై అవగాహన సదస్సు



అవగాహన కల్పిస్తున్న దృశ్యం

డెంకాడ, జనవరి 5: చింతలవలస ఎంవీజీఆర్ ఇంజినీరింగ్ కళాశాల ఎన్‌ఎస్‌ఎస్ విభాగం ఆధ్వర్యంలో శుక్రవారం విద్యా వికాసం అనే అంశంపై అవగాహన సదస్సు నిర్వహించారు. ముందుగా బొడ్డవలస, చింతలవలస విద్యార్థులతో ర్యాలీ నిర్వహించారు. ఆ తర్వాత ఎన్‌ఎస్‌ఎస్ పీవో సర్వేశ్వరరావు మాట్లాడుతూ.. ఎన్‌ఎస్‌ఎస్ వాలంటీర్లకు ప్రజలు సహాయ సహకారాలు అందించాలన్నారు. బొడ్డవలస ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు కబడ్డీ, క్రికెట్, తదితర క్రీడా పోటీలను నిర్వహించి విజేతలకు బహుమతులు అందించారు. సర్పంచ్ ఎం.లక్ష్మి, తమ్మినాయుడు, హెచ్‌ఎం ఈశ్వరరావు, అధ్యాపక బృందం శరత్‌చంద్ర శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

ఆరుబయట వద్దు - మరుగుదొడ్లు ముద్దు

జొన్నాడ వద్ద గల లెండీ ఇంజినీరింగ్ కళాశాల ఎన్‌ఎస్‌ఎస్ వాలంటీర్లు దత్తత తీసుకున్న జొన్నాడ, గొలగానిపేట, గ్రామాల్లో శుక్ర వారం మరుగుదొడ్లపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. తొలుత 'ఆరుబయట వద్దు.. మరుగుదొడ్లు ముద్దు 'అనే నినాదంతో వారు ర్యాలీ నిర్వహించారు. అనంతరం వ్యక్తిగత మరుగుదొడ్ల నిర్మాణ ఆవశ్యకతను తెలిపారు. ఇంటింటికీ వెళ్లి సర్వే నిర్వహించి.. ఒక పట్టిక తయారుచేశారు. ప్రిన్స్‌పాల్, ఎన్‌ఎస్‌ఎస్ చైర్మన్ వీవీ రామిరెడ్డి , పీవో నరేంద్ర కుమార్, అధ్యాపకులు ప్రకాష్‌బాబు, నాగమణి, వైస్ ప్రిన్స్‌పాల్ హరిబాబు పాల్గొన్నారు.

సారిపల్లిలో మొక్కలు నాటిన ఎన్‌ఎస్‌ఎస్ విద్యార్థులు

నెల్లిమర్ల, : సారిపల్లి గ్రామంలో విజయనగరం మహారాజ కళాశాల ఎన్‌ఎస్‌ఎస్ విభాగం విద్యార్థులు శుక్రవారం మొక్కలు నాటారు. ఆ తర్వాత ర్యాలీ నిర్వహించారు. మరుగుదొడ్ల నిర్మాణంపై గ్రామస్థులకు అవగాహన కల్పించారు. కళాశాల ప్రిన్సిపాల్ జి.కల్యాణి, ఎన్‌ఎస్‌ఎస్ పీవో సంతోష్‌కుమార్, సర్పంచ్ విభీషణరావు, వెంకటరావు, బాబూరావు పాల్గొన్నారు.

ఓడీఎఫ్ విజేతలకు బహుమతులు



గెలుపొందిన విద్యార్థినికి సైకిల్ అందజేస్తున్న అధికారులు

పూసపాటిరేగ, జనవరి 5: మూడో విడత పాఠశాల స్థాయి ఓడీఎఫ్ విజేతలకు శుక్రవారం స్థానిక విద్యావనరుల కేంద్రం లో ఎంఈవో ప్రకాశరావు బహుమతులు అందజేశారు. చోడమ్మఅగ్రహారంలో నిర్వహించిన జన్మభూమి-మాఊరు కార్యక్రమంలో అధికారులు, ప్రజల సమక్షంలో డ్రా తీశారు. ఇందులో మొదటి బహుమతి పొందిన వెంపడాం జిల్లా పరిషత్ పాఠశాలలో 9వ తరగతి చదువుతున్న మచ్చా రమణమ్మకు సైకిల్ అందజేశారు. రెండో బహుమతిగా కామవరం ప్రాథమిక పాఠశాలలో చదువుతున్న బూర పూర్ణకు ఫ్యాన్ అందజేశారు. మూడో బహుమతిగా వెంపడాం జిల్లా పరిషత్ పాఠశాలలో 8వ తరగతి చదువుతున్న వలిరెడ్డి మహేష్‌కు స్కూల్ బ్యాగ్‌ను అందజేశారు. ఎంపీడీవో నారాయణరావు, మండల ఇంజినీరింగ్ అధికారి శ్రీనివాశరావు, ఏవో ఎ.శ్రీనివాస్ , పాఠశాల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



సమాజంలో రోజూ ఎన్నో సమస్యలు కనిపిస్తున్నా వాటిని ఎలా పరిష్కరించాలో తెలియడం లేదా? మీ ప్రాంత సమస్యలను అధికారుల దృష్టికి తీసుకెళ్లాలని అనుకుంటున్నారా? అయితే ఆ సమస్యను ఫొటో తీసి, అది ఏ ప్రాంతానిదో వివరిస్తూ 97016 48345 నెంబర్‌కు వాట్సాప్ ద్వారా పంపించండి. సమస్య తీవ్రతను బట్టి మీ పేరు, ఊరు వివరాలతో 'ఆంధ్రజ్యోతి'లో ప్రచురిస్తాం.

ఆరో తరగతి ప్రవేశానికి దరఖాస్తుల ఆహ్వానం

తెర్లాం, జనవరి 5: 2018-19 విద్యా సంవత్సరానికి సంబంధించి పెరుమాళి ఏపీ మోడల్ స్కూల్‌లో 6వ తరగతిలో ప్రవేశానికి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్టు పాఠశాల ప్రిన్సిపాల్ కె.ఈశ్వరరావు శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈనెల 10 నుంచి ఫిబ్రవరి 16లోగా దరఖాస్తులు చేసుకోవాలని, ప్రభుత్వ పాఠశాలల్లోనే 5వ తరగతి చదివిని వారు అర్హులని చెప్పారు. ఏప్రిల్ 8న పరీక్ష నిర్వహణ, ఏప్రిల్ 16న ధ్రువపత్రాల తనిఖీ, ఏప్రిల్ 24న మెరిట్ లిస్ట్ విడుదల చేస్తామని పేర్కొన్నారు. అందుకు ఆయా విద్యార్థులు మీసేవ లేదా ఏపీ ఆన్‌లైన్‌లో దరఖాస్తులు చేసుకోవాలన్నారు.

పరిసరాల శుభ్రతతోనే సంపూర్ణ ఆరోగ్యం

గొల్లాది (బాడంగి), జనవరి 5: పరిసరాల శుభ్రతతో సంపూర్ణ ఆరోగ్యం అలవడుతుందని జిల్లా ఇమనైజేషన్ అధికారి ఎం.కిశోర్ కుమార్ అన్నారు. శుక్రవారం గొల్లాదిలో జరిగిన జన్మభూమి కార్యక్రమానికి ఆయన హాజరై, మాట్లాడారు. మహిళలకు ఆరోగ్యం ఎంతో ముఖ్యమని, దినసరి పనులతో పాటు ఇతర విషయాల్లో కూడా మానసికంగా, దృఢంగా ఉండాలంటే ఆరోగ్యం అవసరమన్నారు. అనంతరం అంగన్‌వాడీ సూపరువైజర్ రమణమ్మ ఆధ్వర్యంలో గర్భిణులకు సీమంతాలు చేశారు. ఈ కార్యక్రమంలో ప్రత్యేకాధికారి శ్రీనివాసరావు, తహసీల్దార్ జనార్దనరావు, వీఆర్వో రమణారావు పాల్గొన్నారు. అలాగే పూడివలస, పిన్నవలస గ్రామాల్లో జరిగిన జన్మభూమి సభలో డీటీ ధనం పింఛన్‌లు, రేషన్ కార్డులు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆర్ఐ చంద్రశేఖర్, కార్య దర్శులు, సర్పంచ్‌లు పాల్గొన్నారు.

● విద్యాభివృద్ధికి కృషి చేయాలి

రామభద్రపురం జనవరి 5: విద్యాభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం విశేష కృషి చేస్తుందని, ప్రతి ఒక్కరూ అక్షరాస్యులుగా మారి సంపూర్ణ అక్షరాస్యత సాధించాలని ఎంపీపీ అప్పికొండ శ్రీరాములనాయుడు పిలుపునిచ్చారు. శుక్రవారం కొట్టక్కి, రొంపిల్లి పంచాయతీల్లో ఆయా సర్పంచ్‌ల అధ్యక్షతన జన్మభూమి కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా మా ఊరులో విద్యా వికాసంపై చర్చ కార్యక్రమాన్ని చేపట్టారు. ప్రభుత్వ పాఠశాలల్లో ప్రతి ఒక్కరూ చదవాలని, బడిఈడు పిల్లలను పాఠశాలల్లో చేర్పించేలా తల్లిదండ్రులు కృషి చేయాలని ఎంపీడీవో రామకృష్ణంరాజు, తహసీల్దార్ రత్నకుమార్ కోరారు. అలాగే సామూహిక సీమంతాలు, పశు, ఆరోగ్య శిబిరాలు నిర్వహించారు. అనంతరం ప్రజల నుంచి వినతులు స్వీకరించారు. చంద్రన్న కానుకలు, రేషన్‌కార్డులు, పింఛన్‌లు అందజేశారు.





ఆమిటిలో మాట్లాడుతున్న ఎంపీడీవో భానుమూర్తి, రొంపల్లిలో చంద్రన్న కానుకలు అందిస్తున్న అధికారులు, ప్రజాప్రతినిధులు

● దరఖాస్తుల వెల్లువ

తెర్లాం, జనవరి 5: పణుకువలస, లోచర్ల, కవిరాయనివలస, ఆమిటి గ్రామాల్లో శుక్రవారం జన్మభూమి కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రత్యేకాధికారి కె.పెద్దిరాజుకు ఆయా గ్రామాల ప్రజలు రేషన్ కార్డులు, పింఛన్‌లు, గృహాల కోసం వినతులు అందజేశారు. ఆమిటి గ్రామంలో కొంతమంది యువత వినతులు స్వీకరించడమేనా, వాటికి పరిష్కారం దొరుకుతుందా అంటూ అధికారులను నిలదీశారు. గతంలో ఇచ్చిన వినతులకు నేటి వరకు అతీగతీ లేదని, అలాంటప్పుడు జన్మభూమి ఎందుకు అని ప్రశ్నించారు. అనంతరం ఎంపీడీవో ఎ.భానుమూర్తి మాట్లాడుతూ, ప్రజా సమస్యల కోసం మీ ముందుకు వచ్చామని, ఆర్థికేతరమైన సమస్యలు అక్కడకక్కడే పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. గ్రామాల్లో శతశాతం మరుగుదొడ్ల నిర్మాణానికి యువత ముందుకు రావాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆర్‌డబ్ల్యూఎస్ జేఈ చైతన్యరావు, ఎస్సీ హాస్టల్ సంక్షేమాధికారి బి.సింహాచలం, తెర్లాం పీహెచ్‌సీ వైద్యాధికారి రెడ్డి రవికుమార్ తదితరులు పాల్గొన్నారు.

సంక్షిప్తం



శిబిరంలో మాట్లాడుతున్న వెంకటరావు

రామచంద్రాపురంలో ఎన్‌ఎస్‌ఎస్ శిబిరం

రామచంద్రాపురం (బాడంగి), జనవరి 5: కోడూరు పంచాయతీ రామచంద్రాపురం గ్రామంలో శుక్రవారం ఏర్పాటు చేసిన ఎన్‌ఎస్‌ఎస్ శిబిరాన్ని బాడంగి ప్రభుత్వ జూనియర్ కాలేజీ ప్రిన్సిపాల్ ఎం.వెంకటరావు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, శుక్రవారం నుంచి ఈనెల 11 వరకు ఎన్‌ఎస్‌ఎస్ శిబిరం కోడూరు పంచాయతీ పరిధిలో ఉన్న గ్రామాల్లో నిర్వహించనున్నట్టు చెప్పారు. స్వచ్ఛ గ్రామం జానపదం, దేశభక్తి, ఉద్యోగావకాశాల పోటీ పరీక్షలు, మహిళలకు ముగ్గుల పోటీలు, సైబర్ నేరాల నివారణలో విద్యార్థుల పాత్ర, ఆంగ్లం అన్నింటికి అవసరం అనే వాటిపై అవగాహన కల్పిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ మరిపి సునీత, కో-ఆర్డినేటర్ శంకరరావు, జీవరత్నం మాస్టార్ తదితరులు పాల్గొన్నారు.

సభకు తరలివెళ్లిన జనాలు

బాడంగి, జనవరి 5: ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు బొబ్బిలిలో నిర్వహించిన జన్మభూమి కార్యక్రమానికి మండలం నుంచి ప్రజలు తరలివెళ్లారు. సభకు బాడంగి నుంచి ప్రతి ఒక్క గ్రామం నుంచి రెండు, మూడు బస్సులతో డ్వాక్రా మహిళలు, అంగన్‌వాడీ కార్యకర్తలు, ఉపాధి హామీ వేతనదారులు తరలివెళ్లారు. అలాగే అన్ని గ్రామాలకు చెందిన సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, టీడీపీ నేతలు సభకు వెళ్లారు.

ఎంఈవోగా జగన్నాథం

తెర్లాం, జనవరి 5: తెర్లాం ఎంఈవోగా కోట జగన్నాథం శుక్రవారం పదవీ బాధ్యతలు చేపట్టారు. ఇక్కడ ఇదివరకు పనిచేసిన జె.త్రినాథరావు పదోన్నతిపై జిల్లా కేంద్రానికి బదిలీ కావడంతో ఆ పోస్టు ఖాళీ ఏర్పడింది. ఆ స్థానంలో పెరుమాళి జడ్పీ ఉన్నత పాఠశాల హెచ్‌ఎం కోట జగన్నాథంను ఎంఈవోగా నియమిస్తూ ఉత్తర్వులు జారీ చేశారు.

పార్టీని తాకట్టు పెడితే ఊరుకోం

గుర్ల, జనవరి 5: గుర్ల మండల విప్ సంచాన సన్యాసినాయుడుపై ఎటువంటి కక్ష లేదని గంగిరెడ్లపేటకు చెందిన టీడీపీ మండల అధికార ప్రతినిధి ఉమ స్పష్టం చేశారు. శుక్రవారం ఆయన విలేఖరులతో మాట్లాడారు. టీడీపీకి అన్యాయం చేస్తే ఊరుకోమన్నారు. పార్టీని నమ్ముకుని ఉన్నాం. పార్టీని వైసీపీకి తాకట్టు పెడితే సహించేది లేదన్నారు. గ్రామస్థాయి రాజకీయాలు చేసేటప్పుడు విషయం ఉంటే కూర్చొని చర్చించుకోవాలి. లేకుంటే చేయడం వల్ల నాయకులు, పార్టీ పరువు పోతుందని తెలిపారు.

ఆకట్టుకున్న చేతివృత్తుల స్టాల్



జన్మభూమి సభ వద్ద ఏర్పాటు చేసిన చేతివృత్తుల స్టాల్

బొబ్బిలి రూరల్, జనవరి 5: ముఖ్యమంత్రి చంద్రబాబు పర్యటన సందర్భంగా జన్మభూమి బహిరంగ సభ వద్ద వివిధ శాఖల స్టాల్స్ ఏర్పాటు చేశాయి. ఇందులో గిరిజన సంక్షేమ శాఖ (కురుపాం) విద్యార్థినిలు ఏర్పాటు చేసిన చేతివృత్తుల స్టాల్ అందరినీ ఆకట్టుకుంది. అంబ్రాడింగ్, చేతికుట్టు, ప్లాస్టిక్ వ్యర్థాలు, కాగితాలతో తయారు చేసిన వస్తువులు ఆకట్టుకున్నాయి. దీంతో చేతివృత్తుల ద్వారా విద్యార్థులకు శిక్షణ అందిస్తున్న ఉపాధ్యాయురాలు ప్రమీళ, ప్రిన్సిపాల్ డి.లక్ష్మణరావులను పలువురు అభినందించారు.

రేపు 5కే రన్

చీపురుపల్లి, జనవరి 5: జన్మభూమి కార్యక్రమంలో భాగంగా ఈనెల 7న నిర్వహిస్తున్న 5కే రన్‌ను విజయవంతం చేయాలని ఎంపీడీవో రామకృష్ణ, తహసీల్దార్ ముక్తేశ్వరరావు శుక్రవారం ఒక ప్రకటనలో కోరారు. ఉదయం 6 గంటలకు తహసీల్దార్ కార్యాలయం వద్ద ప్రారంభమవుతుందని, యువత, క్రీడాకారులు హాజరుకావాలని కోరారు.

విద్యార్థులకు క్రీడా దుస్తులు

మెరకముడిదాం, జనవరి 5: బైరిపురం జడ్పీ పాఠశాల విద్యార్థులకు స్థానిక ప్రజాప్రతినిధులు సుమారు రూ.15 వేలు విలువ చేసే క్రీడా దుస్తులు సమకూర్చారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయుడు ఎస్ఎస్ఆర్ ఆచార్యులు మాట్లాడుతూ, గ్రామ సర్పంచ్ కెంగువ ధనుంజయ, ఎంపీటీసీ పప్పల కృష్ణమూర్తి తదితరులు విద్యార్థులకు క్రీడా దుస్తులను అందించడం శుభపరిణామం అన్నారు. క్రీడల్లో రాణిస్తే ఉజ్వల భవిష్యత్తు ఉంటుందని తెలిపారు.

గ్యాస్ సమాచారం

ఈనెల 2న బుక్ చేసుకున్న బొబ్బిలి శ్రీవెంకటేశ్వర గ్యాస్ ఏజెన్సీ పరిధిలో బొబ్బిలి రూరల్, బాడంగి, మక్కువ, తెర్లాం, సీతానగరం, రామభద్రపురం, బలిజిపేట మండలాల వినియోగదారులకు, ఈనెల 3న బుక్ చేసుకున్న బొబ్బిలి పట్టణ వినియోగదారులకు శనివారం గ్యాస్ సరఫరా చేస్తారు.

బొబ్బిలిలో సినిమాలు

సాయిగణపతి	- ఇన్సీడీయస్
శ్రీవాసవి	- ఆమెజాన్
వెంకటకృష్ణ	- ఎంసీఏ
వెంకటేష్	- సారధి
శ్రీలక్ష్మి	- ఒక్క క్షణం
టీబీఆర్	- జుమాంజీ

ప్రథమ చికిత్సపై అవగాహన అవసరం



ప్రథమ చికిత్సపై శిక్షణ ఇస్తున్న దృశ్యం

చీపురుపల్లి, జనవరి 5: ఆపద సమయాల్లో బాధితులకు అందించే ప్రథమ చికిత్సపై ప్రతి ఒక్కరికి అవగాహన ఉండాలని శిక్షకుడు సీహెచ్ అప్పలనాయుడు తెలిపారు. ఇండియన్ రెడ్‌క్రాస్, యువజన సర్వీసు, అగ్నిమాపక శాఖ సంయుక్త ఆధ్వర్యంలో శుక్రవారం చీపురుపల్లి ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో విద్యార్థులకు ప్రథమ చికిత్సపై శిక్షణ ఇచ్చారు. ఈ సందర్భంగా అప్పలనాయుడు మాట్లాడుతూ, రోడ్డు ప్రమాదాలు, పాము కాట్లు, ఇతర ప్రమాదాలు జరిగే సమయంలో ఎటువంటి వ్యక్తికైనా.. ప్రథమ చికిత్స అవసరమన్నారు. వైద్యుల కోసం చూస్తే ప్రాణాలకు ప్రమాదం రావచ్చని, అటువంటి వాటిని సవాల్‌గా తీసుకుని ప్రాణాలు నిలబెట్టాలని సూచించారు. పాము కాటు గురైన వ్యక్తిని.. ఆందోళన పడకుండా కాటుకి గురైన చోట కట్టు కట్టి, రక్తప్రసవాన్ని నిలుపుదల చేయాలి. చికిత్స అందడం ఆలస్యమైతే కట్టుని వేరో చోటుకు మార్చాలని చెప్పారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ డి.తాతారావు, జిల్లా రెడ్‌క్రాస్ ఫీల్డ్ అధికారి డి.గౌరీ శంకర్, కళాశాల ఎన్‌ఎస్‌ఎస్ పీవోలు ఉమ, రామకృష్ణ, ఆశయ యూత్ అధ్యక్షుడు రెడ్డి రమణ, అగ్నిమాపక సిబ్బంది పాల్గొన్నారు.

జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్‌గా 'బొద్దుల'

అమరావతి, జనవరి 5 (ఆంధ్రజ్యోతి): విజయనగరం జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్, సభ్యులను ప్రభుత్వం నియమించింది. చైర్మన్‌గా బొద్దుల శివ సూర్య వెంకట నర్సింగరావుతో పాటు మరో ఐదుగురు సభ్యులను నామినేట్ చేసింది. ఈ మేరకు పాఠశాల విద్యాశాఖ స్పెషల్ చీఫ్ సెక్రెటరీ (ఆన్‌ఛార్జి) గోపాల కృష్ణ ద్వివేది శుక్రవారం ఉత్తర్వులు జారీచేశారు. బొద్దులకు చైర్మన్ పదవి రావడం పట్ల జిల్లావాసులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

సంక్షిప్తం

సీపీఎస్‌ను రద్దు చేయండి

కొత్తవలస, జనవరి 5:సీపీఎస్ రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ ఈనెల 9న చేయనున్న ఆందోళనకు ప్రతి ఒక్కరూ మద్దతు ఇవ్వాలని ఉద్యోగ, ఉపాధ్యాయ సంఘాలు కోరాయి. ఈమేరకు శుక్రవారం స్థానిక ఎన్జీవో హోంలో మండలానికి చెందిన వివిధ ఉపాధ్యాయ సంఘాల ప్రతినిధులు, కొత్తవలస తాలూకా యూనిట్ ఎన్జీవో సంఘం నాయకులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా నాయకులు జి.వెంకట నాయుడు, సీహెచ్ ఈశ్వర అప్పారావు, తారకేశ్వరరావు మాట్లాడుతూ.. ఉద్యోగులకు సంబంధించి పాత పెన్షన్ విధానాన్నే అమలు చేయాలని డిమాండ్ చేశారు.

రేషన్ డీలర్ల సమస్యలు పరిష్కరించాలి

విజయనగరం (ఆంధ్రజ్యోతి), జనవరి5: రాష్ట్రంలోని రేషన్ డీలర్ల సమస్యలు తీర్చి వారిని కూడా ప్రభుత్వ ఉద్యోగులుగా పరగణించి నెలసరి జీతాలు ఇవ్వాలన్నారు రాష్ట్ర రేషన్ డీలర్లు అసోషియేషన్ ప్రెసిడెంట్ బుగత వెంకటేశ్వరరావు. శుక్రవారం రేషన్ డీలర్లు సమస్యలను సిఎం దృష్టికి తీసుకువెళ్లి తమ సమస్యలను తీర్చాలంటూ మంత్రి సుజయ్‌కృష్ణరంగారావు, జెడ్పిచైర్‌పర్సన్ శోభాస్వాతిరాణికి బొబ్బిలిలో వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా రేషన్ డీలర్లు అసోషియేషన్ అధ్యక్షుడు బుగత వెంకటేశ్వరరావు మాట్లాడుతూ రాష్ట్రం, జిల్లాలో రేషన్ డీలర్లు పరిస్థితి అగమ్యగోచరంగా ఉంది,వారి సమస్యలను తీర్చే విధంగా రాష్ట్ర ప్రభుత్వం ముందుకు రావాలన్నారు. డీలర్లును కూడా పిడిఎస్ ఉద్యోగులుగా భావించి నెలకు రూ.30వేలు జీతం ఇవ్వాలని వారు డిమాండ్ చేశారు. జిల్లా అధ్యక్షుడు సముద్రపు రామారావు మాట్లాడుతూ ప్రజలకు రేషన్ ఇస్తున్నప్పుడు సరుకుల్లో వచ్చే దుమ్ము, దూళీ పీల్చడం వలన శ్వాసకోశ వ్యాధులతో బాధపడుతున్నారని చెప్పారు. ప్రభుత్వ ఉద్యోగులకు ఇచ్చినట్టే హెల్త్ కార్డులు, ఇన్సూరెన్సు మంజూరు చేయాలని అన్నారు. గతంలో మాదిరిగా రేషన్ డీలర్లకు రావాల్సిన ఎండిఎం, అన్న పూర్ణ బియ్యం, ఐసిడిఎస్‌కు సరఫరా చేసే నిత్యావసర వస్తువులుకు వెంటనే పెరిగిన కమీషన్‌ను మంజూరు చేసే విధంగా ఆదేశాలు జారీ చేయాలన్నారు.

మరుగుదొడ్ల వినియోగంతోనే ఆరోగ్యం

- విజయనగరం ఎమ్మెల్యే మీసాల గీత
- కోరుకొండలో జన్మభూమి గ్రామసభ

విజయనగరం రూరల్, జనవరి 5:గ్రామీణ ప్రాంతాల్లో ఆరు బయట మలవిసర్జనకు స్వస్తిపలకాలని, ప్రతి ఒక్క ఇంటిలో మరుగుదొడ్డి నిర్మించుకున్నట్టయితే గ్రామాల్లో వ్యాధులు ప్రబలవని శాసనసభ్యురాలు మీసాల గీత అన్నారు. శుక్రవారం మండలంలోని కోరుకొండ గ్రామంలో నిర్వహించిన జన్మభూమి మా ఊరు కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ కోరుకొండ గ్రామంలో పూర్తిస్థాయిలో మరుగుదొడ్ల నిర్మాణం చేపట్టడం అభినందనీయమన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు రాష్ట్రాన్ని స్వచ్ఛంధ్ర ప్రదేశ్‌గా తీర్చిదిద్దడానికి ఎంతగానో కృషి చేస్తున్నారన్నారు. ఆయనకు సహకారం అందించాలని కోరారు. అనంతరం గర్భిణీలకు సామూహిక సీమంతాలు చేశారు. కార్యక్రమంలో ఎంపీడీవో శ్రీరామ్మూర్తి, ఏపీఎం అరుణ, ఏపీవో శ్రీనివాస్, ఎంపీటీసీ సభ్యుడు బంగారునాయుడు, తదితరులు పాల్గొన్నారు.

విద్యా వికాసంపై ర్యాలీ

జమ్ము ప్రాథమిక పాఠశాల హెచ్‌ఎం మంత్రి రామ్మోహన్ ఆధ్వర్యంలో విద్యావికాసం కార్యక్రమం శుక్రవారం నిర్వహించారు. విద్యార్థులతో కలిసి గ్రామంలో ర్యాలీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థి దశ నుంచే ప్రతి ఒక్కరూ ఆరోగ్యంపై శ్రద్ధ చూపాలన్నారు. కార్యక్రమానికి ముందు విద్యార్థులు వేసిన రంగవల్లులు ఆకట్టుకున్నాయి. విద్యార్థులకు వ్యాసరచన పోటీలు నిర్వహించారు. కార్యక్రమంలో డాక్టర్ నందిని, డాక్టర్ కామాక్షి, ఏఎన్ఎం సత్యవతి, ఉపాధ్యాయులు, గ్రామస్థులు పాల్గొన్నారు.




సామూహిక సీమంతాలు చేస్తున్న ఎమ్మెల్యే గీత, కత్తిసాము ప్రదర్శిస్తున్న కళాకారులు

ఆకట్టుకున్న సాంస్కృతిక ప్రదర్శనలు

విజయనగరం (ఆంధ్రజ్యోతి), జనవరి 5:జన్మభూమి కార్యక్రమంలో భాగంగా కోట జంక్షన్ వద్ద శుక్రవారం ఏర్పాటు చేసిన సాంస్కృతిక ప్రదర్శనలు ఆకట్టుకున్నాయి. తొమ్మిది కళా బృందాలచే ప్రభుత్వ పథకాలపై జముకులు, బుర్రకథ, వీధి నాటకాలతో అవగాహన పరిచారు. కత్తి, కర్ర సాములు ఆకట్టుకున్నాయి. జానపద కళాకారులు ఆలపించిన గీతాలు ఉర్రూతలూగించాయి. ఆంధ్రప్రదేశ్ భాషా సాంస్కృతిక శాఖ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం ఏర్పాటుచేశారు.

నాయీబ్రాహ్మణ కార్పొరేషన్ ఏర్పాటు చేయండి

- చలో విజయవాడ విజయవంతం చేయాలి
- సంఘం జిల్లా అధ్యక్షుడు రామారావు

దాసన్నపేట, జనవరి5:నాయీ బ్రాహ్మణ ఫెడరేషన్ రద్దు చేసి కార్పొరేషన్ ఏర్పాటు చేయాలని ఆ సంఘం జిల్లా అధ్యక్షుడు రామేశ్వరపు రామారావు డిమాండ్ చేశారు. శుక్రవారం డక్కిని వీధిలో సంఘం కార్యాలయంలో ఏర్పాటు చేసిన జిల్లా కార్యవర్గ సమావేశంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నాయీ బ్రాహ్మణుల సమస్యలు పరిష్కరించాలని ప్రభుత్వానికి ఎన్ని వినతి పత్రాలు అందించినా స్పందన లేదన్నారు. ప్రభుత్వ తీరును వ్యతిరేకిస్తూ ఈనెల 30న విజయవాడ బెంజి సర్కిల్ సమీపంలో మేరీస్టెల్లా ఇండోర్ స్టేడియంలో రాష్ట్ర మహాసభలను నిర్వహిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లాలోని నాయీ బ్రాహ్మణలంతా హాజరై విజయవంతం చేయాలన్నారు. ఈ మహాసభకు తెలుగురాష్ట్రాల నుంచి సంఘం రాష్ట్ర నాయకులు అలాగే కర్ణాటక, మహారాష్ట్ర నాయకులు హాజరవుతున్నట్టు తెలిపారు. ఈ మహాసభల్లో నాయీ బ్రాహ్మణులు ఎదుర్కొంటున్న సమస్యలపై చర్చించి కార్యాచరణ రూపొందించినట్లు తెలిపారు. బార్బర్ షాపుల విద్యుత్ చార్జీలను 250 యూనిట్ల వరకు ఉచితంగా ఆ పైన కమర్షియల్ నుంచి డొమెస్టిక్‌గా మార్చాలని, నాయీ బ్రాహ్మణులకు చట్టసభల్లో అవకాశం కల్పించాలని, నామినేటెడ్ పదవుల్లో ప్రాధాన్యత కల్పించాలని, గుర్తింపు పొందిన దేవాలయాల్లో క్షురకులగా, వాయిద్యకారులుగా శాశ్వత ప్రాతిపదికన నియమించాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో సంఘం ప్రతినిధులు టి.బుజ్జిబాబు, సీహెచ్ శంకరరావు, అప్పారావు, ఆర్.అప్పారావు, యు.సత్యనారాయణ, డి.శ్రీనివాసరావు, ఎం.సీతారాం, యు.నారాయణరావు, దుర్గా శంకరకరావు, నర్సింహమూర్తి, డి.పైడిరాజు తదితరులు పాల్గొన్నారు.



పోస్టర్ ఆవిష్కరిస్తున్న సంఘ ప్రతినిధులు

సమాచారం

గ్యాస్ ఏజెన్సీ ఫోన్ నంబర్లు

సాయి ఏజెన్సీ	08922-234523
ఎన్‌సీఎస్‌ఏజెన్సీ	08922- 224177, 233578
ఎన్‌వీఆర్ ఏజెన్సీ	08922-225810
శ్రీనివాసా ఏజెన్సీ	08922-224301, 285288

ఆర్టీసీ

విచారణ కేంద్రం	08922 225333
ఫిర్యాదుల విభాగం	7382923726
అడ్వాన్స్ బుకింగ్	08922 234911

ఎమర్జన్సీ సర్వీసెస్

పోలీస్	100
ఫైర్	101
ఆపద సమయాల్లో	108
బాలల సంరక్షణ కోసం	1098
కేంద్రాసుపత్రి అంబులెన్స్	08922 272124
ఘోషాసుపత్రి అంబులెన్స్	8008553401

అగ్నిమాపక కేంద్రాలు

విజయనగరం	- 08922 276101
గజపతినగరం	- 08945 285277
చీపురుపల్లి	- 08952 283017
ఎస్.కోట	- 08966 265319

ఖాళీ పోస్టులను భర్తీ చేయండి

రింగురోడ్డు జనవరి 5:రాష్ట్రంలో ఖాళీగా ఉన్న లక్షా 80 వేల ప్రభుత్వ ఉద్యోగాలను వెంటనే భర్తీ చేయాలని ఆంధ్రప్రదేశ్ నిరుద్యోగుల ఐక్యవేదిక రాష్ట్ర చైర్మన్ లగుడు గోవింద డిమాండ్ చేశారు. శుక్రవారం కోట వద్ద నిరుద్యోగుల ఐక్యవేదిక ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులకు ఉద్దేశించి గోవిందరావు మాటాడుతూ రాష్ట్ర పబ్లిక్ సర్వీస్ కమిషన్ ఆధ్వర్యంలో తక్షణం ఈ పోస్టుల భర్తీకి నోటిఫికేషన్ విడుదల చేయాలని డిమాండ్ చేశారు. తెలుగుదేశం పార్టీ ఎన్నికల మ్యానిఫెస్టోలో ఇచ్చిన హామీలను అమలు చేయాలని, పబ్లిక్ సర్వీస్ కమిషన్ కేలెండర్ విధానాన్ని అమలు చేయాలని, డీఎస్సీ పరీక్షలను ఆఫ్‌లైన్‌లో నిర్వహించాలని డిమాండ్ చేశారు. డీఎస్సీ నిర్వహణ బాధ్యత జిల్లా సెక్షన్ కమిటీకి అప్పగించాలని గ్రూప్-1 ఇంటర్వ్యూలను పారదర్శకంగా నిర్వహించాలని ప్రైవేట్ కోచింగ్ కేంద్రాల దోపిడీ దందాను అరికట్టాలని డిమాండ్ చేశారు. రాష్ట్రంలో విద్యార్థులు ఎదుర్కొంటున్న వివిధ సమపస్యలపై తర్వలో జిల్లా కలెక్టర్ కార్యాలయం వద్ద ఆందోళన నిర్వహిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణంలోని వివిధ కళాశాలలకు చెందిన విద్యార్థులు పాల్గొన్నారు.



ధర్నా చేస్తున్న ఐక్యవేదిక ప్రతినిధులు, నిరుద్యోగులు

సినిమా గైడ్

విజయనగరం

ఆదిత్య	: జవాన్
శ్రీకృష్ణ	: జుమాంజి
న్యూపూర్ణ	: హలో
హిమగిరి	: ఒక్క క్షణం
సప్తగిరి	: 2 కంట్రీస్
లీలామహల్	: ఎంసీఏ
ఎన్‌సీఎస్	: మెంటల్ మదిలో

ఎన్‌సీఎస్ ఐనాక్స్

స్క్రీన్-1, స్క్రీన్-2, స్క్రీన్-3

2 కంట్రీస్, ఒక్క క్షణం, హలో, ఎంసీఏ, టైగర్ జిందాహై, అమోజన్ అడ్వంచర్స్



సమాజంలో రోజూ ఎన్నో సమస్యలు కనిపిస్తున్నా వాటిని ఎలా పరిష్కరించాలో తెలియడం లేదా? మీ ప్రాంత సమస్యలను అధికారుల దృష్టికి తీసుకెళ్లాలని అనుకుంటున్నారా? అయితే ఆ సమస్యను ఫొటో తీసి, అది ఏ ప్రాంతానిదో వివరిస్తూ 9985495666 నెంబర్ కు వాట్సాప్ ద్వారా పంపించండి. సమస్య తీవ్రతను బట్టి మీ పేరు, ఊరు వివరాలతో 'ఆంధ్రజ్యోతి'లో ప్రచురిస్తాం.

రిక్షా కాలనీలో ఎన్ఎస్ఎస్ శిబిరం

చీపురుపల్లి, జనవరి 5: పట్టణంలోని శ్రీనివాస జూనియర్ కళాశాల ఎన్ఎస్ఎస్ ఆధ్వర్యంలో శుక్రవారం రిక్షా కాలనీలో శిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా ఓడీఎఫ్‌పై విద్యార్థులతో ర్యాలీ చేపట్టారు. మరుగుదొడ్ల వల్ల కలిగే ప్రయోజనాలపై ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ పీవో ఏడీఎన్ఎస్వీ ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.



ర్యాలీ నిర్వహిస్తున్న విద్యార్థులు

ప్రజలకు సంపూర్ణ ఆరోగ్యమే ధ్యేయం

▸▸ ప్రభుత్వ వైద్యానికి పెద్దపీట : ఎమ్మెల్యే మృణాళిని

మెరకముడిదాం, జనవరి 5: ప్రజలు సంపూర్ణ ఆరోగ్యంతో ఉండాలనే ధ్యేయంతో రాష్ట్ర ప్రభుత్వం వైద్యసేవలకు పెద్దపీట వేస్తుందని ఎమ్మెల్యే కిమిడి మృణాళిని తెలిపారు. శుక్రవారం గురుగుబిల్లి, మెరకముడిదాం గ్రామాల్లో జన్మభూమి కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మృణాళిని మాట్లాడుతూ, టీడీపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత ప్రజా ఆరోగ్యంపై సీఎం చంద్రబాబు నాయుడు ప్రత్యేక శ్రద్ధ వహించారని అన్నారు. పీహెచ్‌సీల్లో 12, జిల్లా కేంద్ర ఆసుపత్రిలో 44 రకాల రక్త పరీక్షలు చేయించుకొనే అవకాశం కల్పించిందని తెలిపారు. గ్రామాల అభివృద్ధిలో బాగంగా రాష్ట్రంలో 10,000 కిలో మీటర్ల సీసీ రోడ్లు నిర్మించామని, ఇంకా 30 శాతం రోడ్లు నిర్మించాల్సి ఉందన్నారు. అనంతరం గరుగుబిల్లి, మెరకముడిదాం గ్రామాల్లో ఎస్‌డీపీ నిధులు రూ.80 లక్షల వ్యయంతో నిర్మించిన తాగునీటి పథకాల ట్యాంక్‌లను ఎమ్మెల్యే మృణాళిని ప్రారంభించారు. నియోజక వర్గంలో 34 రక్షిత నీటి పథకాలు మంజూరు కాగా, నేటికి 19 పథకాలు ప్రారంభమైనట్టు తెలిపారు. అలాగే గరుగుబిల్లి గ్రామంలో చిన్నారులకు అన్నప్రాసనం, గర్భిణులకు సీమంతాలు చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ సన్యాసినాయుడు, జడ్పీటీసీ సింహాచలం, ఏఎంసీ ఛైర్మన్ సీతారామరాజు, టీడీపీ మండల అధ్యక్షుడు రెడ్డి గోవింద్, ఎంపీడీవో త్రినాథరావు, తహసీల్దార్ ఎంవీ రమణమూర్తి తదితరులు పాల్గొన్నారు.

గరివిడి, జనవరి 5: గ్రామాల్లో నెలకొన్న సమస్యలు గుర్తించి, పరిష్కరించడానికి చర్యలు తీసుకుంటున్నట్టు జడ్పీ వైస్ చైర్మన్ బలగం కృష్ణమూర్తి తెలిపారు. శుక్రవారం ఎంపీడీవో అన్నపూర్ణదేవి ఆధ్వర్యంలో తోండ్రంగి గ్రామంలో జన్మభూమి కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా బలగం మాట్లాడుతూ, గ్రామాల అభివృద్ధే ధ్యేయంగా ప్రభుత్వం పని చేస్తుందని అన్నారు. పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని పిలుపునిచ్చారు. అనంతరం వ్యక్తిగత మరుగుదొడ్ల బిల్లులు అందలేదని, రేషన్ కార్డులు మంజూరు చేయాలని పలువురు కోరారు. ఈ కార్యక్రమం లో ఎంపీపీ పైల సింహాచలం, వైస్ ఎంపీపీ బ లగం వెంకట్రావు, మాజీ ఎంపీపీ పైల బలరాం, బలగం శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.





మెరకముడిదాంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే మృణాళిని, తోండ్రంగిలో మాట్లాడుతున్న కృష్ణమూర్తి

సంక్షిప్తం


సరుకులు పంపిణీ చేస్తున్న కోట్ల

చంద్రన్న కానుకల పంపిణీ

మెరకముడిదాం, జనవరి 5: చిన బంటుపల్లి గ్రామంలో శుక్రవారం సంక్రాంతి చంద్రన్న కానుకలు మాజీ జడ్పీటీసీ కోట్ల విశ్వేశ్వరరావు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, లబ్ధిదారులకు కానుకలు త్వరితగతిన పంపిణీ చేయాలని సూచించారు. పేదల కోసం ప్రభుత్వం పనిచేస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకుడు పతివాడ పరుశురాములు, రేషన్ డీలర్ ఎం.శాంతారావు తదితరులు పాల్గొన్నారు.

నేడు తాగునీటి ట్యాంకుల ప్రారంభం

(చీపురుపల్లి/రూరల్), జనవరి 5: రావివలస పంచాయతీ విజయరాంపురం, చీపురుపల్లి పంచాయతీ ఆకులపేట, రెడ్డిపేటలో నిర్మించిన తాగునీటి ట్యాంకులు, జి.అగ్రహారంలో నిర్మించిన సామూహిక మరుగుదొడ్డిని శనివారం ఎమ్మెల్యే కిమిడి మృణాళిని ప్రారంభించనున్నారు. అలాగే ఆంజనేయపురం మార్కెట్ యార్డు ఆవరణలో ట్యాంకు నిర్మాణానికి ఆమె శంకుస్థాపన చేయనున్నట్టు ఆర్‌డబ్ల్యూఎస్ డీఈ వెంకటరావు తెలిపారు. అలాగే చీపురుపల్లి పంచాయతీలో జన్మభూమి కార్యక్రమం నిర్వహించనున్నట్టు ఈవో శ్రీనివాసరావు చెప్పారు. కార్యక్రమానికి నాయకులు, కార్యకర్తలు, అభిమానులు హాజరుకావాలని కోరారు.

విద్యార్థులకు క్రీడా దుస్తులు

మెరకముడిదాం, జనవరి 5: బైరిపురం జడ్పీ పాఠశాల విద్యార్థులకు స్థానిక ప్రజాప్రతినిధులు సుమారు రూ.15 వేలు విలువ చేసే క్రీడా దుస్తులు సమకూర్చారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయుడు ఎస్ఎస్ఆర్ ఆచార్యులు మాట్లాడుతూ, గ్రామ సర్పంచ్ కెంగువ ధనుంజయ, ఎంపీటీసీ పప్పల కృష్ణమూర్తి తదితరులు విద్యార్థులకు క్రీడా దుస్తులను అందించడం శుభపరిణామం అన్నారు. క్రీడల్లో రాణిస్తే ఉజ్వల భవిష్యత్తు ఉంటుందని తెలిపారు.


క్రీడా దుస్తులు ధరించిన విద్యార్థులు

ధాన్యం కొనుగోలు కేంద్రం మార్పుపై నిలదీత

రామలింగాపురం (చీపురుపల్లి రూరల్), జనవరి 5: గ్రామంలోని పీఏసీఎస్ వద్ద గతంలో ప్రారంభించిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఎందుకు రద్దు చేశారని, దాన్ని వేరే ప్రాంతానికి ఎందుకు తరలించారని రామలింగాపురం సర్పంచ్ కంది పాపినాయుడుతో పాటు కొంతమంది గ్రామస్థులు అధికారులను నిలదీశారు. శుక్రవారం గ్రామంలో జన్మభూమి కార్యక్రమం నిర్వహించారు. ముందుగా అధికారులు శాఖాపరమైన నివేదికలు చదువుతున్న సమయంలో సర్పంచ్ పాపినాయుడు, ఎంపీటీసీ ఇప్పిలి వెంకటనరసమ్మలు కలుగజేసుకొని, పీఏసీఎస్ వద్ద ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఎందుకు రద్దు చేశారని నిలదీశారు. దీనికి అధికారులు సమాధానం చెప్పే లోగా, టీడీపీ నాయకుడు, ఏఎంసీ డైరెక్టర్ ఇప్పిలి సురేష్ సమాధానం చెప్పడానికి ప్రయత్నించడంతో వివాదం చెలరేగింది. ఇంతలో బీజేపీ మండల అధ్యక్షుడు ఇప్పిలి నీలకంఠం కలుగజేసుకొని, గ్రామ పాఠశాలలో విద్యా వలంటీరు పోస్టు ఖాళీగా ఉందని, దీన్ని భర్తీ చేయడానికి ఎందుకు ఆలస్యం జరుగుతుందని ప్రశ్నించారు. ఇన్‌చార్జి ఎంపీడీవో రామకృష్ణ ఇరువర్గాలను సముదాయించంతో శాంతించారు. అనంతరం అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలపై అధికారులు ప్రసంగాలు చేశారు. అలజంగిలో జరిగిన జన్మభూమి సభలో తహసీల్దార్ ముక్తేశ్వరరావు, ఇతర శాఖల అధికారుల పాల్గొన్నారు.


వాగ్వాదం చేసుకుంటున్న ఇరువర్గాలు

ప్రథమ చికిత్సపై అవగాహన అవసరం


ప్రథమ చికిత్సపై శిక్షణ ఇస్తున్న దృశ్యం

చీపురుపల్లి, జనవరి 5: ఆపద సమయాల్లో బాధితులకు అందించే ప్రథమ చికిత్సపై ప్రతి ఒక్కరికి అవగాహన ఉండాలని శిక్షకుడు సీహెచ్ అప్పలనాయుడు తెలిపారు. ఇండియన్ రెడ్‌క్రాస్, యువజన సర్వీసు, అగ్నిమాపక శాఖ సంయుక్త ఆధ్వర్యంలో శుక్రవారం చీపురుపల్లి ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో విద్యార్థులకు ప్రథమ చికిత్సపై శిక్షణ ఇచ్చారు. ఈ సందర్భంగా అప్పలనాయుడు మాట్లాడుతూ, రోడ్డు ప్రమాదాలు, పాము కాట్లు, ఇతర ప్రమాదాలు జరిగే సమయంలో ఎటువంటి వ్యక్తికైనా.. ప్రథమ చికిత్స అవసరమన్నారు. వైద్యుల కోసం చూస్తే ప్రాణాలకు ప్రమాదం రావచ్చని, అటువంటి వాటిని సవాల్‌గా తీసుకుని ప్రాణాలు నిలబెట్టాలని సూచించారు. పాము కాటు గురైన వ్యక్తిని.. ఆందోళన పడకుండా కాటుకి గురైన చోట కట్టు కట్టి, రక్తప్రసవాన్ని నిలుపుదల చేయాలి. చికిత్స అందడం ఆలస్యమైతే కట్టుని వేరో చోటుకు మార్చాలని చెప్పారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ డి.తాతారావు, జిల్లా రెడ్‌క్రాస్ ఫీల్డ్ అధికారి డి.గౌరీ శంకర్, కళాశాల ఎన్ఎస్ఎస్ పీవోలు ఉమ, రామకృష్ణ, ఆశయ యూత్ అధ్యక్షుడు రెడ్డి రమణ, అగ్నిమాపక సిబ్బంది పాల్గొన్నారు.

రేపు 5కే రన్

చీపురుపల్లి, జనవరి 5: జన్మభూమి కార్యక్రమంలో భాగంగా ఈనెల 7న నిర్వహిస్తున్న 5కే రన్‌ను విజయవంతం చేయాలని ఎంపీడీవో రామకృష్ణ, తహసీల్దార్ ముక్తేశ్వరరావు శుక్రవారం ఒక ప్రకటనలో కోరారు. ఉదయం 6 గంటలకు తహసీల్దార్ కార్యాలయం వద్ద ప్రారంభమవుతుందని, యువత, క్రీడాకారులు హాజరుకావాలని కోరారు.

పార్టీని తాకట్టు పెడితే ఊరుకోం

గుర్ల, జనవరి 5: మండల విప్ సంచాన సన్యాసినాయుడుపై వ్యక్తిగతంగా ఎటువంటి కక్ష లేదని గంగిరెడ్లపేటకు చెందిన మండల తెలుగుదేశం పార్టీ అధికార ప్రతినిధి ఉమ స్పష్టం చేశారు. శుక్రవారం ఆయన విలేఖరులతో మాట్లాడారు. తెలుగుదేశం పార్టీకి అన్యాయం చేస్తే ఊరుకోమన్నారు. పార్టీని నమ్ముకుని ఉన్నాం. పార్టీని వైసీపీకి తాకట్టు పెడితే సహించేది లేదన్నారు. గ్రామస్థాయిలో రాజకీయాలు చేసేటప్పుడు ఏదైనా విషయం ఉంటే కూర్చొని చర్చించుకోవాలి. ఇలా చేయడం వల్ల నాయకులు, పార్టీ పరువు పోతుందని తెలిపారు. వైసీపీ కార్యకర్తలకు న్యాయం చేస్తూ, టీడీపీకి అన్యాయం చేయడంపై ఇటీవల ఘర్షణ జరిగినట్టు చెప్పారు.

చీపురుపల్లిలో సినిమాలు

అనురాగ్	- ఎంసీఏ
అమోగ్	- ఇ ఈ
వంశీ	- ఒక్క క్షణం
విష్ణు	- 2 కంట్రీస్

కొత్తవలస పూర్వపు హెచ్‌ఎంపై విచారణ

సాలూరు రూరల్ జనవరి 5: కొత్తవలస గిరిజన సంక్షేమ బాలికల పాఠశాల పూర్వపు ప్రధానోపాధ్యాయుడు గున్నరాజుపై ఐటీడీఏ ఎస్‌డీసీ కె.మనోరమ శుక్రవారం విచారణ జరిపారు. తొలుత పాఠశాల విద్యార్థునులను అప్పటి పరిణామాలపై ప్రశ్నించారు. మెనూ, పాఠశాల నిర్వహణ తదితర వాటిపై వాంగ్మూలాన్ని నమోదు చేసుకున్నారు. కొం దరు తల్లిదండ్రులు, ఎంపీటీసీ మత్స సపురు, సర్పంచ్ ఆముజూరు రూపవతిలనుంచి వివరాలు తీసుకున్నారు. ఏటీడబ్ల్యువో విద్యారాణి తదితరులు పాల్గొన్నారు.









రేషన్‌కార్డుల గురించి నిలదీస్తున్న మాతుమూరు లబ్ధిదారులు, చంద్రన్న సరుకులు పంపిణీ చేస్తున్న దృశ్యం, కొత్తవలసలో పాదయాత్ర చేస్తున్న ఎంపీపీ బోను ఈశ్వరమ్మ తదితరులు

ప్రజా సంక్షేమమే ధ్యేయం

- నియోజకవర్గ టీడీపీ ఇన్‌చార్జి భంజ్‌దేవ్
- రేషన్ కార్డులు, చంద్రన్న కానుకలు పంపిణీ

సాలూరు రూరల్ జనవరి 5:రాష్ట్రంలో ఆర్థిక లోటు ఉన్నా పేదల సంక్షేమమే ధ్యేయంగా సీఎం చంద్రబాబు పాలన సాగిస్తున్నారని నియోజకవర్గ టీడీపీ ఇన్‌చార్జి ఆర్పీభంజ్‌దేవ్ అన్నారు. శుక్రవారం కూర్మరాజుపేటలో సర్పంచ్ పారమ్మ అధ్యక్షతన జరిగిన జన్మభూమి గ్రామసభలో ఆయన మాట్లాడారు. గ్రామాల్లో సమస్యల పరిష్కారానికి అధికారులను నేరుగా పంపిస్తున్నారన్నారు. అనంతరం సామూహిక సీమంతాల కార్యక్రమంలో పాల్గొన్నారు. ఎంపీపీ ఈశ్వరమ్మ, ఎంపీటీసీ కోడెల గంగయ్య, ఎంపీడీవో వీవీ శివరామప్ప, ఆర్ఐ గణేష్‌రెడ్డి, ఎంసీవో సువ్వాడ భరత్ శ్రీనివాస్, నేతలు ఆముదాల పరమేశు, ఏఎంసీ వైస్ చైర్మన్ చొక్కాపు త్రినాథరావు, టీడీపీ మండల అధ్యక్షుడు చోడవరపు గోవిందరావు, కేటీ నాయుడు తదితరులు పాల్గొన్నారు. గ్రామ సభల్లో సమస్యల పరిష్కరించుకోవాలని ఎంపీపీ బోను ఈశ్వరమ్మ సూచించారు. శుక్రవారం కొత్తవలసలో సర్పంచ్ ఆముజూరు రూపవతి ఆధ్వర్యంలో జరిగిన గ్రామ సభలో ఆమె మాట్లాడారు. ఎంపీటీసీ సపురు, ఆముజూరు శ్రీనివాసరావు ఉన్నారు.



బీమా బాండ్లు అందిస్తున్న తహసీల్దార్

రేషన్‌కార్డుల్లో తప్పులు సవరించాలి

పాచిపెంట, జనవరి 5: మంజూరు చేసిన రేషన్‌కార్డుల్లో దొర్లిన తప్పులను సరిచేసి ఇవ్వాలని మాతుమూరు లో లబ్ధిదారులు కోరారు. శుక్రవారం మాతుమూరు, గరిసిగుడ్డి, తంగ్లాం గ్రా మాల్లో జన్మభూమి గ్రామ సభలు నిర్వహించారు. అర్హులైనా తమకు పింఛన్‌లు మంజూరు చేయలేదని మరికొందరు వాపోయారు. తమ గ్రామాలకు రహదారులు నిర్మించాలని గరిసిగుడ్డి, తంగ్లాంలకు చెందిన గిరిజనులు కోరారు. జన్మభూమి కమిటీ మండల సభ్యులు ముఖి సూర్యనారాయణ, టీడీపీ నేత ఈదుబిల్లి తిరుపతిరావు, ఎంపీడీవో శ్రీనివాసరావు, తహసీల్దార్ ఎంవీకె ఎస్ రవి, మండల స్థాయి అధికారులు, సర్పంచ్‌లు, అంగన్‌వాడీ సూపర్‌వైజర్‌లు పాల్గొన్నారు.

జన్మభూమి కార్యక్రమాన్ని వినియోగించుకోండి

మక్కువ, జనవరి 5: జన్మభూమి కార్యక్రమాన్ని ప్రజలు వినియోగించుకోవాలని తహసీల్దార్ కె.వి. రామారావు తెలిపారు. శంబర, ఎస్.పెద్దవలసల్లో గ్రామసభలు నిర్వహించారు. అనంతరం వైద్యశిబిరం, సీమంతాలు, అన్నప్రాసనలు కార్యక్రమాలను ఆయన పరిశీలించారు. శంబర పీహెచ్‌సీ అభివృద్ధి కమిటీ చైర్మన్ తీళ్ల పోలినాయుడు, శంబర, ఎస్.పెద్దవలస సర్పంచ్‌లు బడ్రాజ్ త్రినాధ, తీళ్ల కిరన్‌కుమార్, మండలస్థాయి అధికారులు పాల్గొన్నారు.

ప్రజల ముందుకు అధికారులు

సాలూరు జనవరి 5: జన్మభూమి కార్యక్రమం ద్వారా ప్రజల ముందుకే ప్రభుత్వం వచ్చి సమస్యలు పరిష్కరిస్తోందని టీడీపీ ఇన్‌చార్జి ఆర్‌పి భంజ్‌దేవ్ అన్నారు. శుక్రవారం పట్టణంలోని 9, 10. 12 వా ర్డులలో జన్మభూమి మావార్డు కార్యక్రమాన్ని ని ర్వహించారు. ఈకార్యక్రమానికి హాజరైన ఆయన ప్రభుత్వం అందిస్తున్న ప్రభుత్వ పథకాలను వివరిం చారు. సీఎం చంద్రబాబు విద్యకు ఎంతో ప్రాధాన్యత ఇస్తున్నారన్నారు. అనంతరం చైర్‌పర్సన్ గొర్లె విజయ కుమారి మాట్లాడుతూ ప్రజా సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకుని టీడీపీ పాలన సాగుతోందన్నారు. అనతంరం చంద్రన్నకానుకలు, చంద్రన్న బీమా చెక్కులను పంపిణీ చేశారు. ప్రజలనుంచి అధి కారులు వినతులు స్వీకరించారు.మున్సిపల్ కమిషనర్ ఎంఎం నాయుడు, టీపీవో అమర్‌నాధ్, డీఈ సుధాకర్, కౌన్సిలర్లు పువ్వలసిరి గోపి, నిమ్మాది చిట్టి, గొర్లె మాధవరావు తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న భంజ్‌దేవ్

మురుగు సమస్య పరిష్కరించండి

సాలూరు జనవరి 4: శంబర గ్రామంలోని గొల్లవీధిలో మురుగునీటి సమస్యను పరిష్కరించాలని ఆగ్రామానికి చెం దిన యువకుడు నర్సింగ్ సిటిజన్ వాయిస్ ద్వారా కోరారు. కాలువ నిర్మించక రోడ్డుమధ్యలో మురుగునీరు ప్రవహిస్తోందన్నారు. దీంతో వ్యాధులు ప్రబలుతున్నాయని ఆందోళన వ్యక్తంచేశారు. కొద్ది రోజుల్లో జరగనున్న శంబర జాతరకు వేలాది మంది భక్తులు రానున్నారు. ఈ నేపథ్యంలో సమస్యను పరిష్కరించాలని కోరారు.



రోడ్డుపై మురుగు కాలువను చూపుతున్న యువకుడు

కూలిన ప్రహరీతో అవస్థలు

కోనిస (గజపతినగరం రూరల్) జనవరి 5:మండలంలోని కొనిస ప్రాథమిక పాఠశాల ప్రహరీ కూలిపోవడంతో విద్యార్థులు, ఉపాధ్యాయులు తీవ్ర ఇబ్బందులుకు గురవుతున్నారు. ప్రహ రీ కూలిపోయి ఏడాదవుతున్నా సంబంధిత అధికారులు పట్టించుకోకపోవడంతో విద్యార్థుల తల్లి దండ్రులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. రాత్రి వేళల్లో పశువులకు పాఠశాల నిలయంగా మారుతోందని ఉపాధ్యాయులు తెలిపారు. ఇకనైనా సంబంధిత అధికారులు స్పందించి తగు చర్యలు తీసుకోవాలని వారు కోరుతున్నారు.



కొనిస పాఠశాలకు సంబంధించి కూలిన ప్రహరీ

తేలని టీడీపీ మహిళా నేతల 'పంచాయితీ'!

- వెనుదిరిగిన పరిశీలకుడు గోవిందరెడ్డి

సాలూరు రూరల్ జనవరి 5: మామిడిపల్లిలో జన్మభూమి సభలో ఎంపీపీ బోను ఈశ్వరమ్మ, మామిడిపల్లి పీహెచ్‌సీ చైర్మన్ డొంక అన్నపూర్ణలు వేదికపై వాగ్వాదంపై చేసుకోవడంపై టీడీపీ అధిష్టానం సీరియస్‌గా పరిగణించింది. ని యోజకవర్గ పరిశీలకుడు కాకి గోవిందరెడ్డిని శుక్రవారం ప రిశీలనకు పంపించింది. ఈనేతలు జన్మభూమి గ్రామ సభల్లో పాల్గొవడంతో వీరిద్దరి 'పంచాయతీ' తేలలేదు. ఏమి జరిగిందో తెలుసుకోవడానికి పరిశీలకుడు గోవిందరెడ్డి ఈ నేతలను కూర్మరాజుపేటకు రావాలని ఆయన కబురు చేశారు. ఎంపీపీ బోను ఈశ్వరమ్మ కూర్మరాజుపేటకు చేరుకున్నారు. పీహెచ్‌సీ చైర్మన్ అన్నపూర్ణ పని ఉందంటూ హాజరుకాలేదు. ఆమెతో మా ట్లాడానికి ఫోన్‌లో ద్వారా ప్రయత్నించినా కలవలేదు. దీం తో ఎంపీపీతో మాట్లాడారు.

దీంతో అన్నపూర్ణ వద్దకు ఎంపీపీని ఆహ్వానించారు. ఆమె నిరాకరించింది. దీంతో మామిడిపల్లి వెళ్లి అన్నపూర్ణనుంచి వివరాలు సేకరించారు. అనంతరం ఆయన విలేఖరులతో మాట్లాడారు. ఇద్దరి నేతలతో మాట్లాడానన్నారు. పార్టీ క్రమశిక్షణను ఉల్లఘించరాదని హెచ్చరించినట్లు చెప్పారు. సమస్యలుంటే బహిరంగ వేదికలపై కాకుండా అధిష్టానం దృష్టికి తేవాలని సూచించామన్నారు. ఈ ఇద్దరునేతలు పార్టీకి కట్టుబడి పనిచేస్తామని తెలిపారన్నారు.

సంక్షిప్తం

తోణాంలో ర్యాలీ



ర్యాలీ చేస్తున్న విద్యార్థులు

సాలూరు రూరల్ జనవరి 5: జన్మభూమి కార్యక్రమం సందర్భంగా తోణాంలో గిరిజన సంక్షేమ ఆశ్రమ పాఠశాల హెచ్ ఎం ఆర్. నాగభూషణరావు ఆధ్వర్వంలో విద్యార్థులు భారీ ర్యాలీ చేశారు. మరుగు దొడ్లు, పరసరాల పరిశుభ్రత, పచ్చదనం తదితర అంశాలపై గ్రామస్థులకు అవగాహన కల్పించారు. బాగువలసలో ఎంఈవో బవిరెడ్డి గణపతి ఆధ్వర్యంలో ర్యాలీ చేశారు. హెచ్‌ఎం ఈదిబిల్లి వెంకటనాయుడు తదితరులు పాల్గొన్నారు. మోసూరులో విద్యార్థులు ముగ్గుల పోటీలో పాల్గొన్నారు. మాతుమూరులో పాచిపెంట ఎంఈవో పల్లి జోగారావుచే విద్యార్థులకు ప్లాంక్‌లను రిటైర్డ్ ఉపాధ్యాయుడు శ్రీనివాసరావు పంపిణీ చేశారు. రాము,శీలా రామమూర్తి, గణపతి, సీఆర్పీ మౌళి తదితరులు పాల్గొన్నారు.

సీఎం సహాయ నిధి పంపిణీ



సత్యారావుకు చెక్కును అందిస్తున్న ఎమ్మెల్సీ సంధ్యారాణి

సాలూరు: మెంటాడ మండలానికి చెందిన సింగుపురం సత్యారావుకు ముఖ్యమంత్రి సహాయ నిధి నుంచి మంజూరైన రూ.35వేల చెక్కును శుక్రవారం ఎమ్మెల్సీ గుమ్మిడి సంధ్యారాణి అందజేశారు. సత్యారావు అనారోగ్యంతో బాధపడి ఆస్పత్రి ఖర్చుల కోసం అప్పులు చేశాడు. దీంతో ఆ కుటుంబాన్ని ఆదుకోవాలని సీఎంను కోరారు. ఈమేరకు ఎమ్మెల్సీ సంధ్యారాణి సత్యారావుకు సీఎం సహాయనిధి నుంచి నిధులు మంజూరు చేయాలని కోరారు. కష్టాలో ఉన్న సత్యారావు కుటుంబాన్ని ఆదుకుంటూ సీఎం రూ.35 వేలు మంజూరు చేసి చెక్కును పంపించారని ఎమ్మె ల్సీ తెలిపారు. ఈకార్యక్రమంలో గెద్ద అన్నవరం, అక్యాన తిరుపతిరావు, వెంకటి పాల్గొన్నారు.

నేడు మావుడిలో వాలీబాల్ పోటీలు

సాలూరు రూరల్ జనవరి 5: మావుడిలో వాలీబాల్ పోటీలను ఈ నెల 6వతేదీన నిర్వహిస్తున్నట్టు సా లూరు రూరల్ ఎస్.ఐ బి. గణేష్ తెలిపారు.సాలూరు,మక్కువ మండలాల జట్లు పాల్గొవాలని కోరారు. ఉదయం తొమ్మిది గంటల నుంచి పోటీలు ప్రారం భమవుతాయన్నారు.

136 పశువులకు ప్రత్యేక చికిత్స



కొత్తవలస రూరల్, జనవరి5: కాటకాపల్లిలో శుక్రవారం నిర్వహించిన పశువైద్యశిబిరంలో 136 పశువులకు చికిత్సలు చేపట్టినట్లు దెందేరు పశువైద్యాధికారి కోరాడ గాయత్రి తెలిపారు. లేగదూడలకు నట్టలనివారణ, గర్భకోశ, సాధారణ, కృత్రిమగర్భధారణకు చికిత్సలు చేశామన్నారు.కార్యక్రమంలో గోపాలమిత్రులు, పశు వైద్య సిబ్బంది సేవలందించారు.

విద్యావికాసంతో ఉజ్వల భవిత

▶▶ఎమ్మెల్యే కోళ్ల లలితకుమారి ▶▶వెంకటరమణపేట పాఠశాలను సందర్శించిన ఎమ్మెల్యే





విద్యార్థులు సాధిస్తున్న షీల్డ్‌లు పరిశీలిస్తున్న ఎమ్మెల్యే లలితకుమారి... విద్యార్థుల క్రీడా ప్రదర్శన

శృంగవరపుకోట రూరల్, జనవరి 5: విద్యావికాసంతో ఉజ్వల భవిష్యత్ విద్యార్థుల సొంతం అవుతుందని ఎస్.కోట ఎమ్మెల్యే కోళ్ల లలితకుమారి అన్నారు. ఈమేరకు శుక్రవారం వెంకటరమణపేట ప్రాథమికోన్నత పాఠశాలలో ఏర్పాటు చేసిన విద్యావికాసం ప్రదర్శన ఆమె తిలకించారు. ఈ సందర్భంగా విద్యార్థులు ఏర్పాటు చేసిన వివిధ ప్రదర్శనలను తిలకించి ఆశ్చర్యం వ్యక్తం చేశారు. విద్యార్థినులు వేసిన ముగ్గులు ముగ్ధులయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ... వెంకటరమణపేట పాఠశాలను చూస్తుంటే తనకు ఎంతో ముచ్చట వేస్తోందన్నారు. అందుబాటులో ఉన్న వనరులతో ప్రదర్శన ఏర్పాటు చేయడం అభినందనీయం అన్నారు. 350మంది విద్యార్థులు ఉన్న పాఠశాలలో 230మంది క్రీడాకారులు ఉండటం చాలా గొప్ప విషయమన్నారు. హెచ్‌ఎంవెంకటరావు, పీఈటీ సురేంద్ర, ఇతర ఉపాధ్యాయులను అభినందించారు. వచ్చే ఏడాది ఈ పాఠశాలను హైస్కూల్‌గా మార్చేందుకు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా విద్యార్థుల సాంస్కృతిక, క్రీడా ప్రదర్శనలు అంద రినీ అలరించాయి.

●అలాగే.. గురువారం వీరనారాయణం, వెంకటరమణపేట, తిమిడి గ్రామాల్లో నిర్వహించిన జన్మభూమి సభల్లో ఆమె పాల్గొన్నారు. కార్యక్రమంలో జడ్పీటీసీ సభ్యురాలు, ఎంపీపీ రెడ్డి వెంకన్న, జన్మభూమి నియోజకవర్గ పర్యవేక్షణ అధికారి భార్గవ, పార్టీ నియోజకవర్గ సమన్వయకర్త కేబీఏ రాంప్రసా ద్, సర్పంచ్ బురిడి సూర్యకుమారి, ఎంపీటీసీ సభ్యురాలు కనిశెట్టి సన్నిబాబు, మండల పార్టీ అధ్యక్షుడు జీఎస్. నాయడు, కార్యదర్శి జుత్తాడ రామసత్యం. ఎంపీడీవో మన్మథరావు, ఎంఈవో అప్పారావు, అలుగుబిల్లి ఎంపీటీసీ సభ్యుడు రాయవరపు చంద్రశేఖర్ తదితరులు ఉన్నారు.

రైతుబజారు ధరలు

కూరగాయలు	కిలో (రూ)
టమోటా (దేశవాళీ)	11-00
వంకాయలు(తెల్లవి)	22-00
వంకాయలు(నల్లవి)	16-00
రవి వంకాయలు	2600
బెండకాయలు	37-00
బీరకాయలు	38-00
కాకరకాయలు	26-00
దొండకాయలు	26-00
క్యాబేజీ	20-00
పొడుగుచిక్కుడు	25-00
బరబటీ	30-00
ఫ్రెంచ్‌బీన్స్	30-00
క్యారెట్	28/35-00
బీట్‌రూట్	30-00
ఉల్లిపాయలు	42-00
బంగాళదుంపలు	8-00
పచ్చిమిర్చి	28/38-00
అల్లం	35-00
వెల్లుల్లి	36-00
క్యాప్సికమ్	40-00
కీర దోశ	22-00
క్యాబేజీ పువ్వు	20-00
బీన్స్ పిక్కలు	60-00
ఆగాకర	65-00
పందిరి చిక్కుడు	17-00

సినిమాలు

శృంగవరపుకోట

శ్రీశ్రీనివాస------ ఒక్క క్షణం
శ్రీవెంకటేశ్వర------- ఎంసీఏ

కొత్తవలస

శ్రీజయ-------------------ఒక్క క్షణం
శ్రీరాజా--------------------ఎంసీఏ
శ్రీలక్ష్మీనరసింహ----------------హలో

జామి

లక్ష్మీనరసింహ----------------జవాన్

పిల్లలను సక్రమంగా స్కూల్‌కు పంపించండి



ర్యాలీలో ఎస్.కోట ఆర్‌సీఎం పాఠశాల విద్యార్థులు, ఉపాధ్యాయులు

శృంగవరపుకోట, జనవరి 5 : పాఠశాలకు పిల్లలను సక్రమంగా పంపించాలని శృంగవరపుకోట ప్రభుత్వ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయుడు రెడ్డి సత్యం నాయుడు అన్నారు. ఈమేరకు శుక్రవారం పాఠశాలలో తల్లిదండ్రుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ... ఈ పాఠశాలకు ప్రహరీ సరిగా లేకపోవడం వల్ల ఇబ్బందులకు గురవుతున్నట్లు వివరించారు. పాఠశాల ఆవరణలో సరస్వతీ దేవి, మహాత్మాగాంధీ, అంబేద్కర్ విగ్రహాలను ఉపాధ్యాయులు, దాతల సాయంతో ఏర్పాటు చేస్తున్న విషయాన్ని గుర్తుచేశారు. జన్మభూమి -మా ఊరు కార్యక్రమంలో భాగంగా విద్యా-వికాసం అంశంపై విద్యార్థులతో వివరించారు. అనంతరం గ్రామంలో ర్యాలీ చేపట్టారు. అలాగే.. ఆర్‌సీఎం పాఠ శాల ఉపాధ్యాయులు విద్యార్థులతో కలసి ర్యాలీ చేశారు.

వేపాడ, జనవరి 5 : ప్రజాసమస్యలు పరిష్కారానికి జన్మభూమి కార్యక్రమాన్ని ప్రజలు వినియోగించుకోవాలని శృంగవరపుకోట ఎమ్మెల్యే కోళ్ల లలితకుమారి అన్నారు. ఈమేరకు శుక్రవారం మధ్యాహ్నం పెదకృష్ణరాజపురంలో తహసీల్దార్ డి.పెంటయ్య సారధ్యంలో జరిగిన జన్మభూమి-మాఊరులో ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే పాల్గొని మాట్లాడారు. ఈ సందర్భంగా రైతులకు పశుగ్రాసం, విద్యార్థులకు ఉపకారవేతనాలు పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఎంపీపీ దాసరి లక్ష్మి, సర్పంచ్ ముమ్ములూరి రామచంద్రడు తదితరులు పాల్గొన్నారు.●జన్మభూమి-మాఊరు కార్యక్రమంలో భాగంగా వేపాడ, సోంపురం జడ్పీ ఉన్నత పాఠశాలలో శుక్రవారం విద్యా వికాసం కార్యక్రమం నిర్వహించారు. ఈసందర్భంగా పాఠశాలలను సుందరంగా అలంకరించారు. వేపాడ పాఠశాలలో మండలస్థాయి వ్యాచరచన పోటీలు, వక్తృత్వం, డ్రాయింగ్ పోటీలతో పాటు నాటికల ప్రదర్శన జరిగింది. కార్యక్రమంలో హెచ్‌ఎం ఎంజేవర్మ, శంకరరావు, ఎంపీడీవో పట్నాయక్ తదితరులు పాల్గొన్నారు.

లక్కవరపు కోట, జనవరి 5 : విద్యయే మానవ వికాసానికి తొలి అడుగు అని జడ్పీటీసీ సభ్యుడు కరెడ్ల ఈశ్వరరావు అన్నారు. ఈమేరకు శుక్రవారం తహసీల్దార్ రాములమ్మ ఆధ్వర్యంలో లింగంపేట కిత్తన్నపేట గ్రామాల్లో... ఎంపీడీవో రమణమ్మ ఆధ్వర్యంలో కోనమసివానిపాలెం, తామరాపల్లిలో జన్మభూమి-మాఊరు గ్రామసభలు నిర్వహించారు. లింగంపేటలో నియోజకవర్గ నోడల్ అధికారి భార్గవ్ పాల్గొన్నారు. సమావేశంలో మండల పార్టీ అధ్యక్షుడు మల్లు నాయుడు మండల ప్రత్యేకాధికారి సత్యనారాయణ వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

జన్మభూమి సభలకు విశేష స్పందన

కొత్తవలస రూరల్, జనవరి5: కంటకాపల్లి, కాటకాపల్లి గ్రామాల్లో తహసీల్దార్ కె.శ్రీనివాసరావు, ఎంపీడీవో నారాయణరావుల అధ్యక్షతన శుక్రవారం జరిగిన జన్మభూమి-మాఊరు కార్యక్రమాలకు ప్రజల నుంచి విశేష స్పందన లభించింది. ఈ సంధర్భంగా అధికారులు, ప్రజాప్రతినిధులు మాట్లాడుతూ ప్రజా సంక్షేమం, సమస్యల పరిష్కారికై ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న జన్మభూమిని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. రేషన్‌కార్డులు, పింఛన్లు కోరుతూ.. కంటకాపల్లిలో తహసీల్దార్‌కు శ్రీనివాసరావుకు 35దరఖాస్తులు ప్రజలు సమర్పించారు. విద్యా-వికాసంలో భాగంగా కంటకాపల్లి జిల్లాపరిషత్ హైస్కూల్, కాటకాపల్లి ప్రాథమిక పాఠశాలల విద్యార్థుల సాంస్కృతిక ప్రదర్శనలు అందరినీ అలరించాయి. కార్యక్రమాల్లో జడ్పీటీసీ రమణమ్మ, సర్పంచ్‌లు సారిక ఈ శ్వరమ్మ, రెడ్డి పైడంనాయుడు, ఎమ్పీటీసీ సభ్యులు మిడతాన కాశి, వై.సూరిబాబు, టీడీపీ మండల అధ్యక్షుడు కోళ్ళ శ్రీను, జిల్లా తెలుగు రైతు అధ్యక్షుడు తిక్కాన చినదేముడు, తెలుగు యువత అధ్యక్షుడు బంగారు రమేష్, కొరుపోలు అప్పారావు, నక్కరాజు చినరాము, పి.వి.రత్నాజీ పాల్గొన్నారు

కొత్తవలస, జనవరి 5: జన్మభూమి కార్యక్రమం మహోత్తరమైనదని కొత్తవలస ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ మల్లేశ్వరరావు, కళాశాల జన్మభూమి కో-ఆర్డినేటర్ కోరాడ రమణ అన్నారు. ఈమేరకు శుక్రవారం కొత్తవలసలోని కళాశాల ఆవరణలో జన్మభూమి కార్యక్రమంపై సెమినార్ నిర్వహించారు. విద్యార్థులకు వ్యాసరచన పోటీ చేపట్టారు. ● జన్మభూమి కార్యక్రమంలో భాగంగా విద్యా వికాసం కార్యక్రమాన్ని కొత్తవలస పంచాయతీలోని పలు పాఠశాలలో నిర్వహించారు. కొత్తవలస డాబాలు ప్రాథమిక పాఠశాలలో నిర్వహించిన కార్యక్రమంలో కొత్తవలస వర్తక సంఘం అధ్యక్షుడు ముర్యాకి సన్యాశిరావు(తాత)ను ఉపాధ్యాయులు ఘనంగా సన్మానించారు. అలాగే కొత్తవలసలో నిర్వహించిన విద్యా వికాసం కార్యక్రమంలో ఎంపీపీ ప్రతినిధి పి.రాజన్న, తెలుగు యువత అధ్యక్షుడు వల్లెపు కైలాస్, స్కూల్ కమిటీ చైర్మన్ కె.సూర్య నూకరాజు, ఉపాధ్యాయులు శ్రీరాములు, కె.నాగభూషణరావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా పాఠశాల ఆవరణలో ముగ్గులు పోటీలను నిర్వహించారు.



ముగ్గులు పరిశీలిస్తున్న రాజన్న

సంక్షిప్తం



స్కిప్పింగ్ పోటీలో బాలికలు

ఉత్సాహంగా గ్రామీణ క్రీడలు

శృంగవరపుకోట రూరల్ జనవరి 5 : ధర్మవరంలో ఐదురోజులుగా గ్రామీణ క్రీడల పోటీలు ఉత్సాహంగా జరగుతున్నాయి. ఈమేరకు శుక్రవారం స్కిప్పింగ్, కేరమ్స్, బాడ్మింటన్ పోటీలను నిర్వహించారు. తొలుత ఈ పోటీలను సర్పంచ్ గొర్లె దేముడు, రిటైర్డ్ వ్యాయమ ఉపాధ్యాయుడు అప్పలనాయుడు ప్రారంభించారు. పోటీలను ధర్మవరం పాఠశాల పీఈటీ శ్రీరాములు పర్యవేక్షించారు. కార్యక్రమంలో హెచ్‌ఎం లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

మూఢనమ్మకాలపై అవగాహన కల్పించండి!

లక్కవరపుకోట, జనవరి 5: మూఢనమ్మకాలను నిలువరించేందుకు జన్మభూమి-మా ఊరు కార్యక్రమంలో అవగాహన కల్పించాలని జనజాగృతి సేవాసంస్థ ఉత్తరాంధ్ర జిల్లాల కన్వీనర్ శీరాపు శ్రీనివాసరావు అన్నారు. లక్కవరపుకోట మండలం కేంద్రంలో శుక్రవారం ఆయన విలేఖరులతోమాట్లాడారు. మూఢ నమ్మకాల కారణంగా ఎన్నో కుటుంబాలకు తీవ్ర అన్యాయం జరుగుతోందని ఆందోళన వెలిబుచ్చారు. ప్రభుత్వం అమలు చేస్తున్న అధికారిక కార్యక్రమాలపై మూఢనమ్మకాల నిర్మూలనకు అవగాహన కల్పించాలన్నారు. మహారాష్ట్ర, కర్నాటక రాష్ట్రాలలో ఇప్పటికే మూఢనమ్మకాలు నిరోధక చట్టాలను చేశారని గుర్తుచేశారు. అలాగే ఆంధ్రప్రదేశ్‌లోను అదే చట్టాన్ని చేయాలని డిమాండ్ ఆయన చేశారు.



ప్రమాదాలపై అవగాహన

అగ్నిప్రమాదాలపై అప్రమత్తత అవసరం

శృంగవరపుకోట రూరల్, జనవరి 5 : అగ్నిప్రమాదాలపై అందరూ అప్రమత్తంగా ఉండాలని ఎస్.కోట ఫైర్‌స్టేషన్ అధికారి బి.అప్పలనాయడు, లీడింగ్ ఫైర్ మేన్ ఎస్.కనకరావు అన్నారు. ఈమేరకు శుక్రవారం కిల్తంపాలెం నవోదయ విద్యాలయంలో అగ్నిప్రమాదాలపై అవగాహన కార్యక్రమం జరిగింది. చిన్న ప్రమాదాలను అదుపు చేయడం, సమయస్ఫూర్తితో వ్యవహరించడం, ఇళ్లల్లో గ్యాస్‌లీక్ అంశంపై క్షుణ్ణంగా తదితర వాటిపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ దామ అంజయ్య, ఆద్యాపకులు కీర్తీ తదితరులు ఉన్నారు.

విజయనగరం

- విజయనగరం టౌన్ - క్రైం
- రింగురోడ్డు - బాబామెట్ట

నియోజకవర్గం

ప్రజల్లో చైతన్యం తీసుకురండి

శృంగవరపుకోట రూరల్ జనవరి5:ఎన్ఎస్ఎస్ వలంటీర్లు ప్రజల్లో స్ఫూర్తిదాయకమైన చైతన్యం తీసుకురావాలని ఎస్.కోట ప్రభుత్వ కళాశాల ప్రిన్సిపాల్ సురేష్‌కుమార్ పిలుపునిచ్చారు. ఈమేరకు శుక్రవారం కళాశాలకు చెందిన వలంటీర్ల ఆధ్వర్యంలో పోతనపల్లి, సంతగైరమ్మపేట గ్రామాల్లో సేవా శిబిరాలు ఏర్పాటయ్యాయి. శిబిరాలను సర్పంచ్‌లు కూనిరెడ్డి ఉమమహేశ్వరి, గోగాడ సత్యవతి ప్రారంభించారు.



శిబిరాన్ని ప్రారంభిస్తున్న ప్రిన్సిపాల్

సంక్షిప్తం



మాట్లాడుతున్న సంఘ ప్రతినిధులు

కోడి పందాలు నిర్వహిస్తే చర్యలు తీసుకోండి

దాసన్నపేట, జనవరి5:సంక్రాంతి పండుగను పురస్కరించుకుని కోడి, పొట్టేళ్ల పందాలు నిర్వహించే వారిపై చర్యలు తీసుకోవాలని గోవులు, జంతువుల సంరక్షణ సంఘం జిల్లా కార్యదర్శి, సహాయ కార్యదర్శులు తెరువల్లి శ్రీనివాసరావు, మదిల సోంబాబులు డిమాండ్ చేశారు. శుక్రవారం బుంగవీధిలోని సంఘ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో వారు మాట్లాడారు. మూగజీవాలతో పందాలు ఆడేవారిపై జంతు చట్టాల కింద కేసులు నమోదు చేయాలన్నారు. జిల్లాలో పందాలు నిర్వహించకుండా ఎస్పీ చొరవ తీసుకుని అన్ని పోలీస్‌స్టేషన్ల అధికారులకు ఆదేశాలు జారీ చేయాలని తెలిపారు. నిర్వాహకులపై జంతు ప్రేమికులు, సంరక్షణ సంఘాల ప్రతినిధులు జిల్లాలో ఎక్కడైనా ఇటువంటి పందాలు నిర్వహిస్తే తమ దృష్టికి తీసుకురావాలని కోరారు.



క్యాలెండర్ ఆవిష్కరిస్తున్న దృశ్యం

క్యాలెండర్ ఆవిష్కరణ

విజయనగరం టౌన్, జనవరి 5: విజయనగరం పట్టణంలోని రైల్వేస్టేషన్ రోడ్డులోవున్న వనంగుడిలో ధనలక్ష్మీ జ్యూయలర్స్ సంస్థ ప్రతినిధులు పైడితల్లి అమ్మవారి ఫొటోలతో కూడిన క్యాలెండర్‌ను రూపొందించారు. ఈ క్యాలెండర్‌ను శుక్రవారం జ్యూయలర్స్ ఎండీ శ్రీరామ్, ఆలయ ఈవో భానురాజా, అధికారులు, అర్చకులు ఆవిష్కరించారు

బెల్టుషాపుపై ఎక్సైజ్ టాస్క్‌ఫోర్సు దాడి

విజయనగరం క్రైం, జనవరి5: కేఎల్‌పురంలో బెల్టుషాపుపై శుక్రవారం ఎక్సైజ్ టాస్క్‌ఫోర్సు పోలీసులు దాడి చేసి 96 మద్యం సీసాలు స్వాధీనం చేసుకున్నారని ఈఎస్‌టీఎఫ్ ఇన్‌చార్జి ఇన్‌స్పెక్టర్ పి.రాజగోపాలరావు తెలిపారు. బెల్టుషాపు నిర్వహిస్తున్న బి.లక్ష్మణరావు, పి.సూరిబాబులను అదుపులోకి తీసుకున్నామన్నారు. తదుపరి చర్యల నిమిత్తం విజయనగరం ఎక్సైజ్ రూరల్ స్టేషన్‌కు అప్పగించామని తెలిపారు. ఈ దాడిలో ఈఎస్‌టీఎఫ్ సిబ్బంది పాల్గొన్నారు.

అర్హులందరికీ సంక్షేమ ఫలాలు

- మున్సిపల్ చైర్మన్ రామకృష్ణ
- రేషన్ కార్డులు, పింఛన్లు పంపిణీ

విజయనగరం టౌన్, జనవరి 5:పేదల సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యమని, అర్హులందరికీ సంక్షేమ ఫలాలు అందిస్తామని మున్సిపల్ చైర్మన్ రామకృష్ణ చెప్పారు. శుక్రవారం పట్టణంలోని 17, 37 వార్డుల్లో జన్మభూమి కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర విభజనానంతరం ఆంధ్రప్రదేశ్‌కు ఎన్నో ఆర్థిక కష్టాలు వచ్చినా సంక్షేమ పథకాలు పూర్తిస్థాయిలో అమలుచేస్తున్నామని చెప్పారు. విజయనగరం మున్సిపాలిటీ ఆధ్వర్యంలో గత మూడున్నర ఏళ్ల కాలంలో ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టామన్నారు. 14 రోడ్లను విస్తరణకు ప్రతిపాదించామని, త్వరలో ఆరేడు రోడ్లు పూర్తవ్వనున్నాయని తెలిపారు. మిగతా రోడ్లను మార్చి నెలాఖరులోగా పూర్తి చేసేందుకు ప్రణాళిక సిద్ధం చేశామన్నారు. పేదలకు రూ.200లకే కుళాయి కనెక్షన్ ఇస్తున్నామని తెలిపారు. అనంతరం కొత్తరేషన్ కార్డులు, పింఛను మంజూరు పత్రాలను పంపిణీ చేశారు. కార్యక్రమంలో కౌన్సిలర్లు కంది మురళీనాయుడు, ఆదుర్తి వాసుదేవ్, వైస్ చైర్మన్ కనకల మురళీమోహన్, టీడీపీ నాయకులు డాక్టరు వీఎస్ ప్రసాద్, కరణం విజయకుమారి, టీడీపీ నాయకులు, మున్సిపల్ అధికారులు పాల్గొన్నారు.





వార్డు సభలో మాట్లాడుతున్న మున్సిపల్ చైర్మన్ రామకృష్ణ, జొన్నవలసలో క్రీడాకారులను అభినందిస్తున్న కార్యదర్శి

జన్మభూమిలో క్రీడలకు ప్రాధాన్యం

విజయనగరం స్పోర్ట్సు, జనవరి 5: జన్మభూమి మా ఊరు కార్యక్రమంలో జిల్లా క్రీడాభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో విద్యార్థులకు క్రీడా పోటీలు నిర్వహిస్తున్నామని స్కూల్ ఫెడరేషన్ కార్యదర్శి కోరాడ వెంకటప్రభావతి తెలిపారు. విజయనగరం మండలం, పట్టణంలో ఈ నెల 11 వరకు విద్యార్థినులకు తొక్కుడు బిళ్ల, స్కిప్పింగ్, ఖోఖో, కబడ్డీ, వాలీబాల్ పోటీలు, విద్యార్థులకు కోతికొమ్మచ్చి, కబడ్డీ, ఖోఖో పోటీలు నిర్వహిస్తున్నామన్నారు. జొన్నవలస జిల్లా పరిషత్ పాఠశాలలో బాలికలకు శుక్రవారం ఖోఖో పోటీలు నిర్వహించారు. పోటీలను కార్యదర్శి ప్రభావతితో పాటు డీఎస్‌డీఓ ఎన్.సూర్యారావులు పరిశీలించారు. కార్యక్రమంలో పాఠశాల పీఈటీలు, ఉపాధ్యాయులు, విద్యార్థినీ విద్యార్థులు, గ్రామస్థులు పాల్గొన్నారు.

వ్యక్తిగత శుభ్రతతో సంపూర్ణ ఆరోగ్యం

- ఎన్ఎస్ఎస్ జిల్లా అధికారి సూర్యనారాయణ
- విజేతలకు బహుమతి ప్రదానం

దాసన్నపేట, జనవరి5:వ్యక్తిగత పరిశుభ్రత పాటిస్తే వ్యాధులు దరిచేరవని ఆరోగ్యంగా ఉంటారని ఎన్ఎస్ఎస్ ప్రోగ్రామ్ జిల్లా అధికారి ఎన్.వి.ఎస్.సూర్యనారాయణ అన్నారు. శుక్రవారం ఎంఆర్ డిగ్రీ కళాశాల ఎన్ఎస్ఎస్ యూనిట్ 1,2 పీవోలు ఎం.నాగమణి, శాంతిప్రియల ఆధ్వర్యంలో జొన్నగుడ్డిలోని ఎరుకులపేట, పెద్దవీధి పాఠశాలల్లో శుభ్రతపై అవగాహన సదస్సు నిర్వహించారు. తొలుత విద్యార్థులతో కలిసి ర్యాలీ చేశారు. క్విజ్ పోటీలు నిర్వహించి బహుమతులు అందజేశారు. ఈసందర్భంగా సూర్యనారాయణ మాట్లాడుతూ ప్రతీ విద్యార్థి వ్యక్తిగత, పరిసరాల శుభ్రత పాటించాలన్నారు. భోజనానికి ముందు, తర్వాత చేతులు శుభ్రం చేసుకోవాలని తెలిపారు. ఎంఆర్ డిగ్రీ కళాశాల ఎన్ఎస్ఎస్ ఆధ్వర్యంలో సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని చెప్పారు. శుక్రవారం నాటికి ఈ శిబిరం మూడో రోజుకు చేరిందని చెప్పారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలు, విద్య, వైద్యం, మరుగుదొడ్ల నిర్మాణం తదితర అంశాలపై గ్రామస్థులకు వలంటీర్లు అవగాహన కల్పిస్తారని చెప్పారు. కళాశాల ప్రిన్సిపాల్ ఎన్.నాగమణి, వలంటీర్లు ఎం.సత్యనారాయణ, ఎ.వినీత, ఎం.భార్గవి, ఉపాధ్యాయులు, విద్యార్థులు, గ్రామస్థులు పాల్గొన్నారు.



జొన్నగుడ్డిలో ర్యాలీ చేస్తున్న అధ్యాపకులు, ఉపాధ్యాయులు

సోలార్ విద్యుత్‌పై ప్రచారం

- విద్యార్థులు, తల్లిదండ్రులకు అవగాహన
- త్వరలో మున్సిపల్ పాఠశాలల్లో ఫ్లెక్సీలు

విజయనగరం టౌన్, జనవరి5:సోలార్ విద్యుత్ వినియోగంపై విద్యార్థులకు అవగాహన కల్పించేందుకు విజయనగరం మున్సిపాలిటీ నిర్ణయించింది. విద్యార్థి దశ నుంచి వివరించడం ద్వారా రానున్న కాలంలో సోలార్ విద్యుత్ వినియోగాన్ని పట్టణంలో పెంచాలన్న ఉద్దేశంలో మున్సిపాలిటీ ఉంది. పట్టణంలోని మున్సిపల్ కార్యాలయానికి ఆరు నెలల క్రితమే సోలార్ వెలుగు రాగా, ద్వారపూడి వద్ద ఒక మెగావాట్ విద్యుత్ ఉత్పత్తిని మున్సిపాలిటీ చేసుకుంటున్నది. మున్సిపాలిటీ అవసరాలు పోనూ కొంతవిద్యుత్‌ను ఏపీఈపీడీసీఎల్‌కు విక్రయించేందుకు ఒప్పందం కూడా కుదుర్చుకుంది. సోలార్ విద్యుత్‌ని వినియోగించడం ద్వారా బిల్లులు తక్కువగా రావడంతో పాటు కాలుష్యం కూడా తగ్గే అవకాశం ఉంది.

ఫ్లెక్సీలతో ప్రచారం

విజయనగరం పట్టణంలోని మున్సిపాలిటీ ఆధ్వర్యంలో 45 ప్రాథమిక, 3ఉన్నత, ఒక అడ్వాన్స్‌డ్ ఫౌండేషన్ కోర్సు బోధించే స్కూల్ ఉంది. అన్ని పాఠశాలల్లోనూ ఫ్లెక్సీలు ఏర్పాటు చేయనున్నారు. వీటిలో సోలార్ వినియోగం వల్ల కలిగే ప్రయోజనాలను ఉంచుతారు. విద్యార్థులు, వారి తల్లిదండ్రులకు ఉపాధ్యాయుల ద్వారా అవగాహన కల్పించేందుకు ప్రణాళికలు సిద్ధం చేశారు. సోలార్ వినియోగంపై విద్యార్థుల్లో చర్చా కార్యక్రమాలు నిర్వహించేందుకు మున్సిపాలిటీ బృహత్తర ఆలోచనకు శ్రీకారం చుట్టింది. ఫ్లెక్సీలు ఏర్పాటుకు సంబంధించి ఇప్పటికే మున్సిపాలిటీ నెడ్‌క్యాప్, ఇంజనీర్ల నుంచి సమాచారాన్ని సేకరించింది. ఈ సమాచారాన్ని ఫ్లెక్సీలో సిద్ధం చేయనున్నారు. సంక్రాంతి పండుగ అనంతరం పాఠశాలలు పునఃప్రారంభం కాగానే ఫ్లెక్సీలు ఏర్పాటు చేసి విద్యార్థులకు సోలార్ వినియోగంపై అవగాహన కల్పించనున్నారు. మున్సిపల్ కార్యాలయంతో పాటు, ద్వారపూడిలో ఒక మెగావాట్ విద్యుత్ ఉత్పత్తి చేసే ప్రాజెక్టు ఫొటోలను కూడా మున్సిపాలిటీ సిద్ధం చేసింది.



మున్సిపాలిటీ భవనంపై ఏర్పాటు చేసిన సోలార్ ప్యానెళ్లు

సభలకు నేతల దూరం

గుర్ల, జనవరి 5: మండలంలో నిర్వహిస్తున్న జన్మభూమి కార్యక్రమాలకు టీడీపీ నేతలు దూరమవుతున్నారు. సభల నిర్వహణకు సంబంధించిన సమాచారం ఉండడం లేదని మండల విప్ సంచాన సన్యాసినాయుడు, జమ్ముపేట సొసైటీ అధ్యక్షుడు చనుముళ్ల మహేశ్వరరావు, పార్టీ మండల మాజీ అధ్యక్షుడు కరిమినెల్లి బంగారునాయుడు, ఆత్మ చైర్మన్ కనిమెరక కృష్ణ, కార్యదర్శులు పిల్ల అప్పలనాయుడు, పుస్సపురెడ్డి శ్రీనివాసరావు, గొర్లె రాములునాయుడు, శీర సత్యం తదితరులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. శుక్రవారం స్థానిక విలేఖరులతో మాట్లాడారు. ఏదిఏమైనా కొంత మంది కార్యక్రమాలకు దూరంగా ఉండడంతో పలు అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. మేల్కొంకుంటే పార్టీకి కష్టమని పలువురు అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి.

ప్రైవేటు స్కూల్‌లో ఉద్యోగావకాశాలు

విజయనగరం టౌన్, జనవరి 5: పట్టణంలోని గురజాడ స్కూల్‌లో బయాలజీ, గణితం సబ్జెక్టులు బోధించేందుకు ఉపాధ్యాయులు కావాలని జిల్లా ఉపాధికల్పనాధికారి శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఎంఎస్సీ, బీఎస్సీ అర్హత గల వారు దరఖాస్తు చేసుకోవాలని, ఈ నెల9న జిల్లా ఉపాధి కల్పనాధికారి కార్యాలయానికి విద్యార్హతలతో కూడిన ధ్రువపత్రాలతో హాజరుకావాలని కోరారు.